జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 08 నవంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 243 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , కార్తిక మాసము , దక్షిణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:14 AM , సూర్యాస్తమయం : 05:52 PM. దిన ఆనందాది యోగము : వజ్ర యోగము , ఫలితము:దృఢ సంకల్పముతో కార్యజయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL   http://www.prajajyothinews.com   Mail: prajajyothidaily@gmail.com

## ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో సాంకేతిక సమస్య

**విమానాల రాకపోకలకు అంతరాయం**

**న్యూఢిల్లీ,నవంబర్7(ప్రజాజ్యోతి):** దేశ రాజధాని ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయంలో శుక్రవారం ఉదయం సాంకేతిక సమస్య తలెత్తింది. ఎయిర్‌పోర్టులోని ఎయిర్ ట్రాఫిక్

మిగతా1 2లో..

## జూబ్లీ గెలుపుపై ఎవరి ధీమా వారిదే

సర్వేలపైనా పలు పార్టీల నజర్

హైదరాబాద్,నవంబర్7(ప్రజాజ్యోతి): గ్రేటర్ హైదరాబాదులోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి మరో వారం రోజుల్లో ఉప ఎన్నిక

మిగతా 2లో..



# వందేమాతరంతో ఆత్మవిశ్వాసం

**అది భవిష్యత్‌కు సరికొత్త భరోసా**

**వందేమాతరం 150వ స్మారకోత్సవంలో ప్రధాని మోదీ**




**హైదరాబాద్,నవంబరు7(ప్రజాజ్యోతి):** వందేమాతరం శబ్దం విన్నంతనే మనలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుందని ప్రధాని మోడీ అన్నారు. భవిష్యత్తుకు సరికొత్త భరోసా ఇస్తుందన్నారు. శుక్రవారం ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో వందేమాతరం

మిగతా 12లో..

# హైదరాబాద్ అభివృద్ధికి ఆ ఇద్దరే అడ్డంకి



## బ్యాడ్ బ్రదర్స్ ఇద్దరూ అభివృద్ధికి మోకాలడ్డు

- ఉమ్మడి ఏపిలో కాంగ్రెస్ హయాంలోనే నగరాభివృద్ధి
- హైదరాబాద్‌ను డ్రగ్స్‌కు అడ్డాగా చేసిన కేటీఆర్
- నగరంలో 44చెరువులను కబ్జాచేసిన బీఆర్ఎస్ నేతలు
- మూసీ పునరుద్ధరణ, మెట్రో పొగింపుకు కిషన్‌రెడ్డి అడ్డు
- జూబ్లీహిల్స్‌లో బీజేపీకి డిపాజిట్ కూడా రాదు
- ఎన్నిక ఏదైనా తానే రంగంలో ఉన్నట్లుగా భావిస్తా
- ఓట్లు వేసి గెలిపిస్తే నగరాభివృద్ధికి పెద్దపీట
- మీడియా సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,నవంబరు7(ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే హైదరాబాద్ ఎక్కువగా అభివృద్ధి చెందిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఉమ్మడి ఎపిలో 2004-2014 మధ్య కాలంలోనే రాష్ట్రంలో అభివృద్ధి అన్నది కనిపించిందన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓఆర్ఆర్, శంషాబాద్ విమానాశ్రయం, మెట్రో రైలు.. ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వమే తీసుకువచ్చిందన్నారు. 2014 నుంచి కేంద్రంలోని భాజపా, రాష్ట్రంలోని భారత రాష్ట్ర సమితి.. రాష్ట్రానికి చేసింది శూన్యం. హైదరాబాద్‌లో ఎలాంటి అభివృద్ధి జరగలేదు. 2014లో రూ.16వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో తెలంగాణ రాష్ట్రం

మిగతా 2లో..

## ప్రైవేట్ విద్యాసంస్థల తాట తీస్తా

- విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటారా!
- బంద్ పెట్టి బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తానంటే ఎలా?
- విద్యార్థుల అకడమిక్ ఇయర్ లాస్‌కు ఎవరు బాధ్యులు?
- ఫీజులు ఇష్టానుసారం పెంచి రియంబర్స్‌మెంట్‌పై ఒత్తిడి
- రాజకీయ పార్టీల ఉచ్చులో పడి బెదిరిస్తే ఊరుకునేది లేదు
- ప్రైవేట్ విద్యాసంస్థల తీరుపై సీఎం రేవంత్ ఘాటు హెచ్చరికలు

హైదరాబాద్,నవంబరు7(ప్రజాజ్యోతి): ప్రైవేటు విద్యాసంస్థల నిర్వాహకులు తమాషా చేస్తే తాటతీస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటే ఊరుకునేది లేదని వార్నింగ్ ఇచ్చారు. విద్య అనేది సేవ.. వ్యాపారం కాదని స్పష్టం చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థలు సేవ చేయడం లేదు.. వ్యాపారం చేస్తున్నాయని సీరియస్ అయ్యారు. శుక్రవారం గాంధీభవన్ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. విద్యార్థులకు నష్టం కలిగిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఫీజు రీయంబర్స్ మెంట్‌పై

మిగతా 2లో..

# ప్రధాని మోదీ గొప్ప వ్యక్తి, నా మిత్రుడు



- 2026లో భారత్ లో పర్యటిస్తా
- వాణిజ్య సంబంధాలను పటిష్టం చేస్తా
- డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,నవంబర్7(ప్రజాజ్యోతి):** అమెరికా- భారత్ మధ్య టారిఫ్ ఉద్రిక్తతలు నెలకొన్న వేళ ప్రధాని నరేంద్ర మోదీని ఉద్దేశించి అగ్రరాజ్యం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ గొప్ప వ్యక్తి, తన మిత్రుడు అంటూ కొనియాడారు. అలాగే, ఇరు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలను పటిష్టం చేసే ప్రయత్నాల్లో భాగంగా,

మిగతా 2లో..

## నేటినుంచి తెరుచుకోనున్న కాలేజీలు

- ఫీజు రియంబర్స్‌మెంట్‌పై కదిరిన సయోధ్య
- భట్టితో సమాఖ్య ప్రతినిధుల చర్చలు సఫలం
- వెంటనే బంద్ విరమిస్తున్నట్లు ప్రకటన

హైదరాబాద్,నవంబర్7(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల అంశంపై నెలకొన్న సంక్షోభానికి తెరపడింది. ఉపముఖ్యమంత్రి,

మిగతా 12లో..



# ఓట్లు వేయకుంటే రేషన్‌కార్డులు ఇవ్వమనడమా!!

## సీఎం రేవంత్‌వి బ్లాక్‌మెయిల్ రాజకీయాలు

**ఓటర్లను బెదిరించే ధోరణిలో సీఎం ప్రసంగాలు**

**మండిపడ్డ బీఆర్ఎస్ మాజీమంత్రి హరీష్‌రావు**

**హైదరాబాద్,నవంబరు7(ప్రజాజ్యోతి):** బ్లాక్ మెయిల్ చేసి జూబ్లీహిల్స్‌లో ఓట్లు వేయించుకోవాలని సిఎం రేవంత్ చూస్తున్నారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేయకుంటే.. రేషన్ కార్డులు ఆగిపోతాయంటున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి అయ్య జాగీరా? రేవంత్ ఇంట్లో నుంచి ఇస్తున్నారా అంటూ ఫైర్ అయ్యారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిలర్ అంటూ కామెంట్స్ చేశారు. చెప్పుకోవడానికి ఏమీ లేకనే.. జూబ్లీహిల్స్‌లో రేవంత్ బ్లాక్ మెయిల్ చేస్తున్నారని అన్నారు. ఓటమి భయంతో రేవంత్ రెడ్డి వ్యక్తిగత కామెంట్స్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్లాక్ మెయిలర్‌కు జూబ్లీహిల్స్ ప్రజలు బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. కంటోన్మెంట్‌లో ఆరు వేల డబుల్ బెడ్రూం ఇళ్ళు ఎక్కడ అని ప్రశ్నించారు. ప్రజలను మభ్యపెట్టి కంటోన్మెంట్‌లో గెలిచారన్నారు.

మిగతా 2లో..



## మినిట్‌మ్యాన్-3 క్షిపణి ప్రయోగం

**శక్తిమంతమైన క్షిపణిని పరీక్షించిన అమెరికా**

**కాలిఫోర్నియా, నవంబర్7(ప్రజాజ్యోతి):** అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు పెరుగుతున్న వేళ, అమెరికా తన అణు సామర్థ్యాన్ని మరోసారి ప్రపంచానికి చాటిచెప్పింది. కాలిఫోర్నియాలోని వాండెన్‌బర్గ్ స్పేస్ ఫోర్స్ బేస్ నుంచి నవంబర్ 5న 'మినిట్‌మ్యాన్-3'

మిగతా 12లో..

## జూబ్లీహిల్స్‌లో అధికార దుర్వినియోగం

**కేంద్ర ఎన్నికల సంఘానికి బీఆర్ఎస్ ఫిర్యాదు**

**న్యూఢిల్లీ,నవంబరు7(ప్రజాజ్యోతి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు ఆయన కేబినెట్ సహచరులు కోడ్ ఉల్లంఘనకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ ఎంపీ కె.ఆర్.సురేష్ రెడ్డి విమర్శించారు. ఈ ద

మిగతా 12లో..

# ఫీజు రియంబర్స్‌మెంట్ ఎత్తేసే కుట్ర

- రేవంత్ వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం
- బకాయిలు చెల్లించకుంటే చదువెలా సాగిస్తారు
- ప్రైవేట్ కాలేజీలకు మా మద్దతు కొనసాగిస్తాం
- కేంద్రమంత్రి బండి సంజయ్ వెల్లడి

**హైదరాబాద్,నవంబరు7(ప్రజాజ్యోతి):** ఫీజు రియంబర్స్‌మెంట్ పథకాన్ని ఎత్తేసే కుట్రలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని, కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు అడిగితే.. ప్రైవేట్ కాలేజీ యజమాన్యాలని సీఎం రేవంత్‌రెడ్డి బ్లాక్‌మెయిల్ చేస్తారా..? అని ఫైర్ అయ్యారంటే అరథం చేసుకోవచ్చన్నారు. అసెంబ్లీ సాక్షిగా ప్రతినెలా బకాయిలు చెల్లిస్తానని సీఎం రేవంత్‌రెడ్డి మాట ఇచ్చింది నిజం కాదా ..? అని ప్రశ్నించారు. బకాయిలు చెల్లిస్తామని టోకెన్లు ఇచ్చి మోసం చేసింది నిజం కాదా? అని నిలదీశారు. బకాయిలు చెల్లించకుండా కాలేజీలను మోసం చేస్తోంది నిజం కాదా? అని అన్నారు. శుక్రవారం బీజేపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో

మిగతా 2లో..



# సంపాదకీయం

## స్వాతంత్రోద్యమంలో ప్రేరణ మంత్రం వందేమాతరం !

ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాల్లో వందేమాతరం తరవాత భారతదేశం నా మాతృభూమి..అంటూ ప్రతిజ్ఞ చేయించేవారు. వందేమాతరం చదివిన తరవాతనే పాఠశాల తరగతి గదులు ప్రారంభం అయ్యేవి. ఆనాటి నిబద్ధత ఇప్పుడు ప్రైవేట్ స్కూళ్లు వచ్చాక కనుమరుగయ్యింది. జగనణమన కూడా మనదేశ ఆత్మగా నిలిచింది. ఈ రెండు గీతాలకు భారతదేశంలో విడదీయరాని సంబంధం ఏర్పడింది. దేశాన్ని ఏకతాటిపై నడిపించిన వందేమాతరం గీతానికి 150 వత్సరాలు. నిత్యనూతనంగా ఇప్పటికీ వందేమాతరం మార్మోగు తోంది. దేశాన్ని కట్టిపడేసే ప్రార్థనాగీతంగా ఇది ఎంతో ప్రాచుర్యం కలిగించింది. స్వాతంత్ర్య ఉద్యమ శ్లోకంగా నిలిచి నేటికీ జాతీయ గీతంగా భాసిల్లుతోంది. వందేమాతర గీతం తరవాతనే దేశవ్యాప్తంగా ఉత్తేజితం మొదలయ్యింది. బ్రిటిష్ వారిని పారదోలేందుకు ఇది ఎంతగానో తోడ్పడింది. ప్రజలను ఏకం చేయడంలో వందేమాతర గీతం నిప్పుకణికలా మండింది. ఎక్కడిక్కడ వందేమాతరం గీతాలాపనతో ప్రజలు ఉద్యమంలో దుమికారు. అందుకే ఆనాటి బ్రిటిష్ పాలకులు వందేమాతర గీతం పాడిన వారిపై దమనకాండకు తెగించారు. 1875లో కార్తిక శుక్ల నవమి, జగద్ధాత్రి పూజనాడు బంకించంద్ర ఛటర్జీ కలం నుంచి జాలువారిన వందేమాతర గీతం...స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రేరణగా నిలిచింది. భారతదేశ పురాతన సాంస్కృతిక మూలాలు ఈ గీతరచనకు ప్రేరణనిచ్చాయి. సర్వ మంగళ మాంగళ్యే శివే... అంటూ సాగే దేవీమాత స్తోత్రం వందేమాతరం గీతానికి ప్రేరణగా భావిస్తారు. అందుకే కొందరు దీనిని పాడడానికి ఇప్పటికీ ఇష్టపడరు. ఇది మనదేశ దౌరభాగ్యంగా చూడాలి. మతం ముసుగులో కొందరు దీనిని తృణీకరించినా అది ప్రజల నరనరాల్లో జీర్ణించుకుపోయిన ఉత్తేజిత గీతంగా నిలిచింది. భారతదేశ చరిత్రలో మహోద్యమాలకు కళలూ పాటలూ అంతరాత్మగా నిలిచిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అంతెందుకు తెలంగాణ ఉద్యమంలో పాటే పరవళ్లు తొక్కపోతే ఉద్యమమే లేదు. జాతి భావోద్వేగాలను వెన్నుతట్టి స్వాతంత్ర్య కాంక్ష అనే సమష్టి కార్యాచరణ కు పురిగొల్పడంలో వందేమాతరం గీతం కీలకభూమిక పోసించింది. అందుకే భారత స్వాతంత్ర్య పోరాటంలో అత్యంత ప్రత్యేకమైనదిగా వందేమాతరం గీతం నిలిచింది. ఈ అమర గీతం వెలువడి 150 సంవత్సరాలైనందున ఏడాదిపాటు దేశమంతటా ఉత్సవాలు నిర్వహించాలని కేంద్రం నిశ్చయించింది. స్వాతంత్ర్య ఉద్యమానికి జవజీవాలు అందించడమే కాదు, సాంస్కృతిక జాతీయవాదానికి బీజం వేసింది. భారతదేశమంటే మట్టి కాదనీ... కర్తవ్యం, అంకితభావాలతో పునీతమైన పుణ్యతీర్థమనీ ప్రబోధించింది. మహర్షి అరవిందుడు వర్ణించినట్లు– బంకించంద్రుడు ఆధునిక భారత రుషి. ఆయన పదాలు జాతి ఆత్మను మళ్లీ మేల్కొలిపాయి. నిదురిస్తున్న జాతి తన ఆత్మబలాన్ని కనుగొనేలా జాగృతం చేయడంలో వందేమాతరం గీతం ప్రముఖ భూమిక పోషించదనడంలో సందేహం లేదు. బ్రిటిష్ పాలకుల ఇనుప ఉక్కు సంకెళ్ల కింద నలిగిపోతున్న తరుణంలో బంకించంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం జాతికి ప్రభాత గీతమైంది. మన సంస్కృతి, నాగరికతల పట్ల గర్వాభిమానాలను రేకెత్తించే గానమైంది. అణువణువునా మాతృభూమిపై భక్తి, అనురక్తి ఉట్టిపడేలా మేల్కొలిపే రణనినాద గీతమైంది. వందేమాతరం భాషా ప్రాంతీయ భేదాలకు అతీతంగా కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు జాతిని జాగృతం చేసింది. బ్రిటిష్ వలస పాలకులపై ధిక్కార ప్రకటనగా ప్రజలు యావద్దేశంలో వందేమాతరం అంటూ నినదించారు. 1905లో బెంగాల్ విభజనపై నిరసన వెల్లువెత్తినప్పుడు వందేమాతరం అంతటా మార్మోగింది. దాంతో బ్రిటిష్ పాలకులు ఆ పాటను నిషేధించారు. కానీ, 1906 ఏప్రిల్ 14న బారిసాల్‌లో వేలమంది ఉద్యమకారులు ఆ నిషేధాన్ని ధిక్కరించి వందేమాతరం అంటూ ఘోషించారు. లాఠీ దెబ్బలకు
రక్తమోడుతున్నా లెక్కచేయకుండా స్త్రీపురుషులు అలా ఘోషిస్తూనే ఉన్నారు. 1946లో తిరుగుబాటు చేసిన రాయల్ ఇండియన్ నేవీలోని భారతీయ నావికులు వందేమాతరం అంటూ నినదిస్తూ బ్రిటిష్ యుద్ధనౌకలపై జాతీయ పతాకను ఆవిష్కరించారు. మొద్దునిద్రలో ఉన్నవారినైనా మేల్కొలిపే మంత్రశక్తి వందేమాతరానికి ఉందని మహాత్మాగాంధీ పేర్కొన్నారు. ఇన్నేళ్లయినా వన్నె తగ్గకుండా మనజీవితాల్లో అది పెనవేసుకుపోయింది. భారతజాతిని కలసి ఉంచే గీతంగా నిలిచింది. స్వాతంత్ర్య ఉ ద్యమంలో వెలిగిన ఈగీతాజ్యోతి ఇంకా జ్వాజ్వల్యమానంగా వెలుగుతోంది. ఇప్పుడు ఏడాది ఉత్సవాల్లో భాగంగా వందేమాతరం పూర్తిరూపంలో ప్రతిధ్వనిస్తూ యువత మనసుల్లో సాంస్కృతిక జాతీయవాదాన్ని నింపుతుందనడంలో సందేహం లేదు. వందేమాతరం కేవలం గత వైభవ స్మరణం కారాదు. మనజాతిని మేల్కొలిపే ఉజ్వల భవిష్యత్తుకు ప్రేరణగానూ తీసుకోవాలి. భారత ఆత్మను ఆవహించుకునే గీతంగా చూడాలి. ఘనమైన భారతదేశ సంస్కృతీ నాగరికతలపై మనకున్న అభిమానాలకు నిదర్శనమైన ఆ గీతస్ఫూర్తిని ఆచరణలోకి తీసుకురావడం మనందరి బాధ్యత. వందేమాతరం పారతంత్ర భారతదేశానికి తొలి మేల్కొలుపు. మొక్కవోని దీక్షను చాటిన స్వేచ్ఛా గీతమది. భారతదేశపు ఆత్మ నుంచి జనించిన ఈ గీతం అజరామజరంగా నిలుస్తుంది. తరతరాలకు ఉత్తేజమిస్తుంది. భారతీయత అనే కోణం నుంచి మన చరిత్ర, సంస్కృతి, విలువలు, సంప్రదాయాలను వీక్షించి... నిరంతరం స్ఫూర్తి పొంది... సదా కార్యాచరణలో నిమగ్నం కావాలని ప్రబోధించే దివ్య గానంగా వందేమాతరం నిరంతర స్మరణ కావాలి. పాలకులు దీన్ని ప్రేరణగా తీసుకుని భారత పునరుజ్జీవానికి అంకితం కావాలి. కేవలం గీతాలాపనతో సరిపుచ్చక భారత ఉజ్వల భవిష్యత్‌కు ప్రేరణగా తీసుకోవాలి. దేశంముందు వందనం చేయడంతో పాటు, సంకల్ప సిద్ధి కోసం వందేమాతరం గీతాన్ని ఆలపించాలి. దేశీయంగా స్వయం సమృద్ధి సాంధించేందుకు నేటికీ ఇది ప్రేరణ మంత్రంగా నిలవాలని ఆశిద్దాం.

# ఓట్లు వేయకుంటే రేషన్‌కార్డులు ఇవ్వమనడమా!!




మొదటిపేజీ తరువాయి..

రెండేళ్ళుగా అజహారుద్దీన్‌కు మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. బీఆర్ఎస్ ఒత్తిడితోనే ముస్లింలకు మంత్రి పదవి.. ఎన్టీఆర్, పీజేఆర్ విగ్రహాల హామీలు అంటూ వ్యాఖ్యలు చేశారు. సినీ యాక్టర్స్‌ను జైల్లో పెట్టిన రేవంత్.. సినీ కార్మికులకు ఒంగి ఒంగి దండాలు పెడుతున్నారంటూ ఎద్దేవా చేశారు. 2023లో పీజేఆర్ కొడుకుకు ఎందుకు టికెట్ ఇవ్వలేదని అడిగారు. కాంగ్రెస్ అరాచకం, మంత్రి పదవి ఇవ్వకపోవటంతోనే పీజేఆర్ చనిపోయారంటూ సంచలన కామెంట్స్ చేశారు. జూబ్లీహిల్స్ ప్రజల తీర్పుతో రాష్ట్ర భవిష్యత్‌కు దశ దిశ ఏర్పడుతుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఏ ఒక్క వర్గం కూడా సంతృప్తిగా లేదని అన్నారు. నాలుగు కోట్ల ప్రజలు కాదు.. నలుగురు బ్రదర్స్ మాత్రమే హ్యాపీగా ఉన్నారంటూ కామెంట్స్ చేశారు. గ్యారంటీలు ఎగ్గొట్టిన అరాచక ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అంటూ విరుచుకుపడ్డారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలిస్తే.. మూడేళ్ళ పాటు నరకయాతన అనుభవించాల్సి ఉంటుందని తెలిపారు. వికాసానికి.. విధ్వంసానికి మధ్య జరుగుతున్న ఎన్నికల్లో ఏది కావాలో ప్రజలు తేల్చుకోవాలన్నారు. రేవంత్ అంటేనే బ్లాక్ మెయిలర్ అంటూ వ్యాఖ్యలు చేశారు. సమాచార హక్కు చట్టాన్ని ఉపయోగించి పారిశ్రామికవేత్తలను బెదిరించిన చరిత్ర రేవంత్ ది అని విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అడుగుతోన్న కళాశాలను రేవంత్ బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ఆరోపించారు. వైఎస్ ప్రారంభించిన ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలను కేసీఆర్ కొనసాగించారని గుర్తుచేశారు. హైడ్రా విషయంలో డిప్యూటీ సీఎం భట్టి, సీఎం బ్లాక్ మెయిల్ చేస్తున్నారంటూ హరీష్ రావు మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలు మర్రి జనార్థన్ రెడ్డి, రవీందర్ రావు ఇంటిపై దాడులను మాజీ మంత్రి ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ నాయకులను బెదిరిస్తోందన్నారు. కాంగ్రెస్ అరాచకాలపై 20 ఫిర్యాదులు చేసినా పోలీసులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. హోంమంత్రిగా, విద్యామంత్రిగా, మున్సిపల్ మంత్రిగా.. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అట్టర్ ఎ÷–లాప్ అంటూ వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రిపై రోజుకో కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉత్తరాలు రాస్తున్నారని.. సొంత ప్రభుత్వంపై ముఖ్యమంత్రికి పట్టు లేదంటూ విమర్శలు గుప్పించారు. రేవంత్ హయాంలో క్రైం రేటు పెరిగిందన్నారు. కమిషన్ల కోసం కమాండ్ కంట్రోలు సెంటర్‌లో సీఎం సమీక్షలు చేస్తున్నారని మాజీమంత్రి ఆరోపించారు. బీజేపీ నుంచి 8 మంది ఎంపీలు గెలిచినా తెలంగాణకు తెచ్చింది గుండు సున్నా అంటూ వ్యాఖ్యలు చేశారు. నవీన్ యాదవ్ తమ్ముడు వెంకట్ యాదవ్‌కు మూడు ఓట్లు ఉన్నాయన్నారు. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ ఒక్కటే అని ఆరోపించారు. ప్రధాని చెప్పిన ఆర్ఆర్ టాక్స్‌పై ఎందుకు చర్యలు లేవని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీలు కలిసి బీసీలను మోసం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ఎప్పుడు వచ్చింది? ముస్లింలు ఎప్పుడు నుంచి ఉన్నారు అని నిలదీశారు. కాంగ్రెస్ లేకుంటే.. ముస్లింలు లేరన్న రేవంత్ రెడ్డి కామెంట్స్ అన్యాయమన్నారు. ముస్లింలను రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్ చేస్తున్నారని మండిపడ్డారు. ముస్లింలకు రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు.

# ప్రైవేట్ విద్యాసంస్థల తాట తీస్తా

మొదటిపేజీ తరువాయి..

ప్రైవేటు విద్యాసంస్థలు బ్లాక్‌మెయిల్ చేస్తున్నాయని ధ్వజమెత్తారు. కాలేజీలను బంద్ చేయించిన వారితో చర్చలు ఎలా ఉంటాయని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఫీజురీయంబర్స్‌మెంట్‌పై ప్రైవేటు విద్యాసంస్థలు ఇటీవల బంద్‌కు పిలుపునిచ్చాయి. ప్రభుత్వం వెంటనే ఫీజురీయంబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశాయి. లేకపోతే నిరవధిక ఆందోళన చేపడతామని హెచ్చరించాయి. తెలంగాణ ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడంతో విద్యాసంస్థలను కొనసాగించడం చాలా కష్టంతో కూడుకున్నదని ప్రైవేటు విద్యాసంస్థలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలోనే ప్రైవేటు విద్యాసంస్థలపై సీఎం రేవంత్‌రెడ్డి సీరియస్ అయినట్లు తెలుస్తోంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని కోరుతూ తెలంగాణలో ఉన్నత విద్యాసంస్థలు చేపట్టిన బంద్‌పై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. విడతల వారీగా బకాయిలు చెల్లిస్తామన్నారు. మా హయాంలోని బకాయిలు ముందు చెల్లిస్తాం గతంలో ఉన్న బకాయిలపై చర్చిస్తామని అన్నారు.అయితే బందులతో విద్యార్థుల జీవితాలతో ఆటలు ఆడొద్దన్నారు.
ఇలా చేయడం విద్యార్థులపై ప్రభావం చూపదా అని అన్నారు. బకాయిలు ఇవాళ కాకపోతే రేపు వసూలవుతాయి. కాలేజీలు బంద్ పెడితే విద్యార్థులు కోల్పోయిన సమయం తిరిగి వస్తుందా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులకు ఇబ్బంది లేదు. అన్ని వర్గాలను సమన్వయం చేసుకుంటూ వెళ్లాలి. రాష్ట్రానికి నెలకు రూ.18వేల కోట్ల ఆదాయం వస్తోంది. జీతాలు, వడ్డీలు, ఇతర ఖర్చులు పోనూ మిగిలేది రూ.5వేల కోట్లే. ఈ ఆదాయంతో రాష్ట్రాన్ని ఎలా నడపాలో చెప్పండి. ప్రభుత్వాన్ని బ్లాక్ మెయిల్ చేస్తున్నారా? కాలేజీలను బంద్ చేయించినవారితో చర్చించేదేముంది? ఏ కాలేజీ ఎంత డొనేషన్ వసూలు చేస్తుందో నాకు తెలుసు. కాలేజీలో నిబంధనలు పాటించకపోతే ఎలా? ఇష్టానుసారం ఫీజులు పెంచుకుంటూ పోతే ఎలా? విద్య వ్యాపారం కాదు.. విద్యను సేవగా భావించాలి. రాజకీయ నేతలు అండగా ఉన్నారని విద్యార్థులతో ఆడుకోవద్దు. అడ్డగోలుగా ఫీజులు పెంచుకుని వచ్చి రీయింబర్స్‌మెంట్ అడుగుతున్నారు. కాలేజీలకు అనుమతుల విషయంలో ఎన్నో అక్రమాలు ఉన్నాయి. కాలేజీల యజమానులు ప్రభుత్వాన్నే బ్లాక్ మెయిల్ చేస్తారా? బీసీ నేత ఆర్.కృష్ణయ్య కూడా అమాయకంగా వాళ్ల ఉచ్చులో పడ్డారు. ఆర్.కృష్ణయ్య, మందకృష్ణ ముందుకొస్తే వాళ్ల చేతికే చిట్టా ఇస్తా. నాలుగు నెలలు ప్రభుత్వాన్ని మీరే నడపండని సీఎం అన్నారు.

# హైదరాబాద్ అభివృద్ధికి ఆ ఇద్దరే అడ్డంకి


మొదటిపేజీ తరువాయి..

ఏర్పడింది. 2023లో కేసీఆర్ తెలంగాణను రూ.8లక్షల కోట్ల అప్పుల్లో పెట్టి మళ్లీ కాంగ్రెస్‌కు అప్పగించారు. హైదరాబాద్‌కు యూపీఏ ప్రభుత్వం ఇచ్చిన ఐటీఐఆర్‌ను రద్దు చేసింది ఎవరని అన్నారు. ఐటీఐఆర్ కూడా మంజూరు చేసి ఉంటే రాష్ట్రం మరింత అభివృద్ధి చెంది ఉండేదని అన్నారు. వరదలు వచ్చి హైదరాబాద్ మునిగిపోతే కేంద్రం చిల్లిగవ్వ కూడా ఇవ్వలేదు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కేంద్రం నుంచి వరద సాయంగా రూపాయి కూడా తేలేదని అన్నారు. హైదరాబాద్‌లో 44 చెరువులను భారత రాష్ట్ర సమితి నేతలు కబ్జా చేశారు. అంబర్‌పేటలో బతుకమ్మకుంటను ఆ పార్టీ అంబర్‌పేట ఇన్‌ఛార్జి ఎడ్ల సుధాకర్‌రెడ్డి ఆక్రమించారు. చెరువుల్లోని కబ్జాలను తొలగించి పునరుద్ధరిస్తే.. దానిపై రాజకీయం చేస్తున్నారు. అహ్మదాబాద్‌లో సబర్మతి ప్రక్షాళన చేసుకున్నారు.. యూపీలో నది ప్రక్షాళన చేశారు. అహ్మదాబాద్‌లో కొత్త నగరం కట్టుకున్నారు.. తెలంగాణలో అడ్డుకుంటున్నారు. గతంలో కాంగ్రెస్ వల్లే నగరం అభివృద్ధి చెందింది. ఇప్పుడూ కాంగ్రెస్‌ను గెలిపిస్తే అభివృద్ధి పనులు జరుగుతాయి. అభివృద్ధి పనుల వల్ల పేదలకు నష్టం జరిగితే ఆదుకుంటాం. ఇళ్లు కోల్పోయిన పేదలకు ఇళ్లు నిర్మించి ఇస్తాం. ప్రజలను ఓటు అడుగుతున్నా.. మీ ఓటు ద్వారా హైదరాబాద్‌ను అభివృద్ధి చేసుకుందాం అని సీఎం విజ్ఞప్తి చేశారు. భారత రాష్ట్ర సమితి హయాంలో కాళేశ్వరం, కమాండ్ కంట్రోల్ సెంటర్, సచివాలయం, ప్రగతి భవన్ నిర్మించారు. కుమారుడిని ముఖ్యమంత్రిని చేయాలని, వాస్తు సరిగా లేదని బాగున్న సచివాలయాన్ని కూలగొట్టి.. కొత్తది నిర్మించారు. పేద ప్రజలకు ఆ సచివాలయం వల్ల ఏమైనా ఉపయోగం ఉందా? కొత్త ఉద్యోగాలు ఏమైనా వచ్చాయా? అంటూ ప్రశ్నించారు. ప్రతిపక్షాలు, మీడియా ప్రతినిధులపై నిఘా పెట్టేందుకు కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేశారు. ఎవరికీ అనుమతి లేని విలాసవంతమైన భవనాలు మాత్రమే నిర్మించారు. రైతు కోసమని కట్టిన కాళేశ్వరం మాత్రం మూడేళ్లకే కూలింది. పదేళ్లలో మెట్రో రైలును కొత్తగా కిలోమీటరు కూడా పొడిగించలేదు. మంజూరైన పాతబస్తీ మెట్రోను కూడా పక్కకు పెట్టారు. మెట్రో నిర్మించిన ఎల్ అండ్‌టీ నష్టాలకు కూడా భారత రాష్ట్ర సమితే కారణం అని సిఎం అన్నారు. 2047 నాటికి స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు కావస్తోంది. భవిష్యత్ ప్రణాళికలు ఎలా ఉండాలో విజన్ డాక్యుమెంట్ తయారు చేస్తున్నాం. మెట్రో విస్తరణకు రూ.43వేల కోట్లతో ప్రణాళికలు కేంద్రానికి ఇచ్చాం. ఆనాడు హైదరాబాద్ అభివృద్ధి కోసం కొట్లాడిన శశిధర్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డిని హైదరాబాద్ బ్రదర్స్ అనే వాళ్లు. నేడు హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటున్న కిషన్‌రెడ్డి, కేటీఆర్‌ను బ్యాడ్ బ్రదర్స్ అంటున్నారు. వీరిద్దరూ కలిసి మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన, రీజినల్ రింగ్ రోడ్డు, ఫ్యూచర్‌సిటీని అడ్డుకుంటున్నారు. గోదావరి జలాలు 20 టీఎంసీలు హైదరాబాద్ నగరానికి తేవాలని ప్రయత్నిస్తుంటే అడ్డుకుంటున్నారు. హైదరాబాద్‌లో నిర్మించాలనుకున్న ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌లు, ఎలివేటెడ్ కారిడార్లకు అడ్డంకులు సృష్టిస్తున్నారు. 30 ఏళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న కంటోన్మెంట్ నుంచి శామీర్‌పేట, మేడ్చల్‌కు ఎలివేటెడ్ కారిడార్లకు అప్రూవల్ తెచ్చి రూ.5వేల కోట్లతో పనులు ప్రారంభించాం. ఉత్తర తెలంగాణ మొత్తం ఈ రెండు ఎలివేటెడ్ కారిడార్లపైనే ఆధారపడి ఉంది.

# ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో సాంకేతిక సమస్య

మొదటిపేజీ తరువాయి..

కంట్రోల్ వ్యవస్థలో సాంకేతికలోపం తలెత్తడంతో విమానాల రాకపోకలకు అంతరాయం కలిగింది. దీని కారణంగా దాదాపు 100కు పైగా విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు అధికారులు తెలిపారు. దేశంలోనే అత్యంత రద్దీ విమానాశ్రయాల్లో ఒకటైన ఢిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి రోజుకు 1500లకు పైగా విమానాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఎయిర్ ఇండియా విమానంలో ప్రయాణిస్తున్న ఒకరు ఈ విషయాన్ని వెల్లడించారు. తాము ప్రయాణిస్తున్న విమానం రన్‌వేపై అరగంటకు పైగా నిలిచిపోయిందని, ఏటీసీ సిస్టమ్‌లో సమస్య వల్లే ఈ జాప్యం జరిగిందని సిబ్బంది తెలియజేశారని ఆయన పేర్కొన్నారు. ఈ గ్లిచ్ కారణంగా విమానాల రాకపోకలు రెండింటికీ కొంతసేపు అంతరాయం ఏర్పడింది. దీంతో బోర్డింగ్ గేట్ల వద్ద ప్రయాణికుల రద్దీ పెరిగిపోయింది. సాంకేతిక బృందాలు సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నాయని, త్వరలోనే కార్యకలాపాలు సాధారణ స్థితికి వస్తాయని ఎయిర్ ఇండియా సిబ్బంది ప్రయాణికులకు సర్దిచెప్పారు. ఆశ్చర్యకరంగా ఇదే విమానాశ్రయంలో ఇలాంటి సాంకేతిక సమస్య తలెత్తడం ఈ వారంలో ఇది రెండోసారి. కేవలం రెండు రోజుల క్రితం, బుధవారం నాడు



కూడా ఇదే తరహాలో సమస్య తలెత్తగా, దాన్ని పరిష్కరించినట్లు, కార్యకలాపాలు సాధారణ స్థితికి వచ్చాయని విమానాశ్రయ అధికారులు ప్రకటించారు. ప్రయాణికులు తమ ప్రయాణ ప్రణాళికలతో ముందుకు సాగవచ్చని కూడా సూచించారు. బుధవారం నాటి సమస్యపై ఎయిర్ ఇండియా స్పందిస్తూ.. థర్డ్–పార్టీ కనెక్టివిటీ నెట్‌వర్క్‌లో సమస్య కారణంగా కొన్ని ఎయిర్‌లైన్స్‌తో పాటు తమ చెక్–ఇన్ సిస్టమ్‌లు కూడా ప్రభావితమయ్యాయని, అందుకే విమానాలు ఆలస్యమయ్యాయని 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా తెలిపింది. సిస్టమ్‌ను పునరుద్ధరించామని, అయితే పరిస్థితి చక్కబడే వరకు కొన్ని విమానాలు ఆలస్యంగా నడవొచ్చని వివరించింది. అయితే, అంతా సర్దుకుందని ప్రకటించిన రెండు రోజులకే అదే తరహా సమస్య పునరావృతం కావడంతో ప్రయాణికులు తీవ్ర అసహనానికి గురయ్యారు. తాజా ఘటనపై ఎయిర్‌లైన్స్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

# జూబ్లీ గెలుపుపై ఎవరి ధీమా వారిదే

మొదటిపేజీ తరువాయి..

జరుగుతోంది. ప్రస్తుతం బరిలో ఉన్న అన్ని ప్రధాన పార్టీల్లోనూ గెలుపుపై తీవ్రమైన సస్పెన్స్ కొనసాగుతోంది. ఎవరికి వారు గెలుపు గుర్రంపై ధీమా వ్యక్తం చేస్తున్నా అంతర్గత చర్చల్లో మాత్రం ప్రత్యర్థుల ఎత్తులపై చర్చలు వేస్తున్నారు. వారి కంటే మనం బాగా ప్రచారం చేస్తున్నామా ఎక్కడెక్కడ ? ముందు ఉన్నాం ఏ ఏ అంశాల్లో వెనుకబడి ఉన్నాం అనేదానిపై రకరకాల సర్వేలు చేస్తున్నారు. ఇప్పటివరకు జరిగిన ప్రచారాన్ని భేరీజు వేసుకుంటున్నారు. ఈ క్రమంలోని బిఆర్ఎస్ – కాంగ్రెస్ వర్గాలు సర్వేలను ఆధారం చేసుకుని గెలుపు తమది అంటూ ప్రచారం చేసుకోవడం ఒక అంశం అయితే .. ఈ ఉప ఎన్నికల్లో గెలుపు ఆధారంగా ఆయా పార్టీలు తమ నాయకులకు పదవులు ఇచ్చే అంశాన్ని కూడా పరిశీలిస్తూ ఉండటం విశేషం. కాంగ్రెస్ పార్టీ నుంచి మంత్రి పదవులు ఆశించిన వారు .. నామినేటెడ్ పదవులు ఆశించిన వారు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో ఆ పార్టీని గెలిపించేందుకు గట్టిగా కష్టపడుతున్నారు. ఇక బిఆర్ఎస్ లోను ఇదే తరహా ప్రచారం జరుగుతోంది. పార్టీ పదవుల కోసం ఆశలు పెట్టుకున్న వారు ... వచ్చే ఎన్నికల్లో టికెట్లు ఆశిస్తున్న వారు కేసీఆర్ దగ్గర మంచి మార్కుల కోసం .. కేటీఆర్ దగ్గర మంచి మార్కుల కోసం గట్టిగా కష్టపడుతున్నారు. ఉప ఎన్నికల్లో తమ సత్తా చాటాలని ప్రయత్నాలు చేస్తున్నారు. మరి వీరిలో ఎవరి ఆశలు నెరవేరుతాయో చూడాలి.

# ఫీజు రియంబర్స్‌మెంట్ ఎత్తేసే కుట్ర

మొదటిపేజీ తరువాయి..

బండి సంజయ్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోతే... మరి టోకెన్లు ఎందుకు ఇచ్చినట్లు? అని ప్రశ్నించారు. రాష్ట్ర అసెంబ్లీ సాక్షిగా ఎందుకు హామీ ఇచ్చారని నిలదీశారు. చట్టసభలో ఇచ్చిన హామీకే విలువ లేకుంటే ఇక అసెంబ్లీకి విలువ ఏముందని అడిగారు. సార్వత్రిక ఎన్నికలకు ముందే తెలంగాణ రూ.7 లక్షల కోట్ల అప్పుల్లో ఉందని రేవంత్‌రెడ్డే చెప్పారు కదా? అని గుర్తుచేశారు. ఇప్పుడు అందుకు భిన్నంగా మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టించడం దుర్మార్గమని పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోతే కాలేజీలు ఎలా నడవాలని నిలదీశారు బండి సంజయ్. అధ్యాపకులకు జీతాలివ్వకపోతే విద్యార్థులకు చదవు చెప్పేదెవరు..? అని అడిగారు. కాలేజీ యాజమాన్యాలపై సీఎంకు ఉన్న కోపంతో.. విద్యార్థుల జీవితాలను బలి చేయాలనుకుంటున్నారా? అని ప్రశ్నించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ఎత్తేసేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందని ఆరోపించారు. చట్టం పేరుతో బెదిరింపులకు పాల్పడితే పాలన నడవదనే విషయాన్ని సీఎం గుర్తుంచుకోవాలని హితవు పలికారు. తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించి చట్టం గురించి మాట్లాడితే మంచిదని సూచించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కొనసాగిస్తారా? ఎత్తి వేస్తారా? ప్రజలకు స్పష్టం చేయాలని పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించేదాకా.. విద్యార్థులు, అధ్యాపకులు, కాలేజీ యాజమాన్యాల ఆందోళనకు బీజేపీ మద్దతు కొనసాగుతుందని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు.

# ప్రధాని మోదీ గొప్ప వ్యక్తి, నా మిత్రుడు

మొదటిపేజీ తరువాయి..

వచ్చే ఏడాది తాను భారత్‌ను సందర్శించే అవకాశం ఉందని ట్రంప్ ప్రకటించారు. వైట్‌హౌస్‌లో ట్రంప్ విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా భారత్‌తో వాణిజ్య చర్చలపై విలేకరులు ప్రశ్నలు అడిగారు. ఈ క్రమంలో మోదీతో తన చర్చలు అద్భుతంగా సాగుతున్నాయని ట్రంప్ సమాధానం చెప్పారు. ప్రధాని మోదీ రష్యా నుంచి ఇంధన కొనుగోలును చాలా వరకు ఆపేశారు. ఆయన నాకు మిత్రుడు, మేము మాట్లాడుతుంటాం. మోదీ గొప్ప వ్యక్తి. ఆయన నాకు మిత్రుడు, ఆయన నన్ను అక్కడికి రావాలని ఆహ్వానించారు. నేను తప్పకుండా వెళతాను. పర్యటనను ఖరారు చేస్తామని అన్నారు. తాను భారత్‌కు వెళతానని ట్రంప్ చెప్పిన నేపథ్యంలో వచ్చే ఏడాది వెళ్లే అవకాశం ఉందా? అని విలేకరులు అడిగారు. దీనికి ట్రంప్ బదిలిస్తూ 'అవును, వచ్చే ఏడాది ఉండొచ్చు' అని సమాధానం చెప్పారు. వాస్తవానికి భారత్‌లో జరగాల్సిన క్వాడ్ మీటింగ్‌కు ట్రంప్ రావాల్సి ఉంది. అయితే ట్రంప్ ఇకపై క్వాడ్ సమ్మిట్ కోసం భారత్‌కి రాకపోవచ్చని అన్నారు. ఈ ఏడాది ఆగస్టులో ఒక వ్యాసంలో పేర్కొంది. భారత్‌తో వాణిజ్య సుంకాల (టారిఫ్) వివాదాల నేపథ్యంలో ఆ ప్రయాణాన్ని వాయిదా వేసినట్లు ఆ రిపోర్ట్ తెలియజేసింది. అయితే ట్రంప్ తాజాగా చేసిన వ్యాఖ్యలు రెండు దేశాల మధ్య సంబంధాలు మళ్లీ సానుకూల దిశలో సాగుతున్నాయనే సంకేతంగా భావించవచ్చు. ప్రస్తుతం భారత్ – అమెరికా మధ్య వాణిజ్య చర్చలు కీలక దశలో ఉన్నాయి. ఈ క్రమంలో ట్రంప్ నుంచి ఇలాంటి కామెంట్స్ రావడం ప్రాధాన్యత సంతరించుకొన్నది. రష్యా చమురును భారత్ కొనుగోలు చేస్తున్న నేపథ్యంలో అమెరికా అదనంగా 25 శాతం సుంకాలని విధించిన విషయం తెలిసిందే.

# కలెక్టరేట్‌లో ఘనంగా సామూహిక వందేమాతరం గేయాలాపన

## పాల్గొన్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అధికారులు





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 7, (ప్రజాజ్యోతి) :** శుక్రవారం ఉదయం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జాతీయ గేయం వందేమాతరం రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, సామూహిక వందేమాతరం ఆలాపన కార్యక్రమం నిర్వహించారు. మొదటగా కలెక్టర్, అధికారులు వందేమాతరం గేయాన్ని ఆలపించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, భారత స్వాతంత్ర సంగ్రామంలో వందేమాతరం గేయం ఎంతోమంది సమరయోధుల్లో స్వాతంత్ర్య ఉద్యమ కాంక్షను రగిలించడంలో కీలక భూమిక పోషించిందని అన్నారు. బంకిం చంద్ర చటర్జీ, 1875 నవంబర్ 07న జాతీయ గేయం 'వందేమాతరం' రచించడం జరిగిందని వివరించారు. జాతీయ గేయం, జాతీయ గీతం భారతదేశ సమైక్యత, దేశభక్తిని పెంపొందించడంలో నేటికీ కీలక భూమిక పోషిస్తున్నాయని వివరించారు. ఈరోజు వందేమాతరం ఆలాపన కార్యక్రమం దేశవ్యాప్తంగా నిర్వహించడం ఎంతో గర్వించదగ్గ విషయమని చెప్పారు. ప్రజలంతా దేశభక్తి, దేశంపై గౌరవం కలిగి ఉండాలని అన్నారు. జాతీయ గేయం స్ఫూర్తితో అధికారులంతా ఉన్నత భావాలను కలిగియుండి, దేశాభివృద్ధిలో నిరంతరం తోడ్పాటును అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా వందేమాతరం చారిత్రాత్మక ప్రాముఖ్యతపై అందరికీ అవగాహన కలుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారందరికీ కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. వందేమాతరం గేయ ఆలాపన కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ గీతం 150 సంవత్సరాల వేడుకలను ఘనంగా నిర్వహించిన నిర్మల్ జిల్లా పోలీస్

- జిల్లా ఎస్పీ జి. జానకి షర్మిల నేతృత్వంలో "వందే మాతరం" 150 సంవత్సరాల వేడుకలు
- జాతీయ గౌరవానికి ప్రతీక వందే మాతరం జిల్లా ఎస్పీ జి. జానకి షర్మిల





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 7, (ప్రజాజ్యోతి) :** దేశభక్తి, ఐక్యత, జాతీయ గౌరవానికి ప్రతీకగా నిలిచిన వందే మాతరం జాతీయ గీతం 150 సంవత్సరాల వేడుకలను పురస్కరించుకుని, నిర్మల్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో వందే మాతరం, జాతీయ గీతం 150 సంవత్సరాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జి.జానకి షర్మిల నేతృత్వంలో జిల్లా పోలీసు అధికారులు, కార్యాలయ సిబ్బంది అంతా కలిసి సమిష్టిగా వందే మాతరం గీతాన్ని రెండు స్తోత్రాలతో కూడిన ప్రామాణిక రూపంలో సమూహ గానంగా ఆలపించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వందే మాతరం గీతం మన స్వాతంత్ర్య పోరాటానికి ప్రేరణగా నిలిచిందని, ఈ గీతం భారత మాత పట్ల ఉన్న భక్తి, త్యాగం, మరియు దేశాభిమానానికి ప్రతీక అని తెలిపారు. ఈ వేడుకలు ప్రతి భారతీయునిలో దేశభక్తిని, ఐక్యతను, జాతీయ గౌరవాన్ని మరింత బలపరుస్తాయని అన్నారు. జాతీయ గీతం పట్ల గౌరవభావాన్ని పెంపొందించాలని, దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకలో జిల్లా ఎస్పీ జి.జానకి షర్మిలతో పాటు, ఇన్స్పెక్టర్లు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు పోలీసు సిబ్బంది, డి పి ఓ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వందేమాతరం 150 ఏళ్ల సందర్భంగా శ్రీ విహాన్ పబ్లిక్ స్కూల్లో ప్రత్యేక కార్యక్రమం



**ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండల్ నవంబర్ 07, ప్రజాజ్యోతి :** దేశభక్తి సందేశాలతో మార్మోగిన శ్రీ విహాన్ పబ్లిక్ స్కూల్ భీంపూర్ ప్రాంగణంలో వందేమాతరం 150వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో జాతీయ గీతం పట్ల గౌరవభావాన్ని పెంపొందించడం, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడం లక్ష్యంగా ఈ వేడుక జరిగింది. కార్యక్రమం ప్రారంభంలో విద్యార్థులు స్వరమాధుర్యంతో "వందేమాతరం" గీతం ఆలపించగా, ప్రాంగణమంతా దేశభక్తి వాతావరణంతో కళకళలాడింది. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ "వందేమాతరం కేవలం ఒక గీతం మాత్రమే కాదు, అది మన తల్లిదేశం పట్ల ప్రేమ, ఏకతా భావానికి ప్రతీక. యువత ఈ గీతం నుండి స్ఫూర్తి తీసుకుని దేశాభివృద్ధికి కృషి చేయాలి" అని సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు దేశభక్తి పాటలు, నృత్యాలు, స్కిట్‌లు, ప్రసంగాలతో ప్రేక్షకులను అలరించారు. గీత రచయిత బంకిమ్ చంద్ర చట్టర్జీ గురించి, ఆయన ఈ గీతాన్ని రాసిన నేపథ్యం గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ, వందేమాతరం గీతం స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాట యోధులకు స్ఫూర్తి నిచ్చిన శక్తి అని, ఈ రోజు యువత ఆ సందేశాన్ని జీవితాల్లో అమలు చేయాలని సూచించారు. కార్యక్రమం చివరగా, దేశం కోసం సేవ చేయాలని, ఐక్యతను కాపాడాలని విద్యార్థులు ప్రమాణం చేశారు. "వందేమాతరం!" నినాదాలతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ మౌనిక, ప్రిన్సిపాల్ విజయసారథి, టీచర్లు సంజీవ్, ప్రవీణ్, వినయ్, కృష్ణవేణి, గంగోత్రి, వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సమైక్యత, ఆత్మగౌరవాన్ని పెంపొందించిన గీతం వందేమాతరం ఎస్.ఐ గొల్లపెల్లి అనూష






**జన్నారం, నవంబర్ 7 (ప్రజాజ్యోతి) :** భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి, ఇప్పటికి జాతీయ గౌరవాన్ని ఐక్యతను పెంపొందిస్తున్న బంకించంద్ర చటర్జీ రచించిన వందేమాతర గీతం 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జన్నారం మండల కేంద్రంతో పాటు మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో వందేమాతరం గీతాన్ని ఆలపించారు. జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష ఆధ్వర్యంలో స్లేట్ హైస్కూల్, స్లేట్ ఎక్సెన్స్ స్కూల్ విద్యార్థులు ప్రధాన రహదారి వెంట వందేమాతరం అంటూ నినాదాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్సై గొల్లపల్లి అనూష,పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు విద్యార్థులు వందేమాతరం సామూహిక గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా ఎస్.ఐ అనూష మాట్లాడుతూ బంకించంద్ర చటర్జీ రచించిన వందేమాతరం గీతం నేటికీ 150 వసంతాలు పూర్తి చేసుకోవడమే కాకుండా కొద్ది కాలంలోనే దేశభక్తికి శాశ్వత చిహ్నంగా మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, స్లేట్ హై స్కూల్, స్లేట్ ఎక్సెన్స్ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# తీయ గేయం 'వందేమాతరానికి' 150 సంవత్సరాలు

- వందేమాతరం గీతం మాతృభూమిని బలం, శ్రేయస్సు, దైవత్వానికి ప్రతీకగా మార్చింది - పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్.,
- రామగుండము పోలీస్ కమీషనరేట్‌లో వందేమాతరం గీతాలాపన



**మంచిర్యాల, 7, నవంబర్ (ప్రజాజ్యోతి) :** వందేమాతరం గీతం మాతృభూమిని బలం, శ్రేయస్సు, దైవత్వానికి ప్రతీకగా మార్చిందని, భరత జాతి బానిసత్వ విముక్తి, జనజాగృతి గీతం, వందేమాతరం అని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్, కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం వందే మాతర గీతాలాపన కార్యక్రమాన్ని రామగుండము పోలీస్ కమీషనరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా హాజరై అధికారులు, సిబ్బంది తో కలిసి వందేమాతరం సామూహిక గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ, జాతీయ సమైక్యత, ఆత్మగౌరవాన్ని పెంపొందించిందని, తర్వాత కొద్ది కాలంలో ఇది దేశభక్తికి శాశ్వత చిహ్నంగా మారిందని, మన గర్వం, గౌరవం, ఉమ్మడి గుర్తింపును పెంపొందిస్తూ మనందరికీ ఐక్యం చేస్తున్న జాతీయ గేయాన్ని గౌరవించేందుకు.. దేశభక్తి, కృతజ్ఞతకు సమష్టి ప్రతీకగా ఈ కార్యక్రమాలలో దేశ ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి ఇప్పటికీ జాతీయ గౌరవాన్ని, ఐక్యతను పెంపొందిస్తున్న బంకింఛంద్ర చటర్జీ రచించిన ఈ అద్భుతమైన వందేమాతర గీతం 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారత్ భారీ సామాజిక, సాంస్కృతిక, రాజకీయ మార్పులకు లోనవుతున్న కాలంలో జాతీయ గుర్తింపు భావన, వలస పాలనపై ప్రతిఘటన పెరుగుతున్న ఆ కాలంలో వందేమాతరం గీతం మాతృభూమిని బలం, శ్రేయస్సు, దైవత్వానికి ప్రతీకగా మార్చిందనన్నారు .ఈ కార్య క్రమములో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ఐలు వామన మూర్తి, మల్లేశం, సూపరిండెంట్స్ ఇంద్రసేనారెడ్డి, సందీప్,సంధ్య, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్‌లు, ఎసఐలు, ఆర్ఐ లు శ్రీనివాస్, వామన మూర్తి, మల్లేశం, సిసి హరీష్, సీపీఓ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మూతపడ్డ సర్ సిల్క్ మిల్లు స్థలాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి నూతన పరిశ్రమ స్థాపించాలి

- స్థానిక యువతకు ఉపాధిబి కల్పించాలి.. - జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం - సిర్పూర్ నియోజకవర్గం సీపీఐ(ఎం)కన్వీనర్ ముంజము ఆనంద్



**చింతలమానేపల్లి, నవంబర్ 07, (ప్రజాజ్యోతి) ప్రతినిధి :** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్ నగర్‌లో నాలుగు దశాబ్దాల క్రితం సర్ సిల్క్ మిల్లు మూతపడింది. ఈ మిల్లు మూసివేతతో అప్పట్లో సుమారు నాలుగు వేల మంది కార్మికులు రోడ్డున పడ్డారు. ప్రస్తుతం ఈ మిల్లు స్థలాన్ని ఈ వేలం వేయనున్నట్లు అఫిషియల్ లిక్విడేటర్, ప్రతినిధులు కాగజ్ నగర్ లోని పలు చోట్ల బ్యానర్లు కట్టారు. పలు పత్రికలలో వార్తలు కూడా వచ్చాయి. ఈ మిల్లు స్థలాన్ని వేలం వేస్తే ప్రైవేట్ వ్యక్తులు కొనుగోలు చేసి,వారి వ్యాపార, వాణిజ్య ప్రయోజనాలకు ఉపయోగించుకునే అవకాశం ఉందని, ఈ స్థలాన్ని ప్రభుత్వమే అఫిషియల్ లిక్విడేటర్ నుండి కొనుగోలు చేయాలని కోరుతున్నాము. ప్రభుత్వం ఈ స్థలాన్ని కొనుగోలు చేసి ఇక్కడ ఒక పరిశ్రమ స్థాపిస్తే కాగజ్ నగర్ పట్టణం పారిశ్రామికంగా అభివృద్ధి చెందడమే కాకుండా స్థానికంగా ఉన్న నిరుద్యోగ యువతకు ఉ పాధి కల్పించినట్లవుతుంది. అలాగే పిల్లల ఆట స్థలానికి గ్రౌండ్ కు,ఇతరత్రా ప్రభుత్వ అవసరాలకు ఉపయోగపడుతుంది. ఇదే సమయంలో పలుసార్లు ఎన్నికల సమయంలో స్థానిక నాయకులు మూతపడ్డ సర్ సిల్క్ మిల్లు స్థలంలో నూతన పరిశ్రమ స్థాపించేందుకు కృషి చేస్తామని, యువతకు ఉపాధి కల్పిస్తామని హామీలు కూడా ఇచ్చినందున,స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు కూడా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఈ మిల్లు స్థలాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసే విధంగా ఒత్తిడి తేవాలని, ఈ ప్రాంత ఉన్నతాధికారిగా మీరు మా విన్నపాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి, ఈ మిల్లు స్థలం ప్రభుత్వమే కొనుగోలు చేసి, అక్కడ నూతన పరిశ్రమ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోగలరనికోరుతూ, సీపీఐ (ఎం)సిర్పూర్ నియోజక వర్గం కన్వీనర్ ముంజం ఆనంద్,ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# నిర్మల్ బీజేపీ కార్యాలయంలో సామూహిక వందేమాతరం గేయాలాపన

- స్వాతంత్ర్య ఉద్యమకారుల్లో పోరాట స్ఫూర్తిని రగిలించిన గీతం వందేమాతరం
- బిజెపి అదిలాబాద్ పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్న గారి భూమయ్య



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 7, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఇంద్రానగర్ లో స్థానిక బీజేపీ కార్యాలయంలో ఘనంగా సామూహిక వందేమాతరం గేయాలాపన చేశారు. ఈసందర్భంగా బిజెపి అదిలాబాద్ పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్న గారి భూమయ్య మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమకారుల్లో పోరాట స్ఫూర్తిని రగిలించిన గీతం వందేమాతరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నిర్మల్ జిల్లా మాజీ అధ్యక్షులు అంజు కుమార్ రెడ్డి. నిర్మల్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సామ రాజేశ్వర్ రెడ్డి,నిర్మల్ అసెంబ్లీ కన్వీనర్ గాదె విలాస్. జిల్లా కోశాధికారి అల్లం భాస్కర్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దశరథ్ పోశెట్టి. బిజెపి నిర్మల్ జిల్లా మాజీ కార్యదర్శి కోరిపల్లి శ్రావణ్ రెడ్డి.బిజెపి మహిళా మోర్చా నిర్మల్ జిల్లా అధ్యక్షులు రజిని వైద్య. బిజెపి నిర్మల్ జిల్లా నాయకులు రావుల రాము గారు. లింబాద్రి, రాజేందర్, ద్యాగ ప్రకాష్. పంతికే ప్రకాష్ లు పాల్గొన్నారు

# అడెల్లి పోచమ్మ అమ్మ వారిని దర్శించుకున్న మాజీ మంత్రి



**సారంగాపూర్, నవంబర్ 07, ప్రజాజ్యోతి :** మండలంలోని ప్రసిద్ధిగాంచిన అడెల్లి శ్రీ మహా పోచమ్మ అమ్మవారి ఆలయంలో ప్రతిష్ఠాపన మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, దేవాలయ కమిటీ సభ్యులు ఆయనతో కలిసి పూజల్లో పాల్గొన్నారు.

# ఘనంగా అడెల్లి మహా పోచమ్మ పునః ప్రతిష్టాపన వేడుక

పాల్గొన్న బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి దంపతులు, ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్





**సారంగాపూర్, నవంబర్ 07, ప్రజాజ్యోతి :** మండలం లోని ప్రసిద్ధ అడెల్లి మహా పోచమ్మ ఆలయ పునః ప్రతిష్టాపన కార్యక్రమంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి దంపతులు, ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ లు పాల్గొన్నారు. ఆలయ ప్రారంభోత్సవానికి శంకుస్థాపన చేశారు . ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఎమ్మెల్యే లకు స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి గారు అన్న ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వందేమాతర గీతం ఆలపించిన జాం సాంఘిక పాఠశాల విద్యార్థులు



**సారంగాపూర్, నవంబర్ 07, ప్రజాజ్యోతి:** వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వ ఆదేశానుసారం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల జాం గ్రామంలో ఉదయం వందేమాతర గీతాన్ని ఆలపించరు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు పాఠశాల బృందం పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ నాయకులు



**జన్నారం, నవంబర్ 7 (ప్రజాజ్యోతి) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించాలని ఖానాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఉమ్మడి ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విట్టల్‌తో జన్నారం మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులు గడపగడపకు వివరించి కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ హస్తం గుర్తుకే ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జన్నారం కు చెందిన మంచిర్యాల ఎస్టీ సెల్ చైర్మన్ అజ్మీరా నందు నాయక్ , ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకుడు సోహెల్ షా, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ పట్టాల మాఫియా భూముల దోపిడీపై మండిపడిన ప్రజలు

- తహసీల్దార్ కార్యాలయం వద్ద న్యాయం కోరిన బాధితులు



**అసిఫాబాద్, నవంబర్ 7 (ప్రజా జ్యోతి క్రైమ్ రిపోర్టర్) :** కొమురం భీం జిల్లా వాంకిడి మండలంలో రెవిన్యూ విభాగంలో అవినీతి బహిర్గతమైంది. అక్రమ పట్టాల మాఫియా చేతిలో భూములు పోయిన బాధితులు స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద పెద్ద ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. కమన గ్రామానికి చెందిన లోబడే విమల, భర్త పెంటు లు మాట్లాడుతూ : "మా పితృసంపాద్య భూమిని అక్రమంగా వేరే వారికి పట్టాలు ఇచ్చారు. ఇందుకోసం అధికారులు భారీ ముడుపులు తీసుకున్నారు. ఫిర్యాదులు చేసినా ఎవరూ స్పందించడం లేదు" అని ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి మద్దతుగా గ్రామంలోని మాజీ ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మాజీ సర్పంచులు, గ్రామ పెద్దలు సంఘీభావం ప్రకటించారు. "రెవిన్యూ శాఖలో అవినీతి చెలరేగిపోయింది. ముడుపులు లేకుండా పట్టా రాదు, సత్యం చెప్పినవాడికి న్యాయం జరగదు" అని ప్రజలు మండిపడ్డారు. ప్రజలు డిమాండ్ చేశారు : "అక్రమ పట్టాల వెనుక ఉన్న మధ్యవర్తులు, లంచగొండ అధికారులపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలి. లేకపోతే ఇది ప్రజల ఆగ్రహాన్ని రెచ్చగొట్టి పెద్ద ఉద్యమంగా మారుతుంది" అని హెచ్చరించారు.

## ఘనంగా "వందేమాతరం"సామూహిక గీతాలాపన నిర్వహణ

– జిల్లా కలెక్టర్ బియం సంతోష్





**గద్వాల నవంబర్ 07(ప్రజాజ్యోతి ప్రతినిధి):** వందే మాతరం గీతం భారత స్వాతంత్ర్యానికి ప్రేరణగా,ఐక్యత,దేశభక్తి భావానికి శాశ్వత ప్రతీకగా నిలిచిందని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు.శుక్రవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో మహాకవి శ్రీ.బంకిమ్ చంద్ర ఛటర్జీ రచించిన "వందే మాతరం"జాతీయ గీతానికి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 'వందేమాతరం గీతం కేవలం ఒక పాట మాత్రమే కాదు,అది భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ఆత్మగా నిలిచిన చారిత్రాత్మక ప్రేరణా గీతం" అని అన్నారు.ఈ గీతం భారతీయులలో జాతీయ చైతన్యాన్ని,దేశభక్తిని, త్యాగస్ఫూర్తిని మేల్కొలిపిందని,ఇప్పటికీ మనకు ఐక్యత భావం, దేశభక్తిని గుర్తు చేస్తుందని పేర్కొన్నారు.బంకిమ్ చంద్ర ఛటర్జీ 1875లో రచించిన ఈ గీతం స్వాతంత్ర్య సమర కాలంలో లక్షలాది భారతీయుల గుండెల్లో జాతీయ చైతన్యాన్ని నింపిందని అన్నారు.ప్రతి పౌరుడు తన దేశం పట్ల ఉన్న బాధ్యతను గుర్తించేందుకు ఇలాంటి సామూహిక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని తెలిపారు.ప్రజలందరూ వందేమాతరం గీతం వెనుక ఉన్న చరిత్రను,దానిలో ప్రతిఫలించే జాతీయ విలువలను తెలుసుకోవాలని సూచించారు. వందేమాతరం గీతం మన సంస్కృతికి,దేశ గౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులతో కలిసి "వందేమాతరం" గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగ రావు,ఎ.ఓ భూపాల్ రెడ్డి,జిల్లా అధికారులు,కలెక్టర్ కార్యాలయం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి శుక్లాల శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

– అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత జలంధర్ రెడ్డి

**నాగర్ కర్నూల్ నవంబర్ 7 (ప్రజా జ్యోతి జిల్లాప్రతినిధి)** నాగర్ కర్నూలు జిల్లా లింగాల మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో, అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ శంకర నేత్రాలయ శాఖ చెన్నై వారి సౌజన్యంతో ఈనెల 10వ తేదీ నుండి 17వ తేదీ వరకు నిర్వహించే , కంటిలో శుక్లాలు ఉన్నవారు.. ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శుక్రవారం అనూష ప్రాజెక్ట్ లిమిటెడ్ హైదరాబాద్ సోదరులైన అండపల్లి రామకృష్ణారెడ్డి, జలంధర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డిలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ లింగాల మండల కేంద్రానికి సంబంధించిన కంటి శుక్లాలతో బాధపడుతున్న వారు తోపాటు నియోజకవర్గంలోని కంటి శుక్లాలతో కంటి చూపు మందగించిన ప్రజలువారు కూడా ఈ శిబిరంలో పాల్గొనవచ్చు అని. అట్టి వారికి అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. దీంతోపాటు కంట్లోశుక్లాలు ఉన్నవారికి వైద్యుల ఆధ్వర్యంలో ఆపరేషన్ నిర్వహించబడును అని అండపల్లి జలంధర్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# ఆర్థికసాయం అందజేత

**అడ్డాకుల. నవంబర్ 07 (ప్రజాజ్యోతి)** అడ్డాకుల మండలం కందూరు గ్రామానికి చెందిన మద్దా రుకునమ్మ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిజెపి మాజీ జిల్లా అధికార ప్రతినిధి కందూర్ రమేష్ రుకునమ్మ మృతికి సంతాపం తెలుపుతూ స్థానిక పేద్ధల ద్వార బాధిత కుటుంబ సభ్యులకు 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పిరికి చిన్నయ్య, రామకృష్ణ, ధర్మయ్య, చందు యాదవ్, ఆశన్న, నాగయ్య, .బుచ్చన్న యాదవ్, పాపన్న యాదవ్, లక్ష్మణ్ యాదవ్, శ్రీకాంత్ యాదవ్, కుల పెద్దలు పాల్గొన్నారు.

## నర్సింగ్ కళాశాల ప్రారంభోత్సవానికి మిగిలి ఉన్న పనులు పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్






**గద్వాల నవంబర్ 07(ప్రజా జ్యోతి ప్రతినిధి):** గద్వాలలో రూ.30 కోట్ల నిధుల అంచనాతో నిర్మించిన నర్సింగ్ కళాశాల భవన ప్రారంభోత్సవానికి మిగిలి ఉన్న పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు.శుక్రవారం పట్టణ శివారులోని పరమాల గ్రామం వద్ద నిర్మిస్తున్న నర్సింగ్ కళాశాల,క్రిటికల్ కేర్ యూనిట్ భవన నిర్మాణ పనులను సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,నర్సింగ్ కళాశాల విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.భవనం ప్రారంభించుకున్నాక ఎలాంటి సమస్యలు లేకుండా అవసరమైన ఇతర పనులు ఏమైనా ఉంటే ఇప్పుడే ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.అంతర్గత రహదారులు,నీటి వసతి,ఫర్నిచర్,ఇతర సౌకర్యాలు పూర్తిస్థాయిలో కల్పించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు.అనంతరం క్రిటికల్ కేర్ యూనిట్ భవన నిర్మాణ పనులను వివిధ బ్లాక్ లలో తిరుగుతూ క్షుణ్ణంగా పరిశీలించారు.నిర్మాణ పనుల మ్యాపును పరిశీలించి తగు సూచనలు చేశారు.అలాగే నూతనంగా నిర్మించి ప్రారంభించిన జిల్లా ఆసుపత్రి భవనంలో నిర్వహిస్తున్న మెడికల్ కళాశాలలో వివిధ విభాగాలను పరిశీలించి విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలపై ఆరా తీశారు.కళాశాల భవనం పై అంతస్థులో మెడికల్ కళాశాల బాలికలకు వసతి ఇబ్బందులు లేకుండా అవసరమైన పనులన్నీ పూర్తి చేయాలన్నారు.నర్సింగ్ కళాశాల భవనం ప్రారంభించుకున్నాక కలెక్టరేట్ వెనక వైపు పాత ఎస్పీ భవనంలో ప్రస్తుతం నిర్వహిస్తున్న నర్సింగ్ కళాశాల భవనంలో మెడికల్ కళాశాల బాలురకు వసతి సౌకర్యం కల్పించేందుకు పరిశీలించాలని ఆదేశించారు.గద్వాలలో రూ.130 కోట్ల నిధుల అంచనాతో నిర్మించనున్న మెడికల్ కళాశాలకు త్వరలోనే శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.ఈ పర్యటనలో మిషన్ భగీరథ ఈఈ శ్రీధర్ రెడ్డి,టీజీఎంఎస్ఐడిసి(తెలంగాణ గవర్నమెంట్ మెడికల్ సర్వీస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్)ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వేణుగోపాల్,ఏఈ ఎండి రహీం,ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ ఇందిర,మెడికల్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ నాగేశ్వర రావు, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ హనుమంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# తాటికొండ హెడ్‌మాస్టర్ పోస్టుపై బంధువుల 'డేగ' కన్ను!





**మహబూబ్ నగర్ నవంబర్ 06 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** మహబూబ్‌నగర్ జిల్లా విద్యాశాఖలో బంధుప్రీతి మళ్లీ తలెత్తినట్లు కనిపిస్తోంది. సీనియార్టీ ఆధారంగా ఎస్‌జీటీ ఉపాధ్యాయులకు ఇటీవల పదోన్నతులు ప్రకటించగా, ఆ జాబితాలో మహ్మద్ ఖలీమ్ పేరు చర్చనీయాంశమైంది. ఆయనకు గతంలో చిన్న ఆరోగ్య సమస్యల కారణంగా ఒకసారి పదోన్నతి వాయిదా పడింది. కానీ ఈసారి పరిస్థితులు మారాయి, ఆరోగ్యం చక్కగా ఉన్నప్పటికీ, ఆయనకు అర్హత ఉన్న హెడ్‌మాస్టర్ పదోన్నతిని మరోసారి విద్యా శాఖ సిబ్బంది యొక్క బంధుప్రీతి అడ్డుపడింది.డీఈఓ కార్యాలయంలో పనిచేస్తున్న ఒక సిబ్బంది తన బంధువును పైకి తెచ్చేందుకు నియమ నిబంధనలను పక్కనబెట్టి, కలీమ్ పేరును జాబితా నుండి పక్కకు నెట్టారని సమాచారం. ఆశ్చర్యమేమిటంటే, సీనియార్టీ లిస్టులో మొదటి స్థానంలో ఉన్న కలీమ్ కింద ఉన్న ఇద్దరు ఉపాధ్యాయులకు పదోన్నతులు సులభంగా లభించాయి! ఇది కేవలం ఒక ఉపాధ్యాయునికి జరుగుతున్న అన్యాయం మాత్రమే కాదు విద్యా శాఖ వ్యవస్థనే సిగ్గుపడే విధంగా మార్చే ప్రయత్నం. న్యాయబద్ధమైన అర్హతను బంధుత్వం కబ్జా చేస్తే, విద్యా వ్యవస్థలో నిబద్ధత, సత్సంకల్పం ఎక్కడ మిగులుతాయి? ఇక డీఈఓ ఎపూరి ప్రవీణ్‌కుమార్ వ్యాఖ్యలు మరింత సందేహాస్పదంగా వున్నాయి న్యాయం కోరిన ఉపాధ్యాయున్ని సస్పెండ్ చేస్తామంటూ, క్రిమినల్ కేసులు వేస్తామని, పెడతామని హెచ్చరించడం ఏ రకమైన పరిపాలనా ధోరణి, ఒకవైపు బంధువులను బలపరచే అధికారపరమైన 'డేగ కన్ను', మరోవైపు సత్యం చెప్పినవారిపై బెదిరింపులు ఇది ప్రజాస్వామ్య విద్యా వ్యవస్థకు మాయని మచ్చ అనే చెప్పవచ్చు. తాటికొండ ప్రభుత్వ పాఠశాల హెడ్‌మాస్టర్ పోస్టు ప్రస్తుతం బంధుప్రీతి పంజాలో చిక్కుకుందని స్పష్టంగా కనిపిస్తోంది. ఇలాంటి వ్యవహారాలపై జిల్లా ఉన్నతాధికారులు వెంటనే దృష్టి సారించి, నిజమైన అర్హుడికి న్యాయం చేయాలి. లేకపోతే విద్యలో విలువలు అన్న మాటలు కేవలం ప్రసంగాలకే పరిమితమైపోతాయి.

**"కలీం సర్ కన్నీళ్లకీ కరప్ట్ కలం!"**

మహబూబ్‌నగర్ విద్యాశాఖ పేరులో "విద్య" ఉన్నా, వ్యవహారంలో మాత్రం "అవినీతి" చిగురిస్తోంది. సీనియార్టీ, అర్హత అన్నవన్నీ పక్కన పెట్టి, "నీ కోసం ఉన్నది నా కోసమే" అనే నానుడి ప్రకారం ప్రమోషన్లు ఇప్పుడు రూపాయి రేట్లకు మారిపోయాయి. అమిస్థాపూర్ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మహ్మద్ కలీం అనే ఉపాధ్యాయుడు తన సర్వీస్‌లో ఇంకా కేవలం ఐదు నెలలు మాత్రమే మిగిలి ఉన్నా, ఆ చివరి ఆనందం అయిన హెడ్‌మాస్టర్ ప్రమోషన్‌ను కూడా అవినీతి తునకల కింద పాతిపెడుతోంది. కన్నీళ్లతో కదిలిపోయే ఈ కథలో నిజానికి నేరస్థులు బంధుప్రీతి చూపిస్తున్న వారు కాదు న్యాయాన్ని దోచుకున్న, దోచుకునే వారికి వెన్నుదన్నుగా నిలుస్తున్న ఉన్నతాధికారుల వ్యవస్థనే అని చెప్పవచ్చు. కలీం సర్ చెబుతున్న వాక్యాలు మనసును కలచివేస్తాయి "ప్రమోషన్ ఉత్తర్వులపై ఒక్క సంతకం చేశారు, ఇంకో సంతకం చేయలేదు... రెండు నెలల నుంచి రేపు మాపు అని తిప్పుతున్నారు!" అని వేదనగా చెబుతున్న ఉపాధ్యాయుడి మాటల్లో బాధ మాత్రమే కాదు, నిరాశ కూడా కదులుతోంది. గతేడాది ఇదే నెల 7న అవినీతి నిరోధక శాఖ అప్పటి డీఈఓ రవీందర్ ను ప్రమోషన్ కోసం ఒక టీచర్ నుంచి రూ.50,000 వేలు లంచంగా తీసుకుంటుండగా వల పన్ని పట్టుకున్నారు అనే సంగతీ మర్చిపోలేము. ఏడాది గడిచినా, అవినీతి మచ్చ మాత్రం ఇంకా పచ్చగానే ఉంది. తాజాగా కలీం సర్ ప్రమోషన్ ఫైల్ ముందుకు కదలాలంటే లక్ష రూపాయలు కావాలని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో పనిచేస్తున్న ఓ కీలక బాధ్యత కలిగిన అధికారి ఒకరు డిమాండ్ చేశారనే ఆరోపణలు వస్తున్నాయి, ఆ అధికారికి బల్ల కింద నుంచి చేతులు తడపకపోవడం వల్లనే రావాల్సిన ఉత్తర్వులు ఆగిపోయాయని మరో ఆరోపణ ఉంది. ఇది విద్యా వ్యవస్థ కాదు "విద్యా వ్యాపారం" బంధుప్రీతి, కమీషన్, అవినీతి అనే మూడు కాళ్లపై ఈ వ్యవస్థ నడుస్తోంది. నిబద్ధతతో పనిచేసిన ఉపాధ్యాయుడు కన్నీళ్లు కారుస్తుంటే, అవినీతిపరులు చల్లగా కూర్చుని కాఫీలు తాగుతున్నారు. అవినీతి నిరోధక శాఖ గతంలో చేసిన "వలపని" మళ్లీ గుర్తు చేసుకోవాల్సిన సమయం వచ్చింది. బంధుప్రీతి, రూపాయి రాజ్యం, ఫైలు ఫీజు అనే కొత్త వ్యాధులు విద్యాశాఖను తినేస్తున్నాయి. తన సర్వీస్ చివరి రోజుల్లో కూడా న్యాయం కోసం కన్నీళ్లు కారుస్తున్న కలీం సర్ కన్నీళ్లను ఎవరు తుడుస్తారు? అధికారుల కలం నిష్పాక్షికంగా కదలకపోతే, ఆ కలం ఇక కలంకమే అవుతుంది!

# పెద్ద మారూర్ గ్రామాన్ని సందర్శించిన నూతన ఎంపీడీవో సుర్ణ ఆదర్శ్ గౌడ్

**చిన్నంబావి నవంబర్ 7 (ప్రజాజ్యోతి) రిపోర్టర్** చిన్నంబావి మండలంలోని పెద్ద మారూర్ గ్రామాన్ని ఎంపీడీవో సుర్ణ ఆదర్శ్ గౌడ్ శుక్రవారం సందర్శించి పనులను పరిశీలించారు. గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి ఉపాధి హామీ పథకం కింద ఉన్న రికార్డులను గ్రామ పంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు ఉపాధి హామీ పథకం ద్వారా పనులు చేస్తున్న వాచర్ల ను అడిగి తెలుసుకున్నారు.తదుపరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించి వైద్య సిబ్బందిని ప్రజల ఆరోగ్య సేవలపై ఆరా తీశారు. గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా కృషి చేయాలని వైద్యులకు సూచించారు. అలాగే అంగన్ వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలతో.బాలింతలతో. స్నేహపూర్వకంగా మాట్లాడి వారికి అందిస్తున్న పోషకాహార ఆహారాన్ని పరిశీలించారు. ఆహార నాణ్యత. హాజరు వివరాలు. రికార్డులు తనిఖీ చేసి పిల్లల ఆరోగ్యం. పరిశుభ్రత పట్ల మరింత శ్రద్ధ వహించాలని సిబ్బందికి సూచించారు.అదే విధంగా ప్రాథమిక పాఠశాలను ఎంపీడీవో గారు సందర్శించి తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులు బోర్డుపై పాఠాలు చదువుతున్న విధానాన్ని గమనించి, వారి ఉత్సాహాన్ని అభినందించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో గారు మాట్లాడుతూ ఉపాధ్యాయులను విద్యా ప్రమాణాలను మెరుగుపరచేందుకు మరింత కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల హాజరు, పాఠశాల శుభ్రత, బోధన విధానాలను, గ్రామీణ ప్రాంతాల్లోనూ నాణ్యమైన విద్య అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.తరువాత నర్సరీని పరిశీలించిన ఆదర్శ్ గౌడ్, మొక్కల పెంపకం, సంరక్షణ పరిస్థితులను గమనించారు. మొక్కలకు సమయానికి నీరు అందించాలని రోడ్ సైడ్ నాటిన మొక్కలు చనిపోయిన మొక్కల స్థానంలో రీప్లేస్‌మెంట్ ప్లాంటేషన్ చేయాలని క్షేత్ర సహాయకులకు ఆదేశించారు. 2025%-%26 సంవత్సరానికి సంబంధించిన అవెన్యూ మరియు కమ్యూనిటీ ప్లాంటేషన్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించారు అలాగే గ్రామ పంచాయతీ కార్యాలయం వర్కర్లు ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో గారిని గ్రామపంచాయతీ వర్కర్లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వర్కర్లు శాలువాతో ఎంపీడీవో గారిని అభినందించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవోతో పాటు ఎంపీ ఓ రామస్వామి, గ్రామ పంచాయతీ కార్యదర్శి బి. శ్రీనివాసులు, ఎస్. శ్రీనివాసులు, ఆశ వర్కర్లు మాధవి, శోభారాణి సుజాత, మల్టీపర్పస్ వర్కర్స్ రామకృష్ణ, శ్రీనివాసులు, పద్మ,రాజేశ్వరి, ఉపాధి హామీ కూలీలు వన సేవకురాలు కాంతమ్మ, స్వప్న, అంజలమ్మ, సీతా మహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## "ఫ్రైడే -డ్రైడే"సందర్బంగా విద్యారులు, గ్రామస్తులతో కలసి హాస్టల్ పరిశుభ్రత

పరిశీలిస్తున్న ఇంచార్జి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి



**చిన్నంబావి నవంబర్ 7 (ప్రజాజ్యోతి) రిపోర్టర్** చిన్నంబావి:మండల పరిధిలోని కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్లో శుక్రవారం "ఫ్రైడే -డ్రైడే "కార్యక్రమం వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్బంగా ఉదయం ప్రేయర్లో వందేమాతరం గేయాన్ని హాస్టల్ విద్యార్థులు, వర్కర్స్ తో కలసి ఆలపించారు. స్వాతంత్ర ఉద్యమంలో కోట్ల మంది భారతీయులలో స్ఫూర్తిని నింపిన ఆ గేయాన్ని మరోసారి జ్ఞాపకం చేసుకున్నారు.ఈ సందర్బంగా ఇంచార్జి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ – బెంగాలి రచయిత బంకిమ్ చంద్ర చటో పాధ్యాయ అనే రచయిత తాను రాసిన ఆనందమటం అనే నవలనుంచి ఈ గీతం వెలుగులోకి వచ్చింది.ఈ గీతం రాసింది వాస్తవంగా 1870లో అయినా,1882 లో వెలుగులోకి వచ్చింది.ఈ గీతానికి సంగీతం సమకూర్చి రవీంద్రనాథ్ ఠాగూర్ మొదటిసారి 1896లో పాడి వినిపించారు.ఈ గీతం భారత స్వాతంత్ర ఉద్యమంలో ముఖ్యమైన నినాదంగా మారి దేశ ప్రజలను ఊర్రుతలూ గించిందింది అన్నారు. అనంతరం హాస్టల్ లోపల, పరిసరాలన్నీ విద్యార్థులు, గ్రామస్తులతో కలసి పరిశీలించారు. హాస్టల్ అంతా పరిశుభ్రంగా ఉండటం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.హాస్టల్ ప్రతిరోజు శుభ్రంగా పెట్టుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను అందరికి అర్థం అయ్యే సులభ శైలిలో వివరించి చెప్పారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి తో పాటు,విద్యార్థులు,వర్కర్ నరేష్,గ్రామస్తులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయంలో "వందేమాతరం" సామూహిక గీతాలాపన




**మహబూబ్ నగర్ నవంబర్ 07 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** "వందే మాతరం" జాతీయ గీతాన్ని మహాకవి శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) లో వందేమాతరం గీతాన్ని సామూహికంగా ఆలపించారు. కలెక్టర్ విజయేందిర బోయి ఆధ్వర్యంలో అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది స్వచ్ఛందంగా పాల్గొని దేశభక్తి భావాన్ని చాటారు. వందేమాతరం గేయం ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని పెంపొందిస్తుందని, దేశ చరిత్రలో ఈ గేయం విశేష ప్రాధాన్యత కలిగి ఉందన్నారు. సామూహిక గీతాలాపనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, కలెక్టరేట్ ఏ ఓ సువర్ణ రాజ్, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వివాహ వేడుకలలో పాల్గొన్న రావుల రవీంద్రనాథ్ రెడ్డి



**అడ్డాకుల. నవంబర్ 07 ( ప్రజా జ్యోతి)** అడ్డాకులహౌ మండల కేంద్రానికి చెందిన భారతీయ జనతా పార్టీహౌమాజీ జనరల్ సెక్రెటరీ సల్ల అరుణ్ సోదరుడు శ్రీహరి వివాహ వేడుకలలో శుక్రవారం అలంపూర్ మాజీ శాసనసభ్యులు రావుల రవీంద్రనాథ్ రెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిజెపిహౌమాజీ జిల్లా అధికార ప్రతినిధి కందూర్ రమేష్, బొక్కలపల్లి సురేందర్ రెడ్డి, రాచాల పిల్లి సూర్యనారాయణ, కాటవరం శంకర్, కాటవరం రాఘవేందర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బలిదుపల్లిలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**అడ్డాకుల. నవంబర్ 07. ( ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని బలీదుపల్లి గ్రామంలోహౌకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని గ్రామ మహిళా అధ్యక్షురాలు మంగరాయి భార్గవి, శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోహౌ ఏపీఎం మహేష్,హౌ సీసీ యాదగిరి, పంచాయితీ కార్యదర్శి కళ్యాణి, వివోఏహౌశ్రీధర్ యాదవ్ , ప్రవీణ్ కుమార్ రెడ్డి, సంధ్య, కోట్ల కరుణాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సూరి, కేషవర్ధన్ రెడ్డి, కరుణాకర్, గోవిందు, శివాచారి, రైతులు పాల్గొన్నారు.

# రైతు సేవా సహకార సంఘం పరిధిలో వడ్ల కొనుగోలు కేంద్రాల ప్రారంభం

**హసన్ పర్తి,నవంబర్-7 (ప్రజాజ్యోతి) :** హసన్‌పర్తి మండలం మల్లారెడ్డిపల్లి రైతు సేవా సహకార సంఘం పరిధిలోని సిద్దాపురం, మల్లారెడ్డిపల్లి గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ఈరోజు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కెట్ వైస్ చైర్మన్ శ్రీ తంగళ్ళపల్లి తిరుపతి, మండల పార్టీ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాక్స్ చైర్మన్ జక్కు రమేష్ గౌడ్, పాలకవర్గ సభ్యులు కేతపాక ఎల్లేష్, ఏ.రుగొండ శ్రీనివాస్, బాల్నే రామనాథం, బొక్క నర్సయ్య తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా వ్యవసాయ విస్తరణ అధికారి అనూష, సిద్దాపురం అర్వపల్లి పార్టీ అధ్యక్షుడు బైరగాని మొగిలి, బొక్క చిరంజీవి, మాజీ ఎంపీపీ కేతపాక సునీత, సిద్దాపురం మాజీ సర్పంచ్



జనగం కిరణ్‌కుమార్, అర్వపల్లి మాజీ సర్పంచ్ తగరం జెన్నయ్య, పిట్ట భవాని మొదలైన వారు హాజరయ్యారు. కార్యక్రమంలో చైర్మన్ రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. రైతులు ధాన్యం కోత సమయంలో ధాన్యంలో తేమ శాతం పదిహేడు నుండి పద్దెనిమిది వరకు ఉంచాలని సూచించారు. వడ్లు కొనుగోలు కేంద్రానికి వచ్చినప్పుడు రైతులు ముందుగా పట్టా పుస్తకం, ఆధార్, బ్యాంకు ఖాతా వివరాలను సమర్పించి టోకు చీటి తీసుకోవాలని తెలిపారు. అనంతరం సంచులు ఇచ్చి, కొలతలు వేసి మిల్లులకు తరలింపు జరుగుతుందని వివరించారు. రైతులకు ఎటువంటి సమస్య వచ్చినా నేరుగా తనను సంప్రదించవచ్చని, రైతుల కోసం తాను ఇరవై నాలుగు గంటలు అందుబాటులో ఉంటానని రమేష్ గౌడ్ చెప్పారు.స్థానిక సిద్దాపురం, అర్వపల్లి, ఎచ్‌సిఎన్ తండా గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నిత్యం పార్టీలు మార్చే మీరు సిరికొండను విమర్శించడం సిగ్గుచేటు

**బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు గుర్రం రవీందర్**



**శాయంపేట నవంబర్ 7 ప్రజాజ్యోతి :** నిత్యం పార్టీలు మార్చే కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదన్ చారిని విమర్శించడం సిగ్గుచేటని బిఆర్ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు గుర్రం రవీందర్ అన్నారు. శుక్రవారం ఆయన బిఆర్ఎస్ కార్యకర్తలతో కలసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం రెండునర ఏళ్ళలో ఆరు గ్యారంటీల పేర్లతో శుద్ధ అబద్దాలు శూన్య హస్తలు ప్రజల ఓట్ల తో గెలిచి రైతులను మభ్యపెట్టి ఇచ్చిన హామీలు అమలు చేయక రైతాంగాన్ని నిట్టనిలువగ దోపిడి చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. 700 మంది రైతుల ఆత్మ హత్యలకు కారణం కాంగ్రెస్ పార్టీ,400 మంది ఆటో కార్మికుల ఆత్మహత్యలకు కారణం కాంగ్రెస్ పార్టీ గురుకుల విద్యార్థుల మరణాలకు కారణం కాంగ్రెస్ పార్టీ అన్నారు. మొంత తూపాను వల్ల వేలది ఎకరాలలో వరిధాన్యం పత్తి మిర్చి పంటలకు జరిగిన నష్టాన్ని చూసి చలించి పరామర్శించేందుకు వచ్చిన సిరికొండ మధుసూదనచారిని విమర్శించడం సరికాదన్నారు. ప్రతిపక్ష నేత ఆకాల వర్షానికి పంట నష్టాపోయిన రైతుల వ్యవసాయ వరిపోలాలను ఇప్పటివరకు ఏ నాయకుడు మరియు అధికారులు పర్యావేక్షించిన దాకలలు లేవు పంట నష్టాన్ని క్షేత్రస్థాయిలో అధికారులు తిరిగి నష్టపోయిన రైతాంగాన్ని అదుకోని ఏకరానికి 25000ల నష్ట పరిహారం ఇవ్వలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కానీ భూపాలపల్లిని జిల్లా స్థాయికి తీసుకవచ్చి 3000ల కోట్లతో అభివృద్ధి చేసిన ఘనత మధుసూదనచారికి దక్కుతుందన్నారు. కాంగ్రెస్ నాయకులకు దమ్ముంటే చిల్లర మల్లర మాటలు మానుకొని ఎవరి హయాంలో అభివృద్ధి జరిగిందో చర్చకు సిద్దాపడాలి అన్నారు. కాంగ్రెస్ పార్టీలో గతంలో పోటిచేసిన నాయకులు డిపాజిట్ రాని వారు కుడా ఉన్నారు. అది మరిచి స్థానాల గురించి మాట్లడాటం వారి విజ్ఞతకే వదిలేస్తున్నం అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఇదే చివరి స్థానం కాంగ్రెస్ పార్టీ లో వర్గపోరు ఉన్నద కూర్చీపోరు ఉన్నద ఇటివల మంత్రి బిడ్డ చేసిన వ్యాక్యలే నిదర్శనం అది ప్రజలు గమనిస్తున్నారు అన్నారు. వర్గాపోరు అంటనే కాంగ్రెస్ కు పుట్టినీళ్ళు గళ్ళీ నాయకులు వర్గా పోరు గురించి మాట్లాడటం దయ్యాలు వేదాలు మళ్ళించినట్టుంది అన్నారు.ఇకనైనా కాంగ్రెస్ నాయకులు కళ్ళు తెరిచి నోరు అదుపులో పెట్టుకోని స్థాయిని మించిన మాటలు మాట్లడటం మానుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో పల్లెబోయిన సారయ్య. మార్క సుదర్శన్. గజ్జి శంకర్ యువనాయకులు కొత్తగట్టు సాయిక్రిష్ణ అరికిళ్ల విజయ్ బూర విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# శాయంపేట మండలాన్ని నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలి

**పలు సంఘాలు డిమాండ్**

**శాయంపేట నవంబర్ 7 ప్రజాజ్యోతి :** శాయంపేట మండలంను నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని బహుజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బిఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మారపల్లి క్రాంతికుమార్ మాట్లాడుతూ శాయంపేట మండలం ను నియోజకవర్గంగా 1978 లో ఏర్పాటు చేయడం జరిగిందని దాదాపుగా 30 సంవత్సరాలుగా వివిధ పార్టీల నాయకులు ఎమ్మెల్యేలుగా కొనసాగారని తెలిపారు. శాయంపేట మండలం నియోజక వర్గం గా ఉన్న సమయం లో సుమారుగా 120 గ్రామాలతో వివిధ మండలాల నియోజకవర్గాల గ్రామాలను కలుపుకొని ఉండేదని అన్నారు. శాయంపేట మండల%ళి% చరిత్ర కలిగిన ప్రాంతం అని చరిత్రలో ప్రత్యేక స్థానం ఉందని అన్నారు. శాయంపేట మండలం నియోజకవర్గంగా ఉన్నప్పుడు అభివృద్ధికి దగ్గరవుతున్న క్రమంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం డిలిమిటేషన్ లో భాగంగా శాయంపేట మండలాన్ని నియోజకవర్గం ను తొలగించి, భూపాలపల్లి మండలంను కొత్త నియోజకవర్గంగా చేసి శాయంపేట మండలాన్ని అందులో కలిపారని వాపోయారు. అప్పటి రాజకీయ నాయకుల కుట్రలో భాగంగా ఈ సమస్య వచ్చిందని తెలిపారు. నియోజకవర్గం శాయంపేట నుండి దూరం అవ్వడం మూలంగా అభివృద్ధికి లేక దయనీయ పరిస్థితిలో ఉందని వాపోయారు. కేంద్ర ప్రభుత్వం 2026 సంవత్సరంలో నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ చేసే ఆలోచనలో ఉన్నందున తప్పకుండా శాయంపేట మండలాన్ని నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల శాయంపేట మండలంలోని వివిధ రకాల పార్టీల నాయకులను ప్రజాసంఘాలను విద్యార్థి సంఘాలను సబ్బండ వర్గాలను ఏకం చేసుకుని ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు అరకిల్ల దేవయ్య, బహుజన



సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్, హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు మారపల్లి విజయ్ కుమార్, మండల అధ్యక్షులు మారపల్లి సుధాకర్ వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఊపిరి తీసుకునే కొత్త జీవితం

- లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ ద్వారా ఆశాకిరణం
- డా.చెతన్ రావు వడ్డెపల్లి, కన్సల్టెంట్ ట్రాన్స్‌ప్లాంట్ పల్మనాలజిస్ట్, యశోద ఆసుపత్రులు, హైటెక్ సిటీ

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 7, (ప్రజాజ్యోతి) :** మందులతో నియంత్రించలేని తీవ్రమైన ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడుతున్న రోగులకు లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ జీవం తిరిగి ఇచ్చే వైద్య అద్భుతంగా నిలుస్తోంది. ఇందులో దెబ్బతిన్న ఊపిరితిత్తులను బ్రెయిన్‌డెడ్ దాతల ఆరోగ్యకరమైన ఊపిరితిత్తులతో మార్చి రోగులు మళ్లీ స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకునే స్థితికి చేరుకుంటారు.ఇటీవలి సంవత్సరాల్లో భారత్‌లో ఈ రంగం గణనీయమైన పురోగతి సాధించింది. హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రులు దేశంలోనే ప్రముఖ లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ కేంద్రంగా గుర్తింపు పొందాయి. ఇక్కడ పల్మనరీ ఫైబ్రోసిస్, %ఫ్ంంఆఈ%, బ్రాంకీక్టాసిస్, పోస్ట్-కోవిడ్ లంగ్ డ్యామేజ్ వంటి సంక్లిష్ట వ్యాధులకు అనేక విజయవంతమైన ట్రాన్స్‌ప్లాంట్లు నిర్వహించబడ్డాయి. ప్రత్యేక ఘట్టంగా, యశోద ఆసుపత్రులు భారతదేశంలో తొలిసారిగా పారాక్వాట్ వల్ల జరిగిన ఊపిరితిత్తుల ఫైబ్రోసిస్ కేసులో విజయవంతమైన లంగ్




ట్రాన్స్‌ప్లాంట్ చేశారు. మరో చారిత్రాత్మక విజయంగా, 12 ఏళ్ల వయసుగల బాలుడు పారాక్వాట్ కారణంగా ఊపిరితిత్తుల నష్టం పొందిన అనంతరం ప్రపంచంలోనే అత్యంత పిన్న వయస్కుడిగా విజయవంతంగా లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ పొందాడు. ఈ విజయాలు యశోద ఆసుపత్రి ఆధునిక వైద్య సదుపాయాలు, నిపుణులైన ట్రాన్స్‌ప్లాంట్ శస్త్రచికిత్స నిపుణులు, పల్మనాలజిస్టులు, మరియు మల్టీడిసిప్లినరీ బృందం సమన్వయానికి నిదర్శనంగా నిలిచాయి. డా. చెతన్ రావు వడ్డెపల్లి మాట్లాడుతూ, "ట్రాన్స్‌ప్లాంట్ తర్వాత సంరక్షణ అత్యంత కీలకం. ఇన్ఫెక్షన్ నియంత్రణ, క్రమం తప్పని ఫాలోఅప్‌లు, పునరావాసం మరియు మానసిక ప్రోత్సాహం రోగుల దీర్ఘకాల ఆరోగ్యానికి మూలాధారం" అని తెలిపారు. చాలా మంది రోగులు ఇప్పుడు సాధారణ జీవితానికి తిరిగి వచ్చి విద్య, ఉద్యోగం, కుటుంబ జీవితాన్ని ఆనందంగా కొనసాగిస్తున్నారని అన్నారు. అవయవదానం ప్రాధాన్యాన్ని ప్రస్తావిస్తూ ఆయన, "ఒక్క దాత ఎనిమిది ప్రాణాలను కాపాడగలడు. ప్రతి ఒక్కరూ అవయవదానం చేయాలనే సంకల్పం తీసుకుంటే మరెంతోమందికి కొత్త జీవితం లభిస్తుంది" అని పేర్కొన్నారు.లంగ్ ట్రాన్స్‌ప్లాంట్ కేవలం శస్త్రచికిత్స మాత్రమే కాదు ః అది ఆశ, కరుణ, మానవతా భావాలకు ప్రతీకగా నిలుస్తోందని డా. చెతన్ రావు అన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో వందేమాతరం గీతాలాపన కార్యక్రమం

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 7 (ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో వందేమాతరం గీతాలాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బంకిమ్‌చంద్ర చటర్జీ రచించిన వందేమాతరం గేయానికి నేటితో 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ నరేష్ కుమార్‌తో హాజరైన పోలీస్ అధికారులు మరియు సిబ్బంది అందరూ సామూహికంగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పి మాట్లాడుతూ భారతదేశ



స్వాతంత్ర్య సమరంలో వందేమాతరం గేయం అనేకమందిలో స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని నింపిందని పేర్కొన్నారు. ఈ గేయం దేశభక్తి, ఐక్యత, త్యాగం వంటి విలువలను ప్రతిబింబిస్తుందనీ ఆయన అన్నారు.ప్రతి భారతీయుడు వందేమాతరం గేయాన్ని గర్వంగా ఆలపించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ అడ్మిన్ రత్నం, ఆర్ఐ పూర్ణచందర్,ఆర్ఎస్ఐలు, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విజయవంతంగా న్యూరో వాస్క్యులర్ శస్త్రచికిత్స

**మెడికవర్ హాస్పిటల్ వరంగల్ లో మొదటిసారి అరుదైన శస్త్ర చికిత్స చేసిన వైద్యులు**





**వరంగల్ సిటీ, నవంబర్ 07(ప్రజాజ్యోతి) :** మెడికవర్ హాస్పిటల్ వరంగల్ వైద్య బృందం మరోసారి అత్యాధునిక న్యూరో సర్జరీలో గొప్ప విజయాన్ని సాధించింది. 52 ఏళ్ల మహిళ వరలక్ష్మి కి ఎడమ ముందు మెదడు ధమనిలో ఏర్పడిన పగిలిన అన్యూరిజం కారణంగా వచ్చిన సబ్-అరక్‌నాయిడ్ హీమరేజ్‌తో అత్యవసర పరిస్థితిలో అక్టోబర్ 12న ఆసుపత్రికి తీసుకువచ్చారు. రోగి పరిస్థితిని అత్యవసరంగా పరిశీలించిన న్యూరో సర్జరీ విభాగం, డా.టి. సంజయ్, కన్సల్టెంట్ న్యూరో సర్జన్ నేతృత్వంలో అక్టోబర్ 13న క్రానియోటమీతో అన్యూరిజం క్లిప్పింగ్ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించింది. ఈ శస్త్రచికిత్సలో డా. సంజయ్ తో పాటు డా. యూనీస్, డా. కిషోర్, అనస్థీషియా నిపుణుడు డా. వాసు ప్రకాష్, క్రిటికల్ కేర్ ఇన్‌చార్జ్ డా. లక్ష్మీ దీపక్ పనిచేశారు. శస్త్రచికిత్స అనంతరం రోగి పూర్తిగా కోలుకుని, ఎటువంటి న్యూరోలాజికల్ లోపాలు లేకుండా సాధారణ ఆహారం తీసుకుంటూ పూర్తిస్థాయి కదలికలతో అక్టోబర్25న డిశ్చార్జ్ అయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం మెడికవర్ హాస్పిటల్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో డా. టి. సంజయ్ మాట్లాడుతూ ప్రపంచ జనాభాలో సుమారు 3.5 శాతం మందిలో మస్తిష్క అన్యూరిజంలు కనిపిస్తాయి. అందులో కేవలం 1శాతం మాత్రమే లో సమస్యలు ఏర్పడుతాయి. ఇవి చాలా అరుదైన మరియు అత్యంత ప్రమాదకరమైన కేసులు. సమయానికి గుర్తించడం మరియు వెంటనే శస్త్రచికిత్స చేయడం ప్రాణాపాయ పునరావృత రక్తస్రావాన్ని నివారించడంలో కీలకం అని తెలిపారు. మెడికవర్ హాస్పిటల్ వరంగల్ సెంటర్ హెడ్ శ్రీమతి నమ్రత మాట్లాడుతూ ఇలాంటి అత్యంత క్లిష్ట న్యూరో సర్జరీలను విజయవంతంగా నిర్వహించడం మా వైద్య బృందం నైపుణ్యానికి నిదర్శనం. వరంగల్ మరియు పరిసర ప్రాంత ప్రజలకు ప్రపంచస్థాయి న్యూరోసర్జరీ మరియు క్రిటికల్ కేర్ సేవలు అందించడానికి మేం కట్టుబడి ఉన్నాం అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆసుపత్రి వివిధ విభాగాల వైద్యులు, పేషంట్ కుటుంబీకులు పాల్గొన్నారు.

# దేశభక్తి స్ఫూర్తిని జ్వలింపజేసిన 'వందే మాతరం'



**హసన్ పర్తి,నవంబర్-7(ప్రజాజ్యోతి) :** హసన్ పర్తి మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయ ప్రాంగణంలో "వందే మాతరం" గేయ ఆలాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్వో చల్ల ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో డిప్యూటీ ఎమ్మార్వో ఎం.డి. రహీమ్, ఆర్ఐ లు ఫాజిల్, రాజేంద్ర ప్రసాద్, జీపీవో విష్ణుమూర్తి, మహేందర్, నరేందర్ రాజు, ప్రవీణ్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.కార్యక్రమంలో అందరూ కలిసి వందే మాతరం గేయాన్ని సామూహికంగా ఆలపిస్తూ దేశభక్తి నినాదాలతో కార్యాలయ ప్రాంగణం ప్రతిధ్వనించింది. అనంతరం ఎమ్మార్వో చల్ల ప్రసాద్ మాట్లాడుతూ ః "వందే మాతరం గేయం దేశ స్వాతంత్ర్య పోరాటంలో ప్రజల హృదయాల్లో నిత్యజ్యోతి రగిలించిన గేయం. భారతీయుల హృదయాల్లో ఈ గేయం ఆత్మగౌరవం, దేశప్రేమకు ప్రతీకగా నిలిచింది. నేటి యువతరం ఈ గేయంలోని భావాన్ని అర్థం చేసుకొని జీవనంలో అమలు చేసుకోవాలి," అని అన్నారు. డిప్యూటీ ఎమ్మార్వో ఎం.డి. రహీమ్ మాట్లాడుతూ, "దేశం పట్ల ప్రేమ, ఐక్యత, సేవాభావం ప్రతి పౌరుడిలో ఉండాలి. ఈ గేయం మన సంస్కృతి, మన ఆత్మగౌరవానికి ప్రతిబింబం" అని పేర్కొన్నారు.ఆర్ఐ లు ఫాజిల్, రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, "ఇలాంటి దేశభక్తి కార్యక్రమాలు ప్రభుత్వ ఉద్యోగుల్లో సేవాభావాన్ని మరింత పెంపొందిస్తాయి" అని తెలిపారు. జీపీవో విష్ణుమూర్తి, మహేందర్, నరేందర్ రాజు, ప్రవీణ్ తదితరులు కూడా దేశభక్తి గీతాలను ఆలపించి కార్యక్రమాన్ని మరింత విశిష్టంగా మార్చారు.

# కలెక్టరేట్‌లో వందేమాతరం గీతాలాపన

**- వందేమాతరం గీతాన్ని ఆలపించిన కలెక్టర్ స్నేహ శబరీష్**





**హనుమకొండ 07 నవంబర్ (ప్రజాజ్యోతి) :** బంకించంద్ర ఛటర్జీ దేశభక్తి గీతం వందేమాతరం రచించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో శుక్రవారం వందేమాతరం గీతాలాపన చేశారు. కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేత, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని దేశభక్తి గీతం వందేమాతరం గీతాన్ని ఆలపించారు. దేశ స్వాతం త్రోద్యమం లో దేశవాసులందరికీ స్ఫూర్తిని నింపిన బంకించంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం గీతం శుక్రవారంతో 150 ఏళ్లు పూర్తిచేసుకుంది. కేంద్ర ప్రభుత్వం వందేమాతరం 150ఏళ్ల ఉత్సవాన్ని నిర్వహించాలని నిర్ణయించడంతో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో వందేమాతరం గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొని వందేమాతరం గేయాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మేన శ్రీను, సిపిఓ సత్యనారాయణరెడ్డి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి మహమ్మద్ గౌస్ హైదర్, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జోగంపల్లి గ్రామంలో పశువైద్య శిబిరం



**శాయంపేట, నవంబర్ 7 ప్రజాజ్యోతి :** మండలంలోని జోగంపల్లి గ్రామంలో పాఠశాల ఆవరణలో గ్రామంలోని పశువులకు స్థానిక పశువైద్యాధికారి సునిల్ మరియు ప్రజ్వాల్ సంస్థ సంయుక్తంగా గ్రామంలోని 105 తెల్లజాతి పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. ఈ సందర్భంగా ప్రజ్వాల్ సంస్థ ప్రతినిధి అనిఫా మాట్లాడుతూ మూగజీవాలు వాటి బాధలను చెప్పలేవని ముందు జాగర్తగా రైతులు నివారణకు టీకాలు వేయించి ఆర్థికంగా నష్టపోకుండా జాగర్త పడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది రమేష్ బాబు, రవి, సదానందం, రైతులు ఏదుల ఆగయ్య, గంగయ్య, లక్కం రవీందర్, గోరంటల ఓదెలు, కత్మండి శంకరయ్య, ఈజీగిరి రవి, గోరంటల సాంబయ్య, పల్లెబోయిన రఘు, కౌటం ప్రభాకర్, మారబోయిన మల్లయ్య, చెక్క కొమురయ్య, నవయుగ సొసైటీ డైరెక్టర్ లక్కం మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో వందేమాతరం

**పరకాల, నవంబర్ 07,(ప్రజాజ్యోతి) :** దేశ స్వాతంత్రోద్యమంలో దేశవాసులందరికీ స్ఫూర్తిని నింపిన బంకించంద్ర ఛటర్జీ రచించిన వందే మాతరం గీతం శుక్రవారంతో 150 ఏళ్లు పూర్తి చేసుకుంది. కేంద్ర ప్రభుత్వం వందేమాతరం 150ఏళ్ల ఉత్సవాన్ని నిర్వహించాలని నిర్ణయించడంతో పరకాల మున్సిపల్ కార్యాలయంలో



మున్సిపల్ కమిషనర్ సుష్మ తో పాటు మున్సిపాలిటీ సిబ్బంది వందేమాతరం గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సామూహికంగా వందే మాతరం గీతాలాపన

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**





**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 7 (ప్రజాజ్యోతి) :** దేశభక్తిని మరింతగా పెంపొందించే కార్యక్రమంగా వందే మాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సామూహిక వందేమాతర గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ప్రజలలో దేశభక్తి భావాన్ని పెంపొందించడానికి, భారత చరిత్రలో వందే మాతరం గీతానికి ఉన్న విశిష్ట స్థానాన్ని తెలియజేయడానికి ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన వివరించారు. వందేమాతర గీతం భారత స్వాతంత్ర్య పోరాటంలో ప్రజల్లో దేశభక్తి భావాన్ని రగిలించిన గీతమని, స్వాతంత్ర్య సమరయోధులందరిలో ఉత్సాహానికి, శక్తికి ప్రతీకగా నిలిచిందని ఆయన గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి

**- తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చిలువేరు అన్నమయ్య**

**ఏటూరు నాగారం నవంబర్ 07 ప్రజాజ్యోతి :** నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలినీ టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు అన్నమయ్య అన్నారు. మండలంలోని కొండాయి గ్రామపంచాయతీ పరిధిలో ఎస్సి కాలని నీ శుక్రవారం టిడిపి పార్టీ



ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు అన్నమయ్య మాట్లాడుతూ సుమారుగా గత ఆరు ఏడు నెలల నుంచి వర్షాల ప్రభావం విపరీతంగా ఉండటం వలన కొండాయి గ్రామంలో ఎస్సీ కుటుంబానికి చెందిన అంబాల శంకరయ్య ,బతుకమ్మ ఇల్లు కూలడం జరిగింది వారికి సుమారుగా 5 లక్షల వరకు నష్టపరిహారం జరిగింది వారు నిరుపేద కుటుంబానికి చెందినవారు ప్రాణ నష్టం నుంచి బయటపడ్డారు వారి కనీసం తినడానికి తిండి లేని పరిస్థితి కూడా ఉంది వారు ఎక్కడ ఉండాలో తెలియలేని పరిస్థితిలో ఉన్నారని వారు అన్నారు ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు.

# “వందేమాతరం” స్ఫూర్తిని భావి తరాలకు అందించే బాధ్యత మనదే

**తహసిల్దార్ దయానందం, ఎస్సై క్రాంతి కుమార్**

**తుంగతుర్తిలో ఘనంగా వందేమాతర గీతం ర్యాలీ**

**పాల్గొన్న వివిధ పాఠశాలల విద్యార్థులు అధికారులు**

**తుంగతుర్తి, నవంబర్ 7,(ప్రజా జ్యోతి):** మన దేశ స్వాతంత్ర్య పోరాటంలో కశ్మీరు నుంచి కన్యాకుమారి వరకూ రణ నినాదం లా నిలిచింది వందేమాతరం అని తుంగతుర్తి తహసిల్దార్ దయానందం, ఎస్సై క్రాంతి కుమార్ అన్నారు. “వందేమాతరం” రచించి నేటికి సరిగ్గా 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం తుంగతుర్తి మండల కేంద్రంలో వివిధ పాఠశాలల విద్యార్థులతో కలిసి అంబేద్కర్ విగ్రహం నుండి గాంధీ విగ్రహం వరకు త్రివర్ణ పతాకాలను చేత భూని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్, ఎస్సై మాట్లాడుతూ...శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ రాసిన ఈ గేయం యావత్ దేశాన్ని ఉద్యమ స్ఫూర్తితో నడిపించిందన్నారు. స్వాతంత్ర సమర యోధులకు మనో బలాన్ని ఇచ్చిందన్నారు. బ్రిటిషర్లను వందేమాతరం అనే మాటే భయ పెట్టిందనీ, భారతీయుల నోట మంత్రంలా మారిన వందేమాతరాన్ని పలికితే జైళ్ల పాల్జేశారనీ నాటి రోజులను విద్యార్థులకు గుర్తు చేశారు. ఈ రోజుకీ వందేమాతరం



ఆలపించినా, విన్నా నరనరాన దేశభక్తి నిండడంతోపాటు ఒళ్ళు పులకరిస్తుందన్నారు. శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ మన జాతికి అందించిన ఆ గేయంలో ఉన్న శక్తి అది అని పేర్కొన్నారు. పోరాట స్ఫూర్తిని నింపిన వందేమాతరం గురించి భావి తరాలకు ఘనంగా తెలియజేయవలసిన అవసరం ఉందని,ఈ గేయం శుక్రవారం నాటికి 150 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా యావత్ భారత దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.వందేమాతరం స్ఫూర్తిని భావి తరాలకు అందించే బాధ్యత మనందరిదనీ, తెలియజేస్తూ విద్యార్థులతో కలిసి వందేమాతరం ఆలపించారు. ఈ ర్యాలీలో మహబూబాబాద్ జిల్లా చిల్డ్రన్స్ వెల్ఫేర్ కమిషనర్ గట్టు నాగమణి, ఏపీవో అశోక్ కుమార్, జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కొండగడుపుల యాకయ్య, అంబటి రమేష్,వివిధ శాఖల అధికారులు ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## వందేమాతరం స్ఫూర్తిని భావితరాలకు అందించే బాధ్యత మనదే

**గుండాల ఎస్సై తేజం రెడ్డి**

**వందేమాతరం గీతాలాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై**

**గుండాల, నవంబర్ 07(ప్రజా జ్యోతి):**



గుండాల మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన వందేమాతర గీతం ఆలాపన కార్యక్రమంలో గుండాల ఎస్సై తేజం రెడ్డితో పాటు పలు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై తేజం రెడ్డి మాట్లాడుతూ “వందేమాతరం” రచించి నేటికి సరిగ్గా 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో శుక్రవారం గుండాల మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులతో కలిసి త్రివర్ణ పతాకాన్ని చేతబట్టి ర్యాలీ నిర్వహించారు. యువత నాయకులు దేశభక్తిని పెంపొందించుకోవాలని దేశ రక్షణ కోసం ముందుకు సాగాలని ఎస్సై తేజం రెడ్డి పిలుపునిచ్చారు. నాటి నుండి మాతృదేవోభవ అంటూ అమ్మలోని గొప్పతనాన్ని యావత్ ప్రపంచానికి తెలియజేసిన సంస్కృతి మనది. ఆటలోనైనా.. అంతరిక్ష ప్రయోగాలలోనైనా ఏ రంగంలోనైన అంతర్జాతీయ స్థాయిలో మన దేశం గెలిచినప్పుడు ప్రతీ భారతీయుడి హృదయ విజయ గీతం వందేమాతరం అవుతుంది. అపరిమిత ఆనందంతో మనసంతా ఉప్పొంగిపోతుంది. ఎన్నో తరాలు మారాయి. ఎన్నో తత్వాలు ఆవిర్భవించాయి. కాలం గుండెలో 15 దశాబ్దాలు గడిచిపోయాయి. అయినప్పటికీ... నేటికీ.. వందేమాతరం మన జాతి ఐక్యతా నినాదం అని ఎస్సై తేజం రెడ్డి అన్నారు. శ్రీ బంకిన్ చంద్రు చటర్జీ రాసిన ఈ గేయము యావత్



దేశాన్ని ఉద్యమస్ఫూర్తితో నడిపించింది అన్నారు స్వతంత్ర సమరయోధులకు మనో బలాన్ని ఇచ్చిందన్నారు బ్రిటిషులను వందేమాతరం అనే మాటే భయ పెట్టిందని భారతీయులు నోట మంత్రంలా మారిన వందేమాతరం అని పలికితే జైల్లో వేసే వారిని నాటి రోజులను విద్యార్థులకు గుర్తు చేశారు. వందేమాతరం స్ఫూర్తిని భావితరాలకు అందించే బాధ్యత మనందరిదని తెలియజేస్తూ విద్యార్థులతో కలిసి వందేమాతరం అలపించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు వివిధ శాఖల అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వందేమాతర గీతానికి 150 ఏళ్లు

**రామన్నపేట నవంబర్ 7 ప్రజా జ్యోతి** వందేమాతరం గీతానికి 150 ఏళ్ల



వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో అధికారులు, ఆఫీసర్లు, ఉపాధ్యాయులు ఈ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ లాల్ బహుదూర్,సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్ వెంకటేశ్వర్లు, సబ్ ఇన్స్పెక్టర్ డి నాగరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, ప్రైవేటు సంస్థలు, ఇళ్లలో ఉదయం 10 గంటలకు సమగ్రంగా వందేమాతరం గీతం ఆలపించాలని



పిలుపునిచ్చింది.వందేమాతరం గీతం స్వాతంత్ర్య ఉద్యమంలో ముఖ్య పాత్ర పోషించింది. ఆదర్శమైన ఈ గీతం దేశభక్తి, ఐక్యత, త్యాగాన్ని ప్రోత్సహిస్తుందని ఈ సందర్భంగా వారు తెలిపారు. అనంతరం రామన్నపేటగ్ సుభాష్ సెంటర్లో వందేమాతరం జాతీయ గీతాన్ని పాడారు.

## వందేమాతరం స్ఫూర్తిని భావితరాలకు అందించే బాధ్యత మనదే

**నార్కట్ పల్లి, నవంబర్ 7 ( ప్రజా జ్యోతి):** భారత స్వాతంత్ర ఉద్యమంలో వందేమాతర గేయానిధి ప్రత్యేక స్థానమని జనగణమన ఉత్సవ సమితి అధ్యక్షుడు కన్నెబోయిన నర్సింహ పేర్కొన్నారు. బంకించంద్ర చటర్జీ వందేమాతర గేయాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు నిర్వహించిన వందేమాతర గేయాలపన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని నల్గొండ చౌరస్తాలో జనగణమన ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించి. వందేమాతర గేయాలపన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నరసింహ మాట్లాడుతూ.. బ్రిటిష్ పాలకుల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేసిన నాటి ఉద్యమకారులతోపాటు సామాన్య రైతు వరకు ప్రతి ఒక్కరు వందేమాతరం నినాదంతో ఐకమత్యాన్ని ప్రదర్శించి తమ స్వతంత్ర రాజ్యాధికార కాంక్షను నెరవేర్చుకున్నారని తెలిపారు. అనగదొక్కిన ప్రతిసారి వందేమాతరం నినాదంతో అంచలంచెలుగా ఉద్యమానికి ఊపిరిలూది తమలోని అగ్నిజ్వాలను రగిల్చి ఆంగ్లేయులను సప్త సముద్రాలు దాటించిన ఘనత నాటి ఉద్యమకారులదని వారి ఐక్యత, విరోచిత పోరాటం, త్యాగం వల్లనే నేడు మన పౌరులందరూ స్వేచ్ఛాయుత వాతావరణాన్ని ఆస్వాదిస్తూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య టెక్నో స్కూల్, మహాత్మా ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులతో పాటు మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య, పంచాయతీ కార్యదర్శి సుభాన్, బిజెపి మండల అధ్యక్షుడు మేడబోయిన శ్రీనివాస్, జనగణమన ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి నోముల నాగరాజు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జేరిపోతుల భరత్, వివిధ రాజకీయ పార్టీ ల నాయకులు నడింపల్లి శ్రవణ్ కుమార్, బిల్లా కంటి శ్రీకాంత్, పల్లెర్ల నాగరాజు, పాల్వాయి భాస్కర్ రావు, బండారు రమేష్, గణేష్, శ్రీను, శివ, బిక్షం తదితరులు పాల్గొన్నారు.



## ఇదే నా ఇల్లు.. నాకు లేదా ఇందిరమ్మ ఇల్లు?

**గుండాల నవంబర్ 07 (ప్రజా జ్యోతి):** గుండాల మండలంలోని మాసాన్ పల్లి గ్రామానికి చెందిన నిరుపేద



కుటుంబానికి ఆలకుంట్ల స్వామి పెంకుటిల్లు గత మూడు సంవత్సరాల క్రితం కురిసిన వర్షాలకు ధ్వంసం కావడంతో కన్నీరుమున్నీరయ్యారు నా కుటుంబము నివసించడానికి ఇల్లు లేదు స్థానిక ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య స్పందించి వెంటనే రెండో విడతలు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మెల్యే కొడుకు పెళ్ళికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన డీసీసీ కార్యదర్శి ఎండీ మజహర్

**భువనగిరి,నవంబర్ 7(ప్రజాజ్యోతి):** హైదరాబాద్ హైటెక్స్ లో జరిగిన భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం,అనిల్ కుమార్,రెడ్డి కొడుకు శ్రీరామ్ రెడ్డి,రుచిత పెళ్ళి కి హాజరై




నూతన వధూవరులను ఆశీర్వదించిన యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన,కార్యదర్శి ఎండీ మజహర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే కుంభం,లాగానే పేద ప్రజలకు సహాయం చేసే మంచి సద్గుణం స్వభావం కలిగిన వారి కొడుకు శ్రీరామ్ రెడ్డి దంపతులు కలకాలం చల్లగా ఉండాలని, వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్లు పిల్ల పాపలతో సుఖ సంతోషాలతో సదా వర్ధిల్లాలని మనసారా దీవించారు.ఈ పెళ్లి వేడుకలో మజహర్ వెంట భువనగిరి జిల్లా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు శాస్త్రీయ నైపుణ్యాలు అలవర్చుకోవాలి

### మండల విద్యాధికారి భూక్య సైదా నాయక్

**హుజూర్ నగర్ నవంబర్ 07 (ప్రజా జ్యోతి):** విద్యార్థులు శాస్త్రీయ నైపుణ్యాలు అలవర్చుకోవాలనీ మండల విద్యాధికారి భూక్య సైదా నాయక్ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల



హుజూర్నగర్ నందు పాఠశాల స్థాయి చెకుముకి 2025 ప్రశ్న పత్రాన్ని మండల విద్యాధికారి భూక్య సైదానాయక్ మరియు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మహబూబ్ జాని సంయుక్తంగా విడుదల చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు శాస్త్రీయ జ్ఞానం పట్ల మరియు శాస్త్రీయ విలువల పట్ల అవగాహన పెంచుకోవాలని, సమాజంలో సమూల మార్పులకు రేపటి భవిష్యత్తుకు కారణం మీరే అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిరికొండ వెంకటయ్య, వేముల శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కలకుంట్ల సైదులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మిల్లర్లు రైతులను ఇబ్బంది పెట్టకండి

### రంగుమారిన దాన్యం కొనుగోలు చేసి అండగా ఉండాలి

**మిర్యాలగూడ, నవంబర్ 07,( ప్రజాజ్యోతి ):** అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన రైతులకు రైస్ మిల్లర్లు అండగా నిలబడి రంగు మారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని బీసీ యువజన




సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ కోరారు. శుక్రవారం పట్టణంలోని జ్యోతిబాపూలే బీసీ భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ అప్పులు చేసి ఆరుగాలం కష్టపడి పండించిన రైతులకు పంట చేతికొచ్చే టైంలో వర్షాల వలన పంట నేలరాలి నీటిపాలైన పరిస్థితులు ఉన్నాయన్నారు. నేల కొరిగిన ధాన్యం ను మిషన్లు కోయలేని బాధాకర పరిస్థితిలు నెలకొన్నాయన్నారు. అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మిల్లుకు తీసుకువచ్చిన ధాన్యాన్ని రకరకాల కొర్రీలు పెట్టడంతో రైతులు మరింత ఆవేదన చెందుతున్నారు అన్నారు. మిల్లర్లు తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు అండగా నిలబడాలని కోరారు లేనిపక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చేగొండి మురళి యాదవ్, పున్నా రాములు, ఈశ్వర చారి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ‘వందేమాతరం’ అంటూ.. సామూహిక గీతాలాపన

**మిర్యాలగూడ, నవంబర్ 07,( ప్రజాజ్యోతి ):** భారత స్వాతంత్ర్య సంగ్రమాన్ని ఉద్రూతలూగించిన వందే మాతరం గీతానికి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా






శుక్రవారం మిర్యాలగూడ డివిజన్ వ్యాప్తంగా పట్టణాలు పల్లెల్లో సామూహిక వందేమాతర గీతాన్ని ఆలపించారు. బంకించంద్ర చటర్జీ రాసిన వందేమాతర గీతం యావత్ భారతావని ఏకం చేయటం లో తోడ్పడింది. స్వాతంత్ర్య అనంతరం వందేమాతరాన్ని జాతీయగీతం గా ప్రకటించారు. నాటినుండి ప్రభుత్వ కార్యక్రమాలలో వందేమాతర గీతం ఆలాపించడం అనవైతిగా మారింది. 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంలో ఆ గీతానికి ఉన్న గొప్పతనాన్ని చాటెందుకు యావత్ భారతావని ఒకేసారి వందేమాతర గీతం ఆలపించాలంటూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపుమేరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ప్రైవేటు సంస్థలు ప్రజలు వందేమాతరం గీతాలాపన చేశారు.

## స్పార్క్ ఫెస్ట్ లో మైనారిటీ గురుకుల విద్యార్థుల ప్రతిభ

### రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేసిన ప్రిన్సిపల్ రెహానా

**హుజూర్ నగర్, నవంబర్ 07(ప్రజాజ్యోతి):** ఉమ్మడి నల్లగొండ జిల్లా మైనార్టీ గురుకులాల స్పార్క్ ఫెస్ట్ లో హుజూర్ నగర్ మైనారిటీ బాలికల గురుకుల విద్యార్థులు ప్రతిభ



చాటారని ప్రిన్సిపల్ రెహానా తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 13 మైనారిటీ గురుకుల పాఠశాల విద్యార్థులకు నవంబర్ ఆరవ తేదీన నిర్వహించిన ఈ స్పార్క్ ఫెస్ట్ లో, ఉర్దూలో వ్యాసరచన జూనియర్ విభాగంలో సయ్యద్ అంజుమ్,హ్యాండ్ బాల్ క్రీడలో నూక పంగు ఆకాంక్ష రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రెహానా మాట్లాడుతూ విద్యార్థులలో అంతర్గతంగా దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేందుకు నిర్వహించే,ఈ స్పార్క్ ఫెస్ట్ లో తమ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఉపాధ్యాయుల సమిష్టి కృషితో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.

## ఈ నెల 9న ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి వాలీబాల్ సెలక్షన్స్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 07(ప్రజాజ్యోతి):** ఈ నెల 9న జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి సీనియర్ మెన్ అండ్ ఉమెన్ వాలీబాల్ సెలక్షన్స్ నిర్వహించనున్నట్లు ఉమ్మడి నల్లగొండ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి ప్రకాష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.8వ



తెలంగాణ సీనియర్ అంతర్ జిల్లాల రాష్ట్ర స్థాయి వాలీబాల్ ఛాంపియన్షిప్ కొరకు ఈ ఎంపికలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు ఈనెల 9న ఉదయం 9 గంటలకు జనన ధ్రువీకరణ పత్రంతో సెలక్షన్స్ కు హాజరు కావాలని పేర్కొన్నారు.మరిన్ని వివరాలకు వాలీబాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గడ్డం వెంకటేశ్వర్లు సెల్ నెంబర్ 9494444870, సంయుక్త కార్యదర్శి మన్నెం సీతారాంరెడ్డి సెల్ నెంబర్ 9393044274 సంప్రదించవచ్చని తెలిపారు.

### కామారెడ్డి జిల్లా
## ఐడిఓసిలో వందేమాతరం గేయాలాపన





**కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 7. (ప్రజాజ్యోతి)** వందేమాతరం 150వ వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారత జాతీయ గీతం "వందేమాతరం" రచయిత బంకిం చంద్ర చటర్జీ ఈ కీర్తి గీతాన్ని రచించిన సందర్భంగా, భారత ప్రభుత్వం ఆ ఘట్టాన్ని దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు, జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఉదయం అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల్లో సామూహికంగా వందేమాతరం గేయాలాపన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం భాగంగా కామారెడ్డి జిల్లా ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీస్ కంప్లెక్స్ (ఐడిఓసి) ప్రాంగణంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మదన్ మోహన్, డిప్యూటీ కలెక్టర్ రవితేజ, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, ఉద్యోగులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొని వందేమాతరం గేయాన్ని సమూహంగా ఆలపించారు. ఈ సందర్భంగా అధికారులంతా దేశభక్తి, ఐక్యత, స్ఫూర్తిని ప్రతిబింబించే ఈ గేయం భారత స్వాతంత్ర్య సమరంలో పోషించిన విశిష్ట పాత్రను స్మరించుకున్నారు.

## పెండింగ్ ఫీజు బకాయిలు వచ్చేవరకు ఉద్యమిస్తాం

– విద్యారంగ సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం



**కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 7. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఐక్య విద్యార్థి సంఘాల కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు బకాయాలను విడుదల చేయాలని కోరుతూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. లక్షలాదిమంది విద్యార్థులకు సంబంధించిన ఫీజుబకాయలు చెల్లించకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులకు యాజమాన్యాలు విద్యార్థులు గురవుతున్నారని, రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారిగా కళాశాల యాజమాన్యాలు బంద్ ను నిర్వహిస్తున్నాయని, నేటితో నాలుగో రోజుకు చేరుకోవడం జరిగిందని ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పెండింగ్ లో ఉన్న పూర్తి బకాయాలను చెల్లించి న్యాయం చేయాలని అన్నారు. పెండింగ్ ఫీజు బకాయలు వచ్చేవరకు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరంతర ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వము విద్యారంగా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలం కావడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు,టీజేఎస్ జిల్లా అధ్యక్షులు కుంభాల లక్ష్మణ్ యాదవ్,బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు,బివిఎం రాష్ట్ర కార్యదర్శి విఠల్,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముధాం అరుణ్, బివిఎమ్ పట్టణ ఇన్చార్జి బుల్లెట్, ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు రాహుల్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

### కామారెడ్డి జిల్లా పోలీసులు "వందే మాతరం"
## 150వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ

– వందే మాతరం గీతం భారతీయుల హృదయాల్లో దేశభక్తి రగిలించిన ఉద్యమ నినాదం
– జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, నేతృత్వంలో సిబ్బందితో వందే మాతరం గీతం ఆలాపన





**కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 7. (ప్రజాజ్యోతి)** శుక్రవారం ఉదయం 10:00 గంటలకు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, నేతృత్వంలో "వందే మాతరం" జాతీయ గీతం 150వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లు, ఆఫీసుల సిబ్బంది అందరితో కలిసి ఘనంగా నిర్వహించబడ్డాయి.జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర, మాట్లాడుతూ: వందే మాతరం గీతం భారతీయుల హృదయాల్లో దేశభక్తిని రగిలించే ఉద్యమ నినాదం అయి,ఈ గీతం స్వాతంత్ర్య పోరాటానికి ప్రేరణగా నిలిచింది. భారత మాత పట్ల భక్తి, త్యాగం మరియు దేశాభిమానానికి ఇది ప్రతీక. ఈ వేడుకలు ప్రతి భారతీయునిలో దేశభక్తి, ఐక్యత మరియు జాతీయ గౌరవాన్ని మరింత బలపరుస్తాయి. జాతీయ గీతం పట్ల గౌరవభావాన్ని పెంపొందించడంలో, దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను నిర్వర్తించాలి అని జిల్లా ఎస్పి తెలిపారు.ఈ వేడుకలో జిల్లా ఇన్స్పెక్టర్లు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది మరియు డీపీఓ సిబ్బంది పాల్గొన్నారు.

## మండల సమాఖ్య పదాధికారుల శిక్షణ విజయవంతం



**గాంధారి నవంబర్ 7(ప్రజాజ్యోతి)** మండల సమాఖ్య పదాధికారుల కోసం ఏర్పాటు చేసిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. మండల సమాఖ్య కార్యదర్శి అంబలక్ష్మి మరియు కోశాధికారి కవిత ఆధ్వర్యంలో ఈ శిక్షణ శుక్రవారం ముగిసింది.మొదటి రోజు సీనియర్ సిఆర్పిలు శోభ రాణి, నాగశ్రీ మార్గదర్శకత్వంలో మండల సమాఖ్య ఈసీ సమావేశం నిర్వహణ విధానం, దాని ప్రాముఖ్యతపై సభ్యులకు ప్రత్యక్ష అవగాహన కల్పించారు. రెండవ రోజు శిక్షణలో పదాధికారులు పాటించవలసిన నియమాలు, చేయవలసిన మరియు చేయకూడని బాధ్యతలపై సవివరంగా వివరించారు.శిక్షణలో భాగంగా సభ్యులందరితో జెండర్ ప్రతిజ్ఞ చేయించగా, వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గీతం యొక్క చారిత్రక ప్రాముఖ్యతను వివరించి ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల సమైక్య ఏపీఎం ప్రసన్న కుమార్, సీసీలు గొర్రె రాములు, రాజయ్య, సౌజన్య, అకౌంటెంట్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

### 69 వ రాష్ట్రస్థాయి
## కబడ్డీ పోటీలకు చౌటపల్లి విద్యార్థి ఎంపిక



**కమ్మరపల్లి నవంబర్ 7,ప్రజా జ్యోతి.** కమ్మర్పల్లి మండలం చౌటుపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన జాన్ పాల్ నాయక్ అనే విద్యార్థి %ఖ%/17 జూనియర్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల పిడి కల్లెడ నగేష్ తెలిపారు. మంగళవారం %ఎబజూ–ఝశ్రీ% లో జరిగిన జిల్లా స్థాయి టోర్నమెంట్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికై బుధవారం రోజు ఉమ్మడి జిల్లా స్థాయిలో జరిగిన టోర్నమెంట్లో మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది 69 వ జూనియర్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు ఈనెల 8 నుండి 10 వరకు భద్రాచలం కొత్తగూడెంలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటాడు . రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన జాన్ పాల్ నాయక్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంఈఓ ఆంధ్రయ్య పోటీలలో మంచి ప్రతిభ కనబరచి జాతీయ స్థాయి జట్టుకు ఎంపిక కావాలని సూచించారు. ఎంపిక అయిన విద్యార్థిని పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు అభినందించారు

### లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో
## డయాబెటిక్: సితాలే రమేష్



**బాన్సువాడ ఆర్ సి అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి)** బీర్కూర్ మండలంలో గల ప్రకాష్ రావ్ క్యాంప్ లో ఉచిత డయాబెటిక్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది. సుమారుగా 42 మందికి పైగా షుగర్ టెస్టు లు చేయడం జరిగింది. అందులో 5 మెంబెర్స్ కి షుగర్ ఉండటం వలన బీర్కూర్ (పి హెచ్ సి)గవర్నమెంట్ హాస్పిటల్ కి రెఫర్ చేశారు. ఈ సేవా కార్యక్రమంలో లయన్స్ అధ్యక్షులు సితలే రమేష్,సీనియర్ లయన్స్ కిషోర్ దాస్, ఎం ఎ రషిద్, లయన్ సభ్యులు మేద్రి కిరణ్, ల్యాబ్ టెక్నీషియన్ నారం ప్రవీణ్ గ్రామ యువకులు పెంకి ప్రసాద్,సత్యనారాయణ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన ఎంపీడీవో: శ్రీనిధి







**బాన్సువాడ ఆర్ సి అక్టోబర్ 07( ప్రజా జ్యోతి)** బీర్కూర్ మండలంలోని వీరాపూర్, తిమ్మాపూర్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధి దారులకు ఇళ్ల నిర్మాణం చేపట్టాలని ఎ%శీ%పీ డీ వో శ్రీనిధి చూచించారు. గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో లబ్ధి దారులతో సమావేశాం ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు.కట్టని వారికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇళ్ల నిర్మాణలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ భానుప్రకాష్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు దివ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### వందేమాతర
## గేయానికి 150 సంవత్సరాలు



**బాన్సువాడ ఆర్ సి అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి)** జాతీయ గేయం "వందేమాతరం" రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బీర్కూర్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు "వందేమాతరం సామూహిక గీతాలపన" కార్యక్రమాన్ని విద్యార్థులతో ఉపాధ్యాయులు కలిసి నిర్వహించారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు



**గాంధారి నవంబర్ 7(ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని ముదెల్లి గ్రామంలో మండల పశువైద్యాధికారి వేణు ఆధ్వర్యంలో శుక్రవారం 354 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. పశువులకు చికిత్సలు చేసి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. పశువులు రోజువారీగా బారిన పడకుండా ఉండటానికి తీసుకోవలసిన జాగ్రత్తలను రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో వెటర్నరీ ఓఎస్ మట్ట రెడ్డి, గాంధారి గోపాలమిత్రులు రాములు, శివాజీ, ప్రసాద్, రమేష్, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

## వందేమాతరం గేయానికి 150 ఏళ్ళు



**మోర్తాడ్ నవంబర్ 7( ప్రజా జ్యోతి )** జాతీయ గేయం వందేమాతరం రచించి150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు మోర్తాడు మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం వందేమాతరం సామూహిక గీతాలపన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సైరాము ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు బాలరాజు పిడి శ్యామ్ పాఠశాల ఉపాధ్యాయ బృందం రవీందర్ దీపిక అనిత శకుంతల పద్మ భూలక్ష్మి సాగర్ రమణాచారి జ్యోతి రాము సిఆర్పిలు సాయిరాం సురేష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో సామూహిక వందేమాతరము

**కమ్మర్ పల్లి నవంబర్ 7 ప్రజా జ్యోతి.** నిజామాబాద్ జిల్లా కమ్మర్పల్లి మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో శుక్రవారం దేశభక్తి ఉత్సాహం వెల్లివిరిసింది. వందేమాతరం రచయిత బంకిమ్చంద్ర చట్టర్జీ రచించిన జాతీయ గీతం వందేమాతరంకు 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్యాలయాల ప్రాంగణాల్లో ప్రభుత్వ ఉద్యోగులు సమిష్టిగా వందేమాతరాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా కార్యాలయాధికారులు మాట్లాడుతూ, దేశమాత పట్ల గౌరవం, ఐక్యత, జాతీయ చైతన్యానికి ప్రతీకగా నిలిచిన వందేమాతరం గేయం ప్రతి భారతీయుని హృదయాన్ని ప్రేరేపిస్తుందని పేర్కొన్నారు. 1875లో బంకిమ్చంద్ర చట్టర్జీ రచించిన ఈ గేయం స్వాతంత్ర్య సమరయోధులకు ఉత్సాహాన్ని నింపిందని, నేటికీ అదే జాతీయ గర్వాన్ని ప్రతిబింబిస్తుందని తెలిపారు.కమ్మర్పల్లి తహసీల్దార్ కార్యాలయం,మండల పరిషత్ కార్యాలయం, విద్యాశాఖ,వ్యవసాయ శాఖ,పంచాయతీ కార్యాలయాలతో పాటు పలు శాఖల సిబ్బంది వందేమాతరాన్ని సమూహంగా ఆలపించగా, కార్యాలయ ప్రాంగణాలు దేశభక్తి నినాదాలతో మార్మోగాయి. వందేమాతరం,మన జాతీయ గౌరవానికి చిరస్మరణీయ చిహ్నం" అని ఉద్యోగులు అన్నారు.

## గ్రామ సచివాలయలలో సామూహిక వందేమాతరము






**కమ్మర్పల్లి నవంబర్ 7 ప్రజా జ్యోతి.** కమ్మర్పల్లి మండలంలోని నాగపూర్, ఉప్లూర్ గ్రామ సచివాలయం లో శుక్రవారం దేశభక్తి ఉత్సాహం వెల్లివిరిసింది. వందేమాతరం రచయిత బంకిమ్చంద్ర చట్టర్జీ రచించిన జాతీయ గీతం వందేమాతరంకు 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్యాలయాల ప్రాంగణాల్లో ప్రభుత్వ ఉద్యోగులు సమిష్టిగా వందేమాతరాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా కార్యదర్శులు సంధ్య, సౌం ధర్య లు మాట్లాడుతూ,దేశమాత పట్ల గౌరవం,ఐక్యత, జాతీయ చైతన్యానికి ప్రతీకగా నిలిచిన వందేమాతరం గేయం ప్రతి భారతీయుని హృదయాన్ని ప్రేరేపిస్తుందని పేర్కొన్నారు. 1875లో బంకిమ్చంద్ర చట్టర్జీ రచించిన ఈ గేయం స్వాతంత్ర్య సమరయోధులకు ఉత్సాహాన్ని నింపిందని, నేటికీ అదే జాతీయ గ,పంచాయతీ కార్యాలయాలతో పాటు పలు శాఖల సిబ్బంది వందేమాతరాన్ని సమూహంగా ఆలపించగా, కార్యాలయ ప్రాంగణాలు దేశభక్తి నినాదాలతో మార్మోగాయి.

### వరి కొయ్య కాలు
## కాల్చవద్దు వరి మొక్కకు పోషకాలు అందవు

– సిరికొండ వ్యవసాయ అధికారి నర్సయ్య





**నిజామాబాద్ నవంబర్ 7 ప్రజా జ్యోతి.** నిజామాబాద్ రూరల్ మండలాల్లో వరి కొయ్య కాలు కాలుస్తున్నారు. వరి కొయ్య కాల్చడం వల్ల లాభనష్టాల గురించి కొందరు రైతులకు అవగాహన లేకుండా కాలుస్తున్నారని వీటిని కాల్చవద్దని సిరికొండ మండల వ్యవసాయ అధికారి టి నర్సయ్య ప్రజా జ్యోతి తో మాట్లాడుతూ.. వరి కొయ్యలు కాల్చడం వల్ల వాతావరణంలో కాలుష్యం పెరుగుతుంది. మట్టి లోపల ఉండే మిత్రమా పురుగులు వానపాములు చనిపోతాయి. నేల సారవంతం కోల్పోతుంది. మొక్కకు పోషకాలు అందకపోవడం జరుగుతుంది. వరి కొయ్యలకు నీళ్లు వేసి కలియ దున్ని ఎకరానికి 100 కిలోల సింగల్ సూపర్ పాస్పెట్ చల్లితే సేంద్రియ ఎరువు లాగా తయారవుతాయని వ్యవసాయ అధికారి టి నర్సయ్య రైతులకు తెలియ చేశారు. ప్రతి ఒక్క వ్యవసాయ రైతు కొయ్యకాలను కాల్చకుండా ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలి వాతావరణంలో కాలుష్యం పెరగకుండా ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకొని కొయ్యకాలను కాల్చవద్దని సిరికొండ వ్యవసాయ అధికారి టి నర్సయ్య రైతులకు సృష్టించారు.

### దేశాభివృద్ధిలో ప్రతి పౌరుని
## దేశభక్తి ప్రధాన భూమిక పోషిస్తుంది

– రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరి




**నిజామాబాద్ రూరల్: నవంబర్, 7 (ప్రజా జ్యోతి)** డిచ్పల్లి తెలంగాణ విశ్వవిద్యాలయంలో మహాకవి శ్రీ బంకిమ్ చంద్ర చటర్జీ వందేమాతరం జాతీయ గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆర్ట్స్ కాలేజీలో ఆ గీతాన్ని సామూహిక గానం చేయడం జరిగిందని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం యాదగిరి తెలిపారు.ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ.. ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని మరింతగా పెంపొందించేందుకు భారతదేశ చరిత్రలో వందేమాతరం గీతానికి గల ప్రాధాన్యతను చాటి చెప్పేందుకు వీలుగా ఈ వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. దేశాభివృద్ధిలో ప్రతి పౌరుని దేశభక్తి ప్రధాన భూమిక పోషిస్తుందన్నారు. ఈ సామూహిక గీతాలాపన కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ్ మామిడాల, ప్రొఫెసర్ కనకయ్య, ప్రొఫెసర్ రాంబాబు గోపిశెట్టి, ప్రొఫెసర్ రవీందర్ రెడ్డి, ప్రొఫెసర్ కే లావణ్య, ప్రొఫెసర్ ఎల్లోసా, డాక్టర్ స్వప్న డాక్టర్ కిరణ్మయి తదితర టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బందితోపాటు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

### 150 చెట్ల ఆకులతో
## వందేమాతరం లిఖించి సామూహిక గీతాలాపన



**నిజామాబాద్ రూరల్: నవంబర్, 7 (ప్రజా జ్యోతి)** మహాకవి శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ "వందే మాతరం" జాతీయ గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని, కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం నిజామాబాద్ రూరల్ మోపాల్ మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యోగా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో చిన్నారులు అందరూ కలిసి వందే మాతరం 150 సంవత్సరాల సందర్భంగా 150 చెట్ల ఆకులతో వందేమాతరం లిఖించి దేశ భక్తిని చాటుకున్నారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, నవీన్ రెడ్డి, ముత్తేన్న, ప్రవీణ్, సాయిలు, గంగాధర్ , శేఖర్ తదితరులు పాల్గొన్నారు.2

### ఘనంగా విజేత హై స్కూల్‌లో

# వందేమాతరం గేయం ఆలాపన



**నారాయణఖేడ్ (ప్రజా జ్యోతి) నవంబర్ 7** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో వందేమాతరం గేయం ఆలపన కార్యక్రమాలు శుక్రవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ క్రమంలో నారాయణఖేడ్ పట్టణంలోని విజేత హై స్కూల్‌లో కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని దేశభక్తి భావాలను ప్రతిబింబించేలా వందేమాతరం గేయాన్ని సమూహంగా ఆలపించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. వందేమాతరం గేయం మనలో దేశభక్తి, ఐక్యతా స్ఫూర్తిని పెంపొందిస్తుందని ఆయన పేర్కొన్నారు.

# వైభవంగా మృత్యుంజయ యజ్ఞం

- రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక పూజలు
- హాజరైన జహీరాబాద్ ఆర్డీఓ, భక్తులు





**జహీరాబాద్, నవంబర్ 07( ప్రజా జ్యోతి న్యూస్ )** విశ్వంలోని సమస్త ప్రాణికోటికి మృత్యుభయం తొలిగి, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ... శుక్రవారం సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం బర్దిపూర్ దత్తక్షేత్రంలో మృత్యుంజయ లక్షజప యజ్ఞం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఇటీవల కాలంలో తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు నివారణ కావాలని పరమేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి పూజ, గోపూజ, రుద్రాభిషేకం అనంతరం యజ్ఞాన్ని వైదిక మంత్రాలతో శాస్త్రోక్తంగా ప్రారంభించారు .ఉదయం 11:05 నిమిషాలకు యజ్ఞవాటికలో వేదోక్తంగా యజ్ఞ క్రతువును ప్రారంభించారు. వేదమంత్రాలతో 12:37 నిమిషాలకు సన్నాయి మేళాల మధ్య శాస్త్రోక్తంగా లక్షజప యజ్ఞానికి పూర్ణాహుతి చేశారు. మధ్యాహ్నం 1:05 గంటలకు మహా మంగళహారతి నిర్వహించి భక్తులకు దర్శన అవకాశాన్ని కల్పించారు. విశ్వ మానవ ధర్మ ఆధ్వర్యంలో లోకకళ్యాణం కోసం ప్రతి నెల ఈ యజ్ఞం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా జహీరాబాద్ రెవెన్యూ డివిజన్ అధికారి దేవుజా హాజరై పూర్ణాహుతి చేశారు. వారికి ఆశ్రమ పీఠాధిపతి అవధూతగిరి సిద్ధేశ్వరానందగిరి పూలమాలలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ఝరాసంగం తహసీల్దార్ తిరుమలరావు, శివశక్తి జాతీయ ప్రధాన కార్యదర్శి కళ్యాణ్‌కుమార్, శివశక్తి జిల్లా అధ్యక్షుడు ఠాకూర్ శివకుమార్, జిల్లా సమన్వయకర్త ఎం.పి. శ్యాంరావు, ఉత్సవ కమిటీ సభ్యులు, జహీరాబాద్, ఝరాసంగం, కోహీర్, మొగుడంపల్లి, న్యాల్కల్ తదితర ప్రాంతాలకు చెందిన భక్తులు యజ్ఞంలో పాల్గొన్నారు.

### కోట్ల మంది భారతీయులను

# ఒక్కతాటి పైకి తెచ్చిన గొప్ప గేయం: వందేమాతరం

- రాయరావు సరస్వతి మెమోరియల్ కళాశాలలో వందేమాతర గేయాలాపన
- కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ నర్సింలు





**వెల్దుర్తి ప్రజాజ్యోతి నవంబర్ 07** ప్రభుత్వ ఆదేశాల మేరకు వెల్దుర్తి మండల కేంద్రంలోని శ్రీమతి రాయరావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ నర్సింలు ఆధ్వర్యంలో సామూహికంగా వందేమాతరం గేయాన్ని ఆలపించారు. ఇందులో బాగా ఆయన మాట్లాడుతూ జాతీయ కవి బంకించంద్ర ఛటర్జీ వందేమాతరం గేయాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, దేశం మొత్తం సామూహికంగా వందేమాతర గేయాలాపన చేసిన ఆ సందర్భాన్ని గుర్తు చేసుకోవాలని ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. వందేమాతరం గేయం గొప్పతనాన్ని కొనియాడారు. అనంతరం కళాశాల అధ్యాపకులు మాట్లాడుతూ కళాశాల అధ్యాపకులు జాతీయోద్యమంలో వందేమాతర నినాదం రేకెత్తించిన చైతన్యాన్ని గుర్తు చేశారు. విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ కోట్ల మంది భారతీయులను ఒక్కతాటి పైకి తెచ్చిన గొప్ప గేయం వందేమాతరం అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నాందేవ్, శ్యామయ్య, మహేష్ గౌడ్, శ్రీనివాస్, సునీల్ నాన్ టీచింగ్ సిబ్బంది సంజీవులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడి

- జిల్లా నోడల్ అధికారి, శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** నాణ్యమైన విత్తనాల వాడకంతో పంట అధిక దిగుబడి చేకూరుతుందని జిల్లా వ్యవసాయ నోడల్ అధికారి శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని మాడాపూర్ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం కార్యక్రమం చేపట్టి, వరి పంటపై క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారీ రాహుల్ విశ్వకర్మ వరి పంటకు సంబంధించిన ఎంటియు 1010 రకాన్ని పరిశీలించి మాట్లాడారు. నాణ్యమైన విత్తనాలను రైతులు తమ పొలాల్లో పండించి తద్వారా పండిన విత్తనాల్ని ఇతర రైతులకు చేరవేసేలా చేయడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. రైతుల పంట పొలాల్లో విత్తన ఉత్పత్తి వల్ల కలిగే ప్రయోజనాలు మరియు వరిలో పురుగులు మరియు తెగుల్లే గురించి వివరించారు. మండల మానిటరింగ్ అధికారి లక్ష్మణ్ మాట్లాడుతూ సురక్షితమైన ప్రదేశంలో నిలువ చేసుకొని వచ్చే సీజన్ కి ఉపయోగించేందుకు వీలుగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు సంధ్యారాణి, మండల వ్యవసాయ అధికారి దీపిక, శ్రీదేవి, లక్ష్మి, తేజస్విని, ఏటీఎం హరీష్, శ్రీకాంత్, ఆకాష్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వందేమాతరం గేయానికి 150 ఏళ్లు

- ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు సాంబయ్య





**వెల్దుర్తి ప్రజాజ్యోతి నవంబర్ 07** అమ్మ అన్న పిలుపులోని ఆప్యాయత, ప్రేమ, భక్తి రంగరించి రాసిన సంక్షిప్త కావ్యం వందేమాతరం అని వెల్దుర్తి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు సాంబయ్య అన్నారు. దాన్ని ఆధ్యాత్మికవేత్తలు సాక్షాత్తు రుషి వాక్కుగా అభివర్ణిస్తే, ఉద్యమకారులు పోరాట స్ఫూర్తి కేంద్రంగా ప్రకటించుకున్నారు. కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు సమస్త జాతిని ఒక్కటి చేసిన ఆ సమర నినాదానికి సరిగ్గా 150 ఏండ్లు. వందేమాతర గేయం రాయబడి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈరోజు ఉదయం 10 గంటలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గేయలాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటస్వామి, నర్సింహా రెడ్డి, వెంకట్ రెడ్డి, రాము, నవనీత, అమూల్య,పద్మజ,రాధిక,సంతోషి మరియు స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్గానిక్ వ్యవసాయం ఆరోగ్యానికి మేలు

- వంగ రాజేశ్వర్ రెడ్డి





**నంగునూర్, నవంబర్ 7(ప్రజా జ్యోతి):-** ఆర్గానిక్ వ్యవసాయం మానవాళికి ఎంతో మేలు చేస్తుంది అని వంగ రాజేశ్వర్ రెడ్డి అన్నారు శుక్రవారం నాడు ది మాస్టర్మైండ్స్ స్కూల్ విద్యార్థులు ఆర్గానిక్ వ్యవసాయం పై అవగాహన కోసం పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తో కలసి మండల పరిధిలో ని ముండ్రాయి గ్రామంలోని వంగ రాజేశ్వర్ రెడ్డి వ్యవసాయ క్షేత్రానికి వెళ్లగా వారికీ వంగ రాజేశ్వర్ రెడ్డి ఆర్గానిక్ వ్యవసాయ గురించి అవగాహనా కలిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత యాంత్రిక వ్యవసాయం ఎక్కువగా రసాయనిక మందులపై ఆధారపడుతోంది. ఇది మనవ ఆరోగ్యానికి హానికరమన్నారు గత నాలుగు సంవత్సరాలుగా మేము భవిష్యత్తు తరాల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పూర్తిగా ఆర్గానిక్ పద్ధతిలో వ్యవసాయం చేస్తున్నామన్నారు. అధికంగా పురుగుమందులు వాడటంవల్ల క్యాన్సర్ వంటి తీవ్రమైన అనారోగ్యం సమస్య లు వస్తాయన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఆర్గానిక్ వ్యవసాయం అత్యంత అవసరమని మీరు కూడా మీ తల్లిదండ్రులతో సాధ్యమైనంత వరకు ఆర్గానిక్ పద్ధతి ద్వారా పంటలను పండించాలన్నారు, దాని ద్వారా ఆరోగ్యం బాగుంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి టీ రాజేష్




**జహీరాబాద్, నవంబర్ 07( ప్రజా జ్యోతి న్యూస్ )** పట్టణంలోని ఆచార్య డిగ్రీ కాలేజ్ నుండు ఆర్డిఓ కార్యాలయం వరకు ర్యాలీ గా వెళ్లడం జరుగుతుంది ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయాలని నిరసన తెలియ జేయడం జరిగింది ఆర్డీఓ కి వినతిపత్రం ఇవ్వడం అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్య దర్శి టీ రాజేష్ మాట్లాడుతూ తెలంగాణ లోని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు చెందిన లక్షలాది మంది విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్‌లు దాదాపు 5 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయి. తెలంగాణ ప్రభుత్వం తన ఎన్నికా ప్రణాళికల్లో ( మానిఫెస్టో ) స్పష్టంగా హామీ ఇచ్చినప్పటికీ, ఈ స్కాలర్ షిప్‌లు విడుదల చేయడంలో పూర్తి అశ్రద్ధ చూపుతోంది. ఈ ఆలస్యం వల్ల విద్యార్థులు భారీ మొత్తాల్లో ఫీజు రుణాల్లో చిక్కుకుని, చదువు ఆపివేసే పరిస్థితికి దిగబడ్డారు. ఇది ప్రభుత్వం ఇచ్చిన హామీలను మోసం చేయడమేకాక, విద్యార్థుల భవిష్యత్తును బెదిరించే చర్య! అని అన్నారు పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్ మెంట్ పై అసెంబ్లీ సమావేశాల్లో విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేస్తామని చెప్పినప్పటికీ ప్రభుత్వం ఇప్పటి వరకు విడుదల చేయడం లేదని అన్నారు. విద్యార్థుల పైన ఎందుకు ఇంత కక్షపూరితంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండిపడ్డారు అదే విధంగా ఒక వైపు ప్రైవేట్ కాలేజీలు స్కాలర్షిప్ల కోసం బంద్ నిర్వా హిస్తుంటే మరోపక్క రేవంత్ రెడ్డి ప్రభుత్వం కళాశాలలపై విజిలెన్స్ దాడులు నిర్వాహిస్తు ప్రైవేట్ కళాశాల యజమాన్యాన్ని బ్లాక్ మెయిల్ చేయిస్తు వేదిస్తున్నా పరిస్తితి ఉంది. విద్యార్థు లు పై చదువుల కోసం సర్టిఫికెట్లు అడిగితే ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యం డబ్బులు కడితేనే మేము సర్టిఫికెట్లు ఇస్తాం అని విద్యార్థులను చాలా ఇబ్బందులు పెడుతున్నటువంటి పరిస్థితి ఉంది కాబట్టి తక్షణమే విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని లేని యెడల స్థానిక మంత్రులను, ఎమ్మెల్యేలాను అడ్డుకుంటామని అన్నారు. భవిష్యత్తులో ఎస్ఎఫ్ఐ అద్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఏరియా అధ్యక్షులు హరీష్ నాయకులు సాయి గౌడ్, కోటిరెడ్డి ,సందీప్, దుర్గా ప్రసాద్, చంద్ర వర్ధన్, భారత, మల్లేశ్వరి, నికిత, సంతోష్, ఆకాష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

- మత్తుకు అలవాటు పడి ఆరోగ్యం, కుటుంబాన్ని చిన్నాభిన్నం చేసుకోవద్దు
- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్
- యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, మత్తుకు అలవాటు పడి ఆరోగ్యాన్ని, కుటుంబాన్ని చిన్నాభిన్ననం చేసుకోవద్దని జిల్లా అదనపు కలెక్టర్ హితవు పలికారు







**మనోహరాబాద్, నవంబర్ 07 ( ప్రజా జ్యోతి)** మండలంలోని ఐటిసి పారిశ్రామిక కేంద్రంలో ఏర్పాటు చేసిన మాదకద్రవ్యాల అవగాహన కార్యక్రమంలో శుక్రవారం,జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, మాట్లాడుతూ డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ ఏ ఒక్కరు కూడా డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి ప్రతి ఒక్కరు. కృషి చేయాలని మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ తమ ఆరో గ్యాన్ని కాపాడుకోవాలని వారు సూచించారు. గంజాయి తోపాటు ఇతర మత్తు పదార్థాలు అమ్మిన కొనుగోలు చేసిన అక్రమ రవాణా చేసిన ఆ వ్యక్తులకు సంబంధించిన సమాచారాన్ని అందించాలన్నారు. అనంతరం మాదకద్రవ్యాల నిరోధించాలని సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రకాష్, ఐటిసి పరిశ్రమ ప్రతినిధులు ఆనంద్ ,ప్రసాద్, ఉద్యోగులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యావత్ భారతాన్ని ఏకం చేసిన "వందేమాతరం"

- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్
- కలెక్టరేట్ కార్యాలయంలో సామూహిక వందేమాతర గీతాలాపన





**మెదక్ (ప్రజాజ్యోతి), 07 నవంబర్ :** జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, కలెక్టరేట్ ఏవో యూనస్, డీఈఓ రాధా కిషన్, డి ఆర్ డి ఏ పి డి శ్రీనివాసరావు, సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఇతర జిల్లా అధికారులు సిబ్బందితో కలసి శుక్రవారం ఉదయం 10.00 గంటలకు "వందే మాతరం" గీతాన్ని సామూహికంగా ఆలపించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. యావత్ భారతాన్ని ఏకం చేసి భారతీయులందరిలో స్వాతంత్ర కాంక్షను రగిలించిన గీతం "వందేమాతరం" అన్నారు. ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని మరింతగా పెంపొందించేందుకు, భారతదేశ చరిత్రలో వందే మాతరం గీతానికి గల ప్రాధాన్యతను చాటి చెప్పేందుకు వీలుగా చేపడుతున్న వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ కార్యాలయం జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డాంబర్ ప్లాంట్‌కు అనుమతి ఇవ్వొద్దు






**చిన్నకోడూరు, నవంబర్ 07,(ప్రజా జ్యోతి):** మల్లారం గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 89 లో ఏర్పాటు చేయనున్న డాంబర్ ప్లాంట్‌కు అనుమతి ఇవ్వొద్దని మల్లారం గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. ప్లాంట్ వలన గాలి, నీటి కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యంతో పాటు పంటలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. యువత, రైతులు ప్లాంట్‌కు అనుమతి ఇవ్వొద్దంటూ వినతిపత్రాలు అందజేశారు. ఇప్పటికే గ్రామ శివారులో ఉన్న క్రషర్ల బ్లాస్టింగులతో తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మల్లారం గ్రామ పరిసరాలు పచ్చదనంతో నిండిపోయి ఉండగా, ఈ ప్లాంట్ వలన పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాభిప్రాయాన్ని గౌరవించి వెంటనే ప్లాంటు అనుమతులను నిలిపివేయాలని అధికారులను కోరారు.

### మల్లన్నను దర్శించుకున్నా

# బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్

- కుటుంబ సమేతంగా
శ్రీ మల్లికార్జున స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు





**కొమురవెల్లి, అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారిని శుక్రవారం బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, అధికారులు చైర్మన్‌ను మరియు ఆయన కుటుంబ సభ్యులను ఆహ్వానించి మల్లన్నకు ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ నిరంజన్ మాట్లాడుతూ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉంది. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని మల్లన్నను కోరుకున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి టి వెంకటేష్, సహాయ కార్యనిర్వాహణ అధికారి బుద్ధి శ్రీనివాస్, పర్యవేక్షకుడు నిల చంద్రశేఖర్, ఆలయ అర్చకులు, సిబ్బంది, తహసీల్దార్, స్థానిక ఎస్సై రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లి ఆశ్రమ పాఠశాలలో బిర్సా ముండా జయంతి ఉత్సవాలు..

**చౌడాపూర్ మండల్ (ప్రజాజ్యోతి) నవంబర్ 07 :** వికారాబాద్ జిల్లా,చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు,జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కమలాకర్ రెడ్డి పిలుపు మేరకు కొత్తపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బసప్ప ఆధ్వర్యంలో బిర్సా ముండా (1875-900) లేదా బిర్సా భగవాన్, భారతీయ ఆదివాసీ స్వాతంత్ర్య సమరయోధుడు, జానపద నాయకుడు బిర్సా ముండా జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం రోజు విద్యార్థులకు బిర్సా ముండాపై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బసప్ప మాట్లాడుతూ ఈయన ముండా గిరిజన జాతికి చెందినవాడు. 19వ శతాబ్దపు చివరి రోజుల్లో నేటి బీహార్, ఝూర్ఖండ్ ఆటవిక ప్రాంతాల్లో బ్రిటిషు కాలంలో జరిగిన మిలీనేరియన్ ఉద్యమానికి సారథ్యం వహించాడని అన్నారు. 22 ఏళ్ల వయసు (1897) లోనే బ్రిటీషర్లపై యుద్ధం ప్రకటించారు. తద్వారా భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో ఒక ప్రముఖ వ్యక్తిగా నిలిచిపోయాడని కొనియాడారు. ఇతడి గౌరవార్థం భారత పార్లమెంటులోని సెంట్రల్ హాల్లో ఈయన చిత్రపటం ఉండడం గొప్ప విషయమని,ఈ విధంగా సత్కరింపబడిన ఏకైక గిరిజన జాతి నాయకుడు బిర్సా ముండా అని తెలిపారు. ఆయన జయంతి ఉత్సవాలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

ప్రధానోపాధ్యాయులు బసప్ప



# వేరుశనగ పంట దిగుబడిపై రైతులకు శిక్షణ కార్యక్రమం



**చౌడాపూర్ మండల్ (ప్రజాజ్యోతి) నవంబర్ 07 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం వారు చౌడాపూర్ మండల పరిధిలోని రైతులకు మండల వ్యవసాయ విస్తరణ అధికారి పరిమళ ఆధ్వర్యంలో వేరుశనగ పంటల దిగుబడి, యాజమాన్య పద్ధతులపై రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ మరియు శాస్త్రవేత్త టి.రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కిలో విత్తనానికి 1 గ్రా. టెబ్యుకొనజోల్ 2 డి.ఎస్, 3 గ్రా. మాంకోజెబ్ పొడి మందు పట్టించాలన్నారు.కాండం కుళ్ళు వైరస్ తెగులు ఆశించే ప్రాంతాలలో 2.0 మి.లీ.ఇమిడాక్లోప్రిడ్ 600 ఎఫ్.ఎస్ను 7 మి.లీ.నీటిలో కలిపి ఒక కిలో విత్తనానికి పట్టించాలి అని అన్నారు.వేరుపురుగు ఉధృతి ఎక్కువగా ఆశించే ప్రాంతాలలో 6.5 మి.లీ.క్లోరిపైరిఫాస్ తో విత్తన శుద్ధి చేసుకోవాలని రైతులకు సూచించారు.వరి మాగాణుల్లో లేక కొత్తగా వేరుశనగ సాగు చేసేటప్పుడు ఎకరాకు సరిపడే విత్తనానికి 200 గ్రా.రైజోబియం కల్చరుని పట్టించాలన్నారు. వేరుకుళ్ళు,మొదలు కుళ్ళు మరియు కాండము కుళ్ళు తెగుళ్ళు ఎక్కువగా ఆశించే పరిస్థితులలో కిలో విత్తనానికి 10 గ్రా.ట్రైకోడెర్మా విరిడిని పట్టిస్తే మంచి ఫలితాలు పొందవచ్చు అన్నారు.అలాగే వేరుశనగ పంటలో ఆశించే శనగ పచ్చ పురుగు,పొగాకు లద్దె పురుగు మరియు వేరు పురుగు యొక్క గుర్తింపు లక్షణాలు వాటి యొక్క నివారణ గురించి తెలిపారు. అదేవిధంగా రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త బి.రాజా మధు శేఖర్ మాట్లాడుతూ సమగ్ర ఎరువుల యాజమాన్యము గురించి రైతులకు వివరించారు. భూసార పరీక్షను అనుసరించి ఎరువుల మోతాదును నిర్ణయించుకోవాలి అన్నారు. ఆఖరు దుక్కిలో ఎకరాకు 3 - 4 టన్నుల పశువుల ఎరువును వేసుకోవాలి అలాగే మొత్తం భాస్వరం,పొటాష్ ఎరువులను విత్తే సమయంలోనే వేసుకోవాలి అని రైతులకు తెలిపారు.ఎకరానికి 100 కిలోల సూపర్ ఫాస్పేట్, 33 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ మరియు 18 కిలోల యూరియాను విత్తే సమయంలోనే వేసుకోవాలి అన్నారు.విత్తిన 30 రోజుల తర్వాత తొలి పూత దశలో మరో 10-15 కిలోల యూరియాను వేసుకోవాలి అన్నారు.ఎకరానికి 200 కిలోల జిప్సమ్ ను, పూత దశ పూర్తయి ఊడలు దిగే సమయంలో మొదళ్ళ దగ్గర వేసి మట్టితో కప్పాలి అని అన్నారు.విత్తిన 45 రోజుల తర్వాత ఎటువంటి అంతర సేద్యం చేయరాదు అన్నారు.నేల ద్వారా సంక్రమించే తెగుళ్ళను నివారించుటకు 2 కిలోల ట్రైకోడెర్మా విరిడి అనే జీవ శిలీంద్ర నాశనిని 100 కిలోల పశువుల ఎరువులో కలిపి 10 రోజులు మాగబెట్టి ఆఖరి దుక్కిలో వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మీ కుమారి నీటి యాజమాన్యం గురించి వివరించారు.వేరుశనగ పంటలో ఊడలు దిగే దశ నుండి కాయలు ఊరే వరకు నీరు సక్రమంగా తగు మోతాదులో అందించాలన్నారు.నీటిని తుంపర్ల ద్వారా ఇచ్చినట్లయితే దాదాపు 25 % నీరు ఆదా అయి అధిక దిగుబడి మరియు నాణ్యమైన కాయలు పొందవచ్చు అన్నారు.అదేవిధంగా మండల వ్యవసాయ అధికారి పరిమళ శాస్త్రవేత్తలు తెలిపిన మెలకువలను పాటించి మేలైన దిగుబడులు పొందాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు వివిధ గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో 'వందే మాతరం' 150 ఏళ్ల సంస్మరణోత్సవం

- నేటికీ దేశ కీర్తిని, ఐక్యతను పెంపొందిస్తున్న మన జాతీయ గేయం వందేమాతరం
- జాతీయ గేయాన్ని దేశభక్తికి శాశ్వత చిన్నంగా నిల్చలా చేసింది బంకించంద్ర ఛటర్జీ
- బాలానగర్ సిఐ నర్సింహా రాజు

**బాలానగర్, నవంబర్ 07 (ప్రజాజ్యోతి) :** జాతీయ గేయం 'వందేమాతరం' 150వ సంస్మరణ కార్యక్రమాన్ని బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో సీఐ నర్సింహా రాజు నేతృత్వంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో సిబ్బందితో కలిసి సీఐ 'వందే మాతరం' పూర్తి గేయాన్ని సామూహికంగా ఆలపించారు. అనంతరం బంకించంద్ర ఛటర్జీ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు సరితా రెడ్డి, హాజీ మియా, వినోద్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.




బాలానగర్ సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ 2025తో వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తయ్యాయని, స్వాతంత్ర్యోద్యమానికి స్ఫూర్తినిచ్చి.. నేటికీ దేశ కీర్తిని, ఐక్యతను పెంపొందిస్తున్న చిరతరమైన ఈ గేయానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంస్మరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు. మన జాతీయ గేయం 'వందే మాతరా'న్ని 1875 నవంబరు 7న అక్షయ నవమి శుభ వేళ బంకించంద్ర ఛటర్జీ రచించారని.. బలానికి, శ్రేయస్సుకు, దైవత్వానికి స్వరూపంగా మాతృభూమిని కీర్తించే ఈ గేయం.. దేశ ఐక్యత, ఆత్మగౌరవ స్ఫూర్తికి కవితాత్మక వ్యక్తీకరణ అనతికాలంలోనే ఇది దేశభక్తికి శాశ్వత చిహ్నంగా నిలిచిందన్నారు.

# ఐకేపీ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు ప్రారంభం

- కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎపిడి జోజప్ప - రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు
- ప్రభుత్వం అందించే మద్దతు ధరకు వరి ధాన్యం అమ్ముకోవాలి



**తలకొండపల్లి నవంబర్ 07 (ప్రజాజ్యోతి) :** రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం అందించే మద్దతు ధరకు ధాన్యాన్ని అమ్ముకోవాలని ఎపిడి జోజప్ప అన్నారు. తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామంలో శుక్రవారం ఐకేపీ (ఇందిర క్రాంతి పథకం) ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ముఖ్య అతిథులుగా ఎపిడి జోజప్ప,డిపిఎం నర్సింహ్మా,ఎపిఎం రామస్వామిలు హాజరై వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం వడ్ల తేమ శాతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎపిడి జోజప్ప మాట్లాడుతూ...ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వ మద్దతు ధరను అందించడమే లక్ష్యంగా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.వడ్ల తేమశాతం 14%నుండి 17% ఉండేలా రైతులు చూసుకోవాలని సూచించారు. దళారుల మోస పూరిత మాటలు నమ్మి అగం కావొద్దని రైతును కోరారు. వడ్ల ఏ గ్రేడ్ రకానికి రూ.2389, కామన్ రకానికి రూ.2369 ప్రభుత్వ మద్దతు ధర కల్పిస్తుందన్నారు.ధాన్యం కొనుగోలు రైతులకు ఇబ్బంది లేకుండా సీరియల్ పద్ధతిలో జరుగుతుందని ఒక్క బ్యాగ్ 41కెజి లెక్కన కొనుగోలు జరుగుతుందని ఆయన తెలిపారు.దీనితో పాటు రైతులకు బోనస్ రూ.500 అందిస్తుందని పేర్కొన్నారు.ఎఈఓ సర్టిఫైడ్ చేసిన ధాన్యం మాత్రమే కొనుగోలు చేయాలని ఐకేపీ వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎపిడి జోజప్ప, డిపిఎం నర్సింహ్మా, ఎపిఎం రామస్వామి సిసిలు దీప, శ్రీశైలం, రాములు, విజయలక్ష్మి, ఎమ్ఎమ్ఎస్ అధ్యక్షులు మల్లమ్మ, గ్రామ మహిళ సంఘం అధ్యక్షులు శిరీష, శివజ్యోతి విఓఎలు స్వప్న, విజయ, నరసింహ తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతోనే కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరాలి..!

- విద్యార్థులకు స్కూల్ బ్యాగులు బట్టలు బూట్లు పంపిణీ..!
- మంకాల అన్నపూర్ణ శ్రీశైలం



**నందిగామ, నవంబర్ 07 (ప్రజాజ్యోతి) :** విద్యార్థులు బాగా కష్టపడి క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మంకాల అన్నపూర్ణ శ్రీశైలం అన్నారు. శుక్రవారం నందిగామ మండల పరిధిలోని చేగూరు గ్రామంలో ఉన్న హైస్కూల్లో వందేమాతరం గీతం 150వ వార్షికోత్సవం సందర్భంగా అదేవిధంగా అన్నపూర్ణ శ్రీశైలం దంపతులు వివాహ వార్షికోత్సవం పురస్కరించుకొని హై స్కూల్ విద్యార్థులకు 228 మంది బ్యాగులు, బూట్లు రెండు జతల సాక్షులు పంపిణీ చేశారు. అనంతరం అన్నపూర్ణ శ్రీశైలంలో అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజారెడ్డి, మర్రెడ్డి, గునుగుర్తి రాజశేఖర్, సాములయ్య, బుగ్గ శ్రావణ్, మహేష్, సురేష్, అరవింద్, ప్రవీణ్, రవితేజ, శ్రీను, కార్తీక్, రవి, కుమార్, పవన్ తదితరులు పాల్గొన్నారు.




# పేదల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి దోమ మోహన్ రెడ్డి



**తలకొండపల్లి నవంబర్ 07 (ప్రజాజ్యోతి) :** పేదల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి దోమ మోహన్ రెడ్డి అన్నారు.రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రములో ఇందిరమ్మ ఇళ్ళకు కాంగ్రెస్ నాయకులతో కలిసి రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి దోమ మోహన్ రెడ్డి శంకుస్థాపన చేసారు.మండల కేంద్రానికి చెందిన పోతుగంటి నిర్మలకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసారు.శుక్రవారం ఇందిరమ్మ ఇండ్లకు కాంగ్రెస్ పార్టీ నాయకులు భూమి పూజ చేసారు.ఈ సందర్భంగా రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి దోమ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. పదేండ్ల కాలంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క ఇళ్ళు కూడా ఇవ్వకుండా పేదలకు అన్యాయం చేసారనీ వారు అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వంమనీ అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్మని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇండ్ల మంజూరు అయినా లబ్ధిదారులకు 5లక్షల రూపాయలు ప్రభుత్వం అందిస్తుందన్నారు.ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ అనంతరం రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి దోమ మోహన్ రెడ్డి రెడ్డి లబ్ధిదారులకు ప్రోసిండింగ్ పత్రాలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మీసేవ మల్లేష్,బోల యాదగిరి,పోతుగంటి గణేష్,పోచారం గిరేందర్ రెడ్డి,పోతుగంటి మల్లేష్,పురుషోత్తం, పోతుగంటి సురేష్,మహేష్,రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు ఆదేశాలు ధిక్కరించి అక్రమ నిర్మాణాలు - కసిరెడ్డి భాస్కర్ రెడ్డి





**శేరిలింగంపల్లి, నవంబర్ 07 (ప్రజాజ్యోతి :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గంగారంలో అక్రమ నిర్మాణాలు కోర్టు ఆదేశాలను ధిక్కరించి కూడా పనులు చేయడం ఆశ్చర్యంగా ఉంది.రోడ్డు కూడా లేకుండా బహుళ అంతస్తులు,ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండానే నిర్మిస్తుంటే సర్కిల్ 21 అధికారులు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారు.బిల్డర్ పై క్రిమినల్ కేసు కూడా నమోదు చేశామని, మేము చెప్పినా ఖాతరు చేయడం లేదని చెప్పడం విచిత్రంగా, నమ్మశక్యంగా లేదు. పోలీసు కేసు పెట్టినవారు పోలీసుల సహాయంతో బిల్డర్ రవిని అదుపులోకి తీసుకుని అక్రమ నిర్మాణాలను ఆపి భవిష్యత్తులో ప్రమాదాలు జరుగకుండా చూడడం డీసీగా మీ బాధ్యత. ముందు ముందు ఫైర్ ప్రమాదాలు జరిగితే కనీసం ఫైర్ ఇంజన్ కూడా చేరుకునే పరిస్థితి లేదు. అనుమతులూ లేవు. కోర్టు ఆదేశాలు కూడా పనులు చేసుకునే విధంగా లేవు.ఒకేఒక్కటి సర్కిల్ 21 అధికారుల వైఫల్యం తప్ప మరోటి కనిపించడం లేదు.సంబంధిత అక్రమ నిర్మాణం చివరి స్లాబ్ ఓవైపు వేయడానికి సిద్ధం చేశారు.స్టైటస్కోలో 1, 2 ఫ్లోర్స్ లలో పనులు చేస్తుంటే అధికారులు మౌనం వహించడం కన్నా మీ మీ బాధ్యతల నుండి స్వచ్ఛందంగా తప్పుకోవాలని జనం కోసం డిమాండ్ చేస్తున్నది స్టైటస్కో మెయింటెన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జనం కోసం అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి కోరుతున్నారు.

# రాష్ట్ర స్థాయి ఎస్‌జిఎఫ్ కబడ్డీ పోటీలకు మోత్కూర్ హైస్కూల్ విద్యార్థిని ఎంపిక






**దోమ నవంబర్ 07 (ప్రజాజ్యోతి) :** మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలోని జెడ్పిహెచ్ యస్ పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న పి.శ్రావణి ఈ నెల 8,9,10 తేదిలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ అండర్ 17 బాలికల విభాగంలో పాల్గొంటుందని,ఇట్టి పోటీలలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సంధర్బంగా విద్యార్థిని శ్రావణిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లేశ్వర్, ఉపాధ్యాయుల బృందం,పీఈటి నర్సింలు గౌడ్ మరియు గ్రామస్తులు అభినందించారు.

# తహసీల్దార్ కార్యాలయంలో సామూహిక 'వందేమాతరం' గీతాలాపన



**పరిగి, నవంబర్ 07 (ప్రజాజ్యోతి) :** మహాకవి బంకిమ్ చంద్ర ఛటర్జీ రచించిన 'వందేమాతరం' గీతం 150వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సామూహిక వందేమాతరం గీతాలాపనకు ప్రభుత్వ ఆదేశాలు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా సామూహిక గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పరిగి తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు తహసీల్దార్ వెంకటేశ్వరి ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది సామూహిక 'వందేమాతరం' గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ విజయేందర్ తోపాటు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో భాగంగా మున్నూరు కాపు ఆత్మీయ సమావేశం

- హాజరైన జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్



**కూకట్ పల్లి, నవంబర్ 07 (ప్రజాజ్యోతి) :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ అధ్యక్షుడు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ అన్నారు. గురువారం మోతినగర్ కమ్యూనిటీ హాల్ జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో భాగంగా మోతి నగర్ కమ్యూనిటీ హాల్లో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ని గెలిపించటానికి బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో మున్నూరు కాపు, కాపు ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్, విశిష్ఠ అతిథి గా జనసేన పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గం ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమకుమార్ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ జనసేన పార్టీ బీజేపీతో కలసి జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో విజయం సాధించేందుకు అన్ని స్థాయిల్లో కృషి చేస్తోంది. ఈసారి ఉమ్మడి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ని నవంబర్ 11న జరిగే ఉప ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన కో ఆర్డినేటర్లు, ప్రెసిడెంట్లు, జనసేన నాయకులు, కార్యకర్తలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

- చట్టబద్ధమైన దంపతులకు మాత్రమే గదులు ఇవ్వాలి
- కూకట్ పల్లి లాడ్జి మేనేజర్లకు కూకట్ పల్లి సిఐ సుబ్బారావు సూచనలు





**కూకట్ పల్లి, నవంబర్ 07 (ప్రజాజ్యోతి) :** కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని లాడ్జ్ ఓనర్స్ కి మేనేజర్లు కు కూకట్ పల్లి సీఐ సుబ్బారావు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. సందర్భంగా సిఐ సుబ్బారావు మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారికి, వారికి సహరించిన వారికి శిక్ష తప్పదని తెలిపారు. లాడ్జీలకు వచ్చే కస్టమర్ల పూర్తి వివరాలు, వారి ఐడి ప్రూఫ్ తీసుకోవాలని తెలియపరిచారు. అసాంఘిక కార్యకలాపాలకు ఇవ్వమని ఎవరైనా ఇబ్బంది పెడితే తమ దృష్టికి తేవాలని తెలిపారు. పలు లాడ్జీలపై పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, లాడ్జి మేనేజర్లకు హెచ్చరికలు జారీ చేశారు. నిజమైన దంపతులు, చట్టబద్ధ కస్టమర్ల వివరాలు పరిశీలించి మాత్రమే గదులు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, లాడ్జి ఓనర్లు, మేనేజర్లు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ సేవ భవాని పెంపొందించుకోవాలి - బోయిని మహేష్ యాదవ్



**శేరిలింగంపల్లి, నవంబర్ 07 (ప్రజాజ్యోతి) :** ఆఫీస్ పేట్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ హాఫీజ్ పేట్ వద్ద బీజేపీ హఫీజ్ పేట్ డివిజన్ కాంటెస్టడ్ కార్పొరేటర్ బోయిని అనూష మహేష్ యాదవ్ జన్మదిన సందర్భంగా ఓల్డ్ హాఫీజ్ పేట్, హుడా కాలనీ,గంగారాం,చందానగర్ రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో బీజేపీ సీనియర్ నాయకులు కలసి వారికి శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కాట్ చేసి తదనంతరం ఆహారం పాకెట్స్ ను పంపిణీ చెయడం జరిగింది.ఈ కార్యక్రమానికి మాజీ కౌన్సిలర్ రమణయ్య,బీజేపీ జిల్లా నాయకులు రవి గౌడ్ తదితరులు అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవ భవాని పెంపొందించుకోవాలి అని అన్నారు.అలాగే ప్రతి ఒక్కరూ సేవ కార్యక్రమాలు చేపట్టి ప్రధాని నరేంద్ర మోదీ చూపిన బాటలో ప్రతి ఒక్కరూ ఈ సేవ కార్యక్రమంలో మనమందరం ముందుండి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పని చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు జగన్ గౌడ, రాజు ముదిరాజ్,బాబు రెడ్డి,శ్రీనివాస్ యాదవ్,పవన్,నర్సింహా యాదవ్,పాలం శ్రీనివాస్, నవీన్,దేవేందర్ దాస్,రాజేష్,రామారావు, సుబ్బారావు,వినయ్,రాజు,శ్రీను, రాములు, కుమార స్వామి,అనిల్,శివ, చందు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ భూమి రక్షణకై జేఏసీ ఏర్పాటు చేయాలి

-కిబాల అందరి సమక్షంలో ట్రాన్స్లేట్ చేయించాలి

జగిత్యాల టౌన్, నవంబర్ 07,ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లా కేంద్రంలోని బిజెపి పార్టీ ఆఫీసులో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి మాట్లాడుతూ పట్టణంలో సంచలనంగా మారిన100 కోట్ల భూకబ్జా ఆరోపణలపై మాజీ మున్సిపల్ చైర్మన్ భోగ శ్రావణి స్పందించారు నేను మున్సిపల్ చైర్ పర్సన్ గా ఉన్నప్పుడే పెట్రోల్ పంపు భూకబ్జా విషయంలో మాట్లాడితే తనను టార్గెట్ చేశారు. ఒక దశలో నా రాజీనామాకు ఈ పెట్రోల్ పంపు వ్యవహారమే కారణమని అన్నారు. గతంలోనే రెండు మూడు సందర్భాల్లో నా రాజీనామాకు ముందు ఆ తర్వాత కూడా తాను మున్సిపల్ భూమి కబ్జాతో పాటు పెట్రోల్ పంపు వ్యవహారం పై మీడియా సమావేశంలో ఏర్పాటు చేసి ప్రస్తావించినట్లు అన్నారు.యావర్ రోడ్డు విస్తరణకై తొలి ప్రయత్నం గా మాస్టర్ ప్లాన్ ప్రకారం డివైడర్ కడుతున్న సందర్భంలో ఐదు ఫీట్లు ఆర్ అండ్ బి ఆఫీస్ సైడ్ అలైన్మెంట్ చేయించినట్లు తెలిపారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం డివైడర్ కడితే పెట్రోల్ పంపు విషయం బయటకు వస్తుందని నా పై ఒత్తిడి తీసుకువచ్చారు. ఒక దశలో మొదలుపెట్టిన డివైడర్ నిర్మాణాన్ని సైతం మార్చి కట్టేలా చేసారు. కబ్జాలకు పాల్పడిన వారిని కాపాడేందుకు అప్పుడున్న ఎమ్మెల్యే నన్ను నడిరోడ్డు పైన నిలబెట్టి ఇది మా వ్యక్తిగత విషయం నువ్వు తలదూర్చకని ఒత్తిడి తీసుకొచ్చారు.పెట్రోల్ పంపుకు అన్ని అనుమతులు ఉన్నట్లయితే ఆరోజు నా మీద ఒత్తిడి తీసుకురావడానికి కారణం ఏంటని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను ఉద్దేశిస్తూ మాట్లాడారు. నిజాలు




తెలిసి కూడా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తెర వెనుక రాజకీయాలు చేస్తున్నారు.1948 సెప్టెంబర్ 17 న నిజాం పాలనా ముగిసి 1949 ఇండియన్ స్టాంప్ యాక్ట్ అమల్లోకి వస్తే 1952లో అసలు అమలులో లేని కిబాల ద్వారా స్థలం కొన్నట్టు ఏ విధంగా తెరపైకి వచ్చిందో అర్థం కావడం లేదు అన్నారు.ఈ విషయంలో ఇప్పటికే అధికారులపై పొలిటికల్ ప్రెజర్ ఉందని సందేహాత్మకంగా ఉన్న కిబాల పత్రాన్ని అందరి సమక్షంలో ట్రాన్స్లేట్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు అప్పీల్ చేశారు. నేను చైర్ పర్సన్ గా ఉన్నప్పుడు ఈ వ్యవహారానికి సంబంధించి ఎలాంటి రికార్డులు మున్సిపల్ లో లభించలేదన్నారు.40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న జీవన్ రెడ్డి ఇప్పటికైనా ఈ వ్యవహారంపై మాట్లాడడం హర్షించదగ్గ విషయమని అన్నారు అయితే మున్సిపల్ ప్రభుత్వ భూముల రక్షణకై పార్టీలకు అతీతంగా కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.అవసరమైతే మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక జేఏసీ ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు.ప్రజల ఆస్తి ప్రజలకు చెందేలా చేయాలని ఇందుకు నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ సహకారం ఉంటుందని తెలిపారు.ఇక ఇటీవల అర్బన్ ఇన్ఫ్రా డెవలప్మెంట్ ఫండ్స్ కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తే స్థానిక ఎమ్మెల్యే తానే తీసుకువచ్చినట్లుగా చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. అభివృద్ధి చేయండి హర్షిస్తాం. జగిత్యాలను ఎడ్యుకేషనల్ హబ్ గా మార్చేందుకు ఎంపీ అరవింద్ కృషి చేస్తున్నారని అందులో భాగంగానే జగిత్యాలకు కేంద్రీయ విద్యాలయాన్ని తీసుకు వచ్చినట్లు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల తిరుపతి,జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షులు మ్యాదరి అశోక్, బొడ్డు పెద్ద గంగారం, జిల్లా కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్,జిల్లా కార్యదర్శులు పాత రమేష్,సాంబారి కళావతి, సిరికొండ రాజన్న, గాదాసు రాజేందర్, మ్రిపల్లి సాగర్, ఇట్యాల రాము,బద్దెల గంగరాజం తదితరులు పాల్గొన్నారు.

## వందేమాతరం దేశభక్తి స్ఫూర్తికి నిదర్శనం

-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

జగిత్యాల క్రైమ్, నవంబర్ 07,ప్రజాజ్యోతి
జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో వందేమాతరం గేయా ఆలాపన అఖండ భారతావనికి స్వాతంత్ర్య కాంక్షను కలిగించిన జాతీయ గేయం వందేమాతరానికి నేటితో 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో వందేమాతరం సామూహిక గేయా



ఆలాపన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్,పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొని వందేమాతర గేయాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ వందేమాతరం మన జాతీయ స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రేరణగా నిలిచిన శక్తివంతమైన గేయమని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు ఈ గేయం ద్వారా ప్రజల్లో జాతీయ స్ఫూర్తిని కలిగించారని ,ప్రతి భారతీయుడు ఈ గీతం యొక్క చరిత్రను తెలుసుకొని గౌరవంతో గానం చేయాలి అన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు.

## శ్రీసూర్య దేవాలయం లో ఘణంగా కుంకుమ పూజలు

జగిత్యాల టౌన్,నవంబర్07,ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణం లోని చింతకుంట చెరువు సమీపంలో కోలువై ఉన్న శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో 2025 నవంబర్ 07 శుక్రవారం రోజున మహిళల చే కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా



సమితి అధ్వర్యంలో కార్తీక మాసం,శుక్ల పక్షం,శుక్రవారం విదియ పర్వదినం పురస్కరించుకొని,మహిళలు, మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన,లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు.పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు.కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం ఆలయ పూజారి ఆశీర్వచన ములతో సత్కరించి బహుకరించారు.ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్,మహిళా సమితి సభ్యులు ప్రసన్న, మమత, లక్ష్మి, శ్వేత,రజని,దివ్య,కృష్ణ వేణి,పద్మ, నాగలక్ష్మి, గంగమ్మ, యశోద అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో రక్తదానం చేసిన యువకుడు.

మెట్ పల్లి, నవంబర్ 7, ప్రజా జ్యోతి :
పట్టణంలోని శ్రీ శ్రీనివాస మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న అర్చన అను మహిళకి అత్యవసర చికిత్స నిమిత్తం బి పాజిటివ్ రక్తం అవసరం అని పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ రక్తదాతల అనుసంధాన కర్త ఎనుగందుల ఉదయ్ కుమార్ ని సంప్రదించగా మెట్రో ఫ్యాషన్ (మెట్పల్లి) యజమాని, అక్టీవ్ డోనర్, భోగ నరేష్ కి సమాచారం తెలుపగా నరేష్ వెంటనే స్పందించి బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది.నరేష్ ప్రతి 3 నెలలకి ఒకసారి రక్తదానం చేస్తూ ఏ సమయంలో అయిన ఎక్కడ అయిన ఫోన్ చేసిన వెంటనే రక్తం, ప్లేట్లెట్స్ దానం చేస్తూ ఉంటారు.



అత్యవసర సమయంలో రక్తదానం చేసిన భోగ నరేష్. బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, శ్రీ శ్రీనివాస మల్టీ స్పెషాలిటీ డా|| రవి సార్ , రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్, యువజన సంఘాల సభ్యులు, పేషెంట్ బంధువులు, స్నేహితులు అభినందించారు.

## వందేమాతరం 150 సంవత్సాలు పూర్తి చేసుకున్న సందర్భంలో సంబరాలు

జగిత్యాల టౌన్, నవంబర్ 07, ప్రజాజ్యోతి
ఈ నవంబర్ 7తో వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు శ్రీనివాసల సేవా సంస్థ సభ్యులు శుక్రవారం రోజున జగిత్యాలలోని నడి బొడ్డున గల టవర్ సర్కిల్ ప్రాంతంలో వందేమాతర గీతం ఆలపించి




స్వతంత్ర సమరయోధులను స్వతంత్ర పోరాటాలను గుర్తు చేసుకుంటూ కార్యక్రమాని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో జగిత్యాల ఏఎస్ఐ రాజేషుని శ్రీనివాస్, గాజుల శ్రీనివాస్, భోగ శ్రీనివాస్, పాక శ్రీనివాస్, చింత శ్రీనివాస్ సూర శ్రీనివాస్, తదితర మిగతా శ్రీనివాసులు అందరూ పాల్గొన్నారు.

## నిరంతర అభ్యాసమే విజయానికి మార్గం

- విద్యార్థుల మేధాశక్తి ఒక ప్రయోగశాల.
- శ్రద్ధ, క్రమశిక్షణతో భయం, అలసటను అధికమించండి.
- తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 7( ప్రజాజ్యోతి) నిరంతర అభ్యాసంతోనే విజయం సాధ్యమవు తుందని, శ్రద్ధ, క్రమశిక్షణతో లక్ష్యాన్ని చేరుకోవా లని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ శ్రమ, సృజనాత్మకత వారిని సమాజంలో ముందుకు తీసుకెళ్తాయని తెలిపారు. అవకాశం, సమానత్వం సృజనాత్మకతతో ఎదగాలని ఆకాంక్షించారు. విశ్వవిద్యాలయానికి విద్యా రంగాల్లో , విద్యా ప్రమాణాలు నెలకొల్పాలని తెలిపారు.శాతవాహన విశ్వవిద్యాలయానికి న్యాక్, ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ దిశగా అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పేర్కొన్నారు.విద్యారంగం బోర్డు, చాక్ పీస్ లకే సమానంగా జీవించే సమాజమే నిజమైన అభివృద్ధి అని తెలిపారు. ప్రతిభ ఎక్కడైనా వికసి స్తుందని,భయాన్ని, అలసటను అధికమించి ముందుకు సాగాలని అన్నారు. కృషి తో ప్రతీ విద్యార్థి అభివృద్ధి సాధ్యమే అని అన్నారు. విద్యార్థి దశ నుండే సేవా మార్గాన్నిఅనుసరించా లని పిలుపునిచ్చారు. అనంతరం కలెక్టరేట్ చేరుకున్న గవర్నర్ మొదటగా పోలీస్ గౌరవ వందనం స్వీకరించి, డిపార్ట్మెంట్ వారీగా





విద్యార్థులకు పిలుపునిచ్చారు.శాతవాహన యూనివర్సిటీ రెండవ స్నాతకోత్సవానికి తెలంగాణ గవర్నర్, ఛాన్సలర్ జిష్ణుదేవ్ వర్మ హాజరయ్యారు. 25 మందికి పీహెచ్డీ పట్టాలతో పాటు 2018 నుంచి 2023 వరకు ప్రతిభ కనబ రిచిన 161 మంది విద్యార్థులకు బంగారు పతకాలు గవర్నర్ అందజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ విష్ణుదేవ్ వర్మ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం విద్యార్థులను విజయం దిశగా తీసుకెళుతుందని అన్నారు. విద్యార్థుల మేధాశక్తియే వారి ప్రయోగ శాలగా అభివర్ణించారు. విద్యార్థుల ఆలోచనలు, మాత్రమే పరిమితం కావద్దన్నారు.

ప్రస్తుతం విద్యా రంగం సాంకేతికతతో ముందుకు సాగుతుందని తెలిపారు. డిజిటల్ లెర్నింగ్ భౌగోళిక అవరోధాలను అవకాశాల మధ్య వ్యత్యాసాలను చెరిపివేసిందని తెలిపారు. ప్రతీ విద్యార్థి నైపుణ్యం, నిరంతర అభ్యాసాలె విజయానికి దోహదం చేస్తాయని అన్నారు. ప్రపంచ విజ్ఞానాన్ని ఆహ్వానించాలని, ఆధునిక సాంకేతిక నైపుణ్యాలను అందిపుచుకోవాలి అని వివరించారు. తెలంగాణ మట్టి పరిమళాన్ని మరువవద్దని పిలుపునిచ్చారు. అందరూ ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించారు. అనంతరం వందేమాతర గేయంతో కార్యక్రమాన్ని ప్రారంభించగా తదనంతరం బాలభవన్ విద్యార్థుల శాస్త్రీయ నృత్యం, అంద విద్యార్థుల పాటలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సెక్రట రి దానకిషోర్, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సీపీ గౌస్ ఆలం,అదనపు కలెక్టర్ లు అశ్విని తానాజీ వాకాడే లక్ష్మి కిరణ్ మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ జిల్లా ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## గవర్నర్ పర్యటన : బిసి నాయకుల ముందస్తు అరెస్టు

చొప్పదండి, నవంబర్ 7 (ప్రజా జ్యోతి):
కరీంనగర్లో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పర్యటన నేపథ్యంలో బీసీ సంఘాల నాయకులను పోలీస్ లు శుక్రవారం ముందస్తు అరెస్టు చేశారు. కాగా గవర్నర్ శాతవాహన యూనివర్సిటీకి సంబంధించిన 2 వ స్నాతకొత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వస్తున్న విషయం విధితమే.



గవర్నర్ వస్తే తమను ముందస్తుగా అరెస్టు చేయడం ఏంటని ప్రజాస్వామ్యంలో నిరసనలు, ధర్నాలు తెలుపు హక్కు అందరికీ ఉందని జిల్లా బిసి సంఘం ఉపాధ్యక్షులు ఆకుల సురేష్, చొప్పదండి మండల బీసీ సంఘం అధ్యక్షులు ఏగొల్లపు రాజకుమార్ అన్నారు.

## ఐపీఎస్ పాఠశాలలో ఘనంగా వందేమాతరం గీతాలాపన......

సుల్తానాబాద్, నవంబర్ 07 (ప్రజా జ్యోతి ):
సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో ఘనంగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు.బంకించంద్ర ఛటర్జీ రచించిన జాతీయ గీతం 'వందేమాతరం' గీతం రాసి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల ప్రకారం శుక్రవారం



సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో ఉదయం 10 గంటలకు సామూహికంగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ వందేమాతర గేయం భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించిందని 1950 వ సంవత్సరంలో భారత రాజ్యాంగ సభ దీనిని భారత జాతీయ గీతంగా స్వీకరించిందని అన్నారు. ఈ గేయం భారతీయులలో దేశభక్తిని,ఐక్యతా భావాన్ని రగిలించి స్వాతంత్ర్య పోరాటంలో ప్రజలను ఏకతాటిపైకి తెచ్చిందన్నారు.
ఉద్యమకారులకు ఇది ఒక ప్రధాన ప్రేరణగా నిలిచిందని, వారిలో విప్లవ స్ఫూర్తిని నింపి, అహింసాయుత పోరాటానికి సిద్ధం చేసిందన్నారు.జాతీయ గీతం చారిత్రక నేపథ్యం, ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జాతీయ గౌరవాన్ని, ఐక్యతను పెంపొందించిన వందే మాతరం గీతం

జమ్మికుంట, నవంబర్07 ( ప్రజాజ్యోతి ):
జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో వందేమాతర గీతం మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ ఆధ్వర్యంలో సామూహికంగా ఆలపించారు. ఆయన మాట్లాడుతూ.. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి ఇప్పటికీ జాతీయ గౌరవాన్ని, ఐక్యతను పెంపొందిస్తున్న వందేమాతర గీతం 150 సంవత్సరాల పూర్తి చేసుకుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, బంకిం చంద్ర చటర్జీ రచించిన వందేమాతరం గీతం మున్సిపల్ సిబ్బంది తో కలిసి సామూహికంగా ఆలపించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, జే ఏ ఓ రాజశేఖర్ రెడ్డి, ఏఈ వికాస్, సీనియర్ అసిస్టెంట్ వాణి, భాస్కర్, శ్రీనివాస్, సానిటరి ఇన్స్పెక్టర్ సదానందం, వార్డ్ ఆఫీసర్లతో పాటు పారిశుధ్య కార్మికులు పలువురు పాల్గొన్నారు.










## ఘనంగా వందేమాతరం గేయాలపన

హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి నవంబర్ – 07 (ప్రజాజ్యోతి)
దేశ స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో బంకించంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం గేయం 150 ఏండ్లు అయిన సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో వందేమాతరం గేయాలపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.వందే మాతరం గేయాలపన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు హాజరై, గీతాలాపన చేశారు. కార్యక్రమంలో ఏవో రాంరెడ్డి, సీపీఓ శ్రీనివాసాచారి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ పర్యటన బిసి నాయకుల ముందస్తు అరెస్టు

ఇల్లందకుంట,నవంబర్07 ( ప్రజాజ్యోతి ):
కరీంనగర్ లో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పర్యటన నేపథ్యంలో బీసీ సంఘాల నాయకులను ఇల్లందకుంట పోలీస్ లు శుక్రవారం ముందస్తు అరెస్టు చేశారు. గవర్నర్ శాతవాహన యూనివర్సిటీకి సంబంధించిన 2 వ స్నాతకొత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వస్తున్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని వారిని అరెస్టు చేశారు.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిన 42 శాతం బీసీ రిజర్వేషన్ యధావిధిగా కొనసాగించాలని బిసి సంఘాల నాయకులు గవర్నర్ ని అడ్డుకుంటారనే ముందస్తు సమాచారంతో వారిని అరెస్టు చేసినట్లు ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు. గవర్నర్ వస్తే తమను ముందస్తుగా అరెస్టు చేయడం ఏంటని ప్రజాస్వామ్యంలో నిరసనలు, ధర్నాలు తెలుపే హక్కు అందరికీ ఉందని బీసీ సంఘం మండల అధ్యక్షుడు మోత్కూరు శ్రీనివాస్ అన్నారు. ముందస్తుగా అరెస్టు అయిన వారిలో మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మోత్కూరు శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శి జంపాల రితీష్, ఉపాధ్యక్షులు తోడేటి మధుకర్ గౌడ్, కారింగుల రాజేందర్, కోశాధికారి చింతల కౌశిక్ , మురహరి రాజు, మేకల తిరుపతి, నల్లగొండ రాజు, గుండారపు సాయి, తోట రాజు, గడ్డి గోవర్ధన్, గైకోడి రాజు, గంధం రవీందర్, శ్రావణ్,



హరికృష్ణ, రమేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయి పర్యటనలు విద్యార్థుల్లో ఆసక్తి - జ్ఞానాన్ని పెంపొందిస్తాయి

వివేకానంద హైస్కూల్ కరస్పాండెంట్ - ప్రధానోపాధ్యాయులు : గడీల ప్రసాద్- సృజన

వేములవాడ, నవంబర్ 7 (ప్రజా జ్యోతి)
వేములవాడ పట్టణంలోని వివేకానంద హై స్కూల్ ఆధ్వర్యంలో శుక్రవారం 6– 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులను పట్టణ పోలీస్ స్టేషన్ సందర్శన, ప్రైమరీ స్కూల్ విద్యార్థులను స్థానిక మున్సిపల్ పార్కు, కూరగాయల మార్కెట్కు తీసుకెళ్లి సందర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు గడీల సృజన మాట్లాడుతూ "పాఠ్యపుస్తకాలకే పరిమితమై కాకుండా విద్యార్థులు ప్రత్యక్ష అనుభవం ద్వారా కూడా నేర్చుకోవాలనే ఉద్దేశ్యంతో పోలీస్ స్టేషన్లో శాంతిభద్రతల పై పోలీస్ వ్యవస్థ అవలంబిస్తున్న తీరు,మున్సిపల్ పార్కులో ప్రకృతి సౌందర్యం,మొక్కల ప్రాముఖ్యత గురించి తెలుసుకోవడం,కూరగాయల మార్కెట్లో వ్యాపారం ఎలా జరుగుతుందో గమనించడం ద్వారా వారికి సామాజిక అవగాహన పెరుగుతుందని, ఇలాంటి విద్యా పర్యటనలు విద్యార్థులలో ఆసక్తి,జ్ఞానాన్ని పెంచుతాయి," అని తెలిపారు.



ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## 15వ బెటాలియన్ లో ఘనంగా వందేమాతరం గీతాలపన

సత్తుపల్లి, నవంబర్07(ప్రజా జ్యోతి):
మండల పరిధి లోని గంగారం గ్రామంలో గల 15వ ప్రత్యేక పోలీసు పటాలము నందు వందేమాతర గీతాలపన కార్యక్రమము ఘనంగా శు



క్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పటాలపు కమాండెంట్ ఏ.అంజయ్య పాల్గొని జాతీయ గీతం రచించి నేటికీ 150 ఏళ్ళు పుర్తవుతున్న సంధర్భముగా, కేంద్ర ప్రభుత్వపు ఆదేశాల మేరకు జాతీయ గీతాన్ని అందరూ ఆలపించారు. అనంతరం ముఖ్య అతిధి మాట్లాడుతూ వందేమాతర గీతం భారత జాతీయ గీతంగా మాత్రమే కాకుండా, స్వతంత్ర ఉద్యమలో ఒక నినాదంగా మరియు స్ఫూర్తి కి ఛిహనంగా కూడా ఉపయోగపడిందని అన్నారు. ఈ కార్యక్రమానికి పటలపు సహాయ దళాధిపతులు శ్రీధర్ రాజా , రంగారెడ్డి, ఆర్ ఐ లు, ఆర్.ఎస్.ఐ లు పటాలపు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల సంఘానికి మైక్ సెట్ వితరణ

సత్తుపల్లి నవంబర్07(ప్రజా జ్యోతి)
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘానికి ఆ సంఘ సీనియర్ నాయకులు మట్టపర్తి సత్యనారాయణ, జి.జగన్మోహనరావు మైక్ సెట్ శుక్రవారం వితరణ చేసారు. పదిహేను వేల రూపాయల విలువగల



మైక్ సెట్ ను ఇరువురు కలసి సంఘ అధ్యక్ష, కార్యదర్శులు కేశవరెడ్డి, ప్రకాశరావు లకు అందచేశారు. ఈ సందర్భంగా దాతలను సంఘ నాయకులు అభినందించారు. అనంతరం వందేమాతర గీత బృందాలాపన బంకించంద్ర ఛటోపాధ్యాయ వందేమా తరం గీతాన్ని రచించి నూట యాభై సంవత్సరాల పూర్తయిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సామూహిక బృంద గానాన్ని నిర్వహించారు. బంకించంద్ ది 07 నవంబర్1875 వ తేదీన వందేమాతర జాతీయ గీతాన్ని రచించి, స్వాతంత్ర్య ఉద్యమానికి అంకితం చేసారు. సంఘ నాయకులు కేశవరెడ్డి, ప్రకాశరావులు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమాన్ని వందేమాతర గీతం ఉధ్రూతలూగించి,ఉద్యమకారులలో దేశవ్యాప్తంగా స్ఫూర్తిని రగిలించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు సాంబశివరెడ్డి,బాల వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, గంగారత్నం,కమలకుమారి, రవిమోహన్,వెంకటేశ్వరరావు, సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా వర్క్ షాప్ ఉద్యోగులు,అధికారులు, నాయకుల సంతాపం...

కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 7 – ప్రజాజ్యోతి:
కొత్తగూడెం ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ లో శుక్రవారం రోజున ఐఎన్టీయూసీ నాయకులు అల్లి విల్సన్ మృతి పట్ల వర్క్ షాప్ డిజిఎం క్రిస్టఫర్ ఆధ్వర్యంలో సంతాప సభ ఏర్పాటు చేయడమైనది. సంతాప సభ



కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ... ఏరియా వర్క్ షాప్ నందు జనరల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూ, జూనియర్ అసిస్టెంట్ ఎగ్జామ్ రాసి ఇదే వర్క్ షాప్ లో జూనియర్ అసిస్టెంట్ గా ప్రమోషన్ తీసుకొని వర్క్ షాప్ ఉద్యోగుల ప్రమోషన్, ఇంక్రిమెంట్లను ఎప్పటికప్పుడు తెప్పిస్తూ ఉద్యోగులకు కావలసిన సహాయ సహకారాలు అందిస్తూ చాలా మంచి పేరు తెచ్చుకున్నారు, వారు లేని లోటు ఎవరు తీర్చాలేరని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, వర్క్ షాప్ ఇంజనీర్స్ బి. శంకర్,టి అనిల్, ఏ. ఉపేందర్ బాబు, ఐఎన్టీయూసి ఫిట్



కార్యదర్శి ఎండి సత్తార్ పాష, ఎఐటియుసి ఫిట్ కార్యదర్శి మధు కృష్ణ, ఐఎన్టియుసి నాయకులు ఐమన్స్, ఎస్డి యాకుబుద్దీన్, సూపర్వైజర్స్ బి వెంకటరాం, రోషన్, భానుచందర్, శ్రీకాంత్ శర్మ,ఎస్.రామచంద్రరావు, చందులాల్,బాబుదిన్, టిఆర్ఎస్ రాజు, సలిగంటి శ్రీనివాస్, కరుణాకర్, మమ్మద్ గౌస్, జివిఎల్ శ్రీనివాస్, సిహెచ్ నరేష్, సమ్మయ్య మోహన్ రావు, అధర్ గుమ్మడి మురళి, వీరయ్య, హరీష్, నరసింహారావు, కాగితం కృష్ణ, శ్రీమన్నారాయణ, అలీ బేగ్, అల్తాఫ్, సత్యనారాయణ, వై.ఈశ్వరరావు, జాన్ కెనడి, శివరాం, శ్రీనివాస్, దుర్గ ప్రసాద్, ఎండి రహీం, మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొని వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.

# తుమ్మల యుగంధర్ మానవతా హస్తం

### ముంపు బాధిత విద్యార్థులకు అండగా ఆపద్బాంధవుడిగా నిలిచిన నేత

## నోట్ బుక్స్, బ్యాగులు పంపిణీ, చిన్నారులతో సహపంక్తి భోజనం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక ఇటీవల అకాల వర్షాల ప్రభావంతో జలగం నగర్ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ ముంపునకు గురై విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భవనం నీటిలో మునిగిపోవడంతో పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని కలిసి స్కూల్‌ను సురక్షిత ప్రాంతానికి మార్చమని విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన మంత్రి గారు పాఠశాలను అరెంపులలోని మహమ్మదీయ కాలేజీ వద్దకు తరలించారు. విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ తక్షణ చర్యలు తీసుకోవడంతో తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు, స్థానికుల మన్ననలు పొందింది. ఆ సందర్భంలో పాఠశాల మౌలిక సదుపాయాల మెరుగుదల అవసరాన్ని కూడా గుర్తించారు. ఆ అవసరాన్ని తీర్చడానికి ముందుకు వచ్చినవారు కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ తుమ్మల యుగంధర్.తుమ్మల యువసేన ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం డాక్టర్ తుమ్మల యుగంధర్ గారు వరదల కారణంగా నష్టపోయిన విద్యార్థుల కోసం తన సొంత ఖర్చుతో నోట్



బుక్స్ అందజేశారు. ఆయన ఆప్యాయతకు కృతజ్ఞతగా పాఠశాల యాజమాన్యం యుగంధర్ గారిని పాఠశాలకు ఆహ్వానించింది. శుక్రవారం ఆయన పాఠశాలకు వెళ్లి విద్యార్థులను స్వయంగా పలకరించారు. తుమ్మల యువసేన తరపున 250 స్కూల్ బ్యాగ్స్‌ను విద్యార్థులకు అందజేశారు. ఒక్కొక్కరితో మాట్లాడి పరిస్థితిని తెలుసుకున్నారు.తల్లిదండ్రులు,ఉపాధ్యాయులతో మాట్లాడి విద్యా ప్రమాణాల పెంపుకు సూచనలు చేశారు. పాఠశాల వాతావరణంలో ఉత్సాహం నింపుతూ యుగంధర్ మాటలు పిల్లల్లో కొత్త ఆశను నింపాయి. సేవే ధర్మమని ఆయన ప్రవర్తనతో చూపించారు.మాటల్లో కాదు, మానవత్వంలో మమకారం పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులతో సహపంక్తి భోజనం చేసిన యుగంధర్ గారు పిల్లలకు మానవత్వ పాఠం నేర్పారు. భోజన సమయంలో పిల్లలతో ముచ్చటిస్తూ వారి కలలను తెలుసుకున్నారు. “మీరు బాగా చదివి మంచి స్థాయిలో నిలవాలి.అని ప్రోత్సాహపరిచారు. ఆయన సాన్నిహిత్యం చూసి పిల్లలు ఆనందంతో కళకళలాడారు.ఉపాధ్యాయులు,యాజమాన్యం ఆయన వినమ్రతను ప్రశంసించారు.స్థానికులు కూడా ఆయన సానుభూతి దృష్టిని




కొనియాడారు. పిల్లల భవిష్యత్తు కోసం అవసరమైన వసతులు కల్పిస్తామని యుగంధర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భం పాఠశాల చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందనే అభిప్రాయం వ్యక్తమైంది.చదువు మీకు ఆయుధం భవిష్యత్తు మీ చేతుల్లోనే విద్యార్థులతో మాట్లాడుతూ యుగంధర్ గారు “మీకు ఏం కావాలన్నా, నా సహాయం మీతో ఉంటుంది” అని భరోసా ఇచ్చారు.పరీక్షల్లో మంచి మార్కులు సాధించి పాఠశాలకు,తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు గౌరవం తేవాలి” అని పిలుపునిచ్చారు. ఆయన మాటలు విద్యార్థుల్లో ధైర్యాన్ని నింపాయి.విద్యే మన జీవితానికి పునాది,మీరు చదువులో రాణించాలి.అని సూచించారు. పాఠశాల యాజమాన్యం ఆయన సహాయానికి కృతజ్ఞతలు తెలిపింది. స్థానిక ప్రజలు కూడా ఆయన సేవా దృక్పథాన్ని ప్రశంసించారు. యుగంధర్ సందర్శన విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని రేకెత్తించింది. పాఠశాల ఆనంద వాతావరణంలో మార్మోగింది.

తుమ్మల యుగంధర్ మానవతా హస్తం
ముంపు బాధిత విద్యార్థులకు అండగా ఆపద్బాంధవుడిగా నిలిచిన నేత
నోట్ బుక్స్, బ్యాగులు పంపిణీ, చిన్నారులతో సహపంక్తి భోజనం
ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:
స్థానిక ఇటీవల అకాల వర్షాల ప్రభావంతో జలగం నగర్ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ ముంపునకు గురై విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భవనం నీటిలో మునిగిపోవడంతో పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని కలిసి స్కూల్‌ను సురక్షిత ప్రాంతానికి మార్చమని విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన మంత్రి గారు పాఠశాలను అరెంపులలోని మహమ్మదీయ కాలేజీ వద్దకు తరలించారు. విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ తక్షణ చర్యలు తీసుకోవడంతో తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు, స్థానికుల మన్ననలు పొందింది. ఆ సందర్భంలో పాఠశాల మౌలిక సదుపాయాల మెరుగుదల అవసరాన్ని కూడా గుర్తించారు. ఆ అవసరాన్ని తీర్చడానికి ముందుకు వచ్చినవారు కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ తుమ్మల యుగంధర్.తుమ్మల యువసేన ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం డాక్టర్ తుమ్మల యుగంధర్ గారు వరదల కారణంగా నష్టపోయిన విద్యార్థుల కోసం తన సొంత ఖర్చుతో నోట్ బుక్స్ అందజేశారు. ఆయన ఆప్యాయతకు కృతజ్ఞతగా పాఠశాల యాజమాన్యం యుగంధర్ గారిని పాఠశాలకు ఆహ్వానించింది. శుక్రవారం ఆయన పాఠశాలకు వెళ్లి విద్యార్థులను స్వయంగా పలకరించారు. తుమ్మల యువసేన

తరపున 250 స్కూల్ బ్యాగ్స్‌ను విద్యార్థులకు అందజేశారు. ఒక్కొక్కరితో మాట్లాడి పరిస్థితిని తెలుసుకున్నారు.తల్లిదండ్రులు,ఉపాధ్యాయులతో మాట్లాడి విద్యా ప్రమాణాల పెంపుకు సూచనలు చేశారు. పాఠశాల వాతావరణంలో ఉత్సాహం నింపుతూ యుగంధర్ మాటలు పిల్లల్లో కొత్త ఆశను నింపాయి. సేవే ధర్మమని ఆయన ప్రవర్తనతో చూపించారు.మాటల్లో కాదు, మానవత్వంలో మమకారం పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులతో సహపంక్తి భోజనం చేసిన యుగంధర్ గారు పిల్లలకు మానవత్వ పాఠం నేర్పారు. భోజన సమయంలో పిల్లలతో ముచ్చటిస్తూ వారి కలలను తెలుసుకున్నారు. “మీరు బాగా చదివి మంచి స్థాయిలో నిలవాలి.అని ప్రోత్సాహపరిచారు. ఆయన సాన్నిహిత్యం చూసి పిల్లలు ఆనందంతో కళకళలాడారు.ఉపాధ్యాయులు,యాజమాన్యం ఆయన వినమ్రతను ప్రశంసించారు.స్థానికులు కూడా ఆయన సానుభూతి దృష్టిని కొనియాడారు. పిల్లల భవిష్యత్తు కోసం అవసరమైన వసతులు కల్పిస్తామని యుగంధర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భం పాఠశాల చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందనే అభిప్రాయం వ్యక్తమైంది.చదువు మీకు ఆయుధం భవిష్యత్తు మీ చేతుల్లోనే విద్యార్థులతో మాట్లాడుతూ యుగంధర్ గారు “మీకు ఏం కావాలన్నా, నా సహాయం మీతో ఉంటుంది” అని భరోసా ఇచ్చారు.పరీక్షల్లో మంచి మార్కులు సాధించి పాఠశాలకు,తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు గౌరవం తేవాలి” అని పిలుపునిచ్చారు. ఆయన మాటలు విద్యార్థుల్లో ధైర్యాన్ని నింపాయి.విద్యే మన జీవితానికి పునాది,మీరు చదువులో రాణించాలి.అని సూచించారు. పాఠశాల యాజమాన్యం ఆయన సహాయానికి కృతజ్ఞతలు తెలిపింది. స్థానిక ప్రజలు కూడా ఆయన సేవా దృక్పథాన్ని ప్రశంసించారు. యుగంధర్ సందర్శన విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని రేకెత్తించింది. పాఠశాల ఆనంద వాతావరణంలో మార్మోగింది.

## ఉచిత కంటి శిబిరానికి అనూహ్య స్పందన..

కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 7 – ప్రజాజ్యోతి:
రాజ్ మొహమ్మద్ జాన్ బీ స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపకులు ఎం.డి రజాక్ అండ్ బ్రదర్స్ రుద్రంపూర్ సహకారంతో జెడ్పి హై స్కూల్ రుద్రంపూర్ నందు శుక్రవారం ఉచిత కంటి శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఖమ్మం శరత్ మాక్సివిజన్, హైదరాబాద్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉదయం నుండి సాయంత్రం వరకు జెడ్పి హై



స్కూల్ రుద్రంపూర్ నందు ఉచితంగ మెగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది, ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజు, హ్యాండ్లూమ్ టెక్స్టైల్ అడిషనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఆఫ్రిద్, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, యూనియన్ బ్యాంక్ మేనేజర్ రాము పాల్గొని, వారి చేతుల మీదుగా ఉచిత కంటి పరీక్షలు ప్రారంభించడమైనది. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ చైర్మన్ పాషా జునైద్, ఫాతిమా రజాక్, అభిలాష్, జడ్పీ హైస్కూల్ ఇన్చార్జి లక్ష్మి, ఐఎన్టియుసి నాయకులు ఎస్కే గౌస్, ఎండి సత్తార్ పాష, భీముడు, పోచం శ్రీనివాస్, మోహన్ రెడ్డి, ప్రభాకర్, దాసరి రవీందర్, పంచాయతీ సెక్రెటరీ నరేందర్, నాగరాజు, కుమార్, బడే రమేష్, కొలిపాక సత్యనారాయణ, సి.డి రమేష్, జక్కుల సత్యనారాయణ, చిరంజీవి, రాజేశ్వరరావు, రాము, రవి, కొలుగురి శ్రీనివాస్,ఈశ్వర్, హరీష్, రామ్ సందీప్, రవి, హరి, శివ, రాజేష్, ప్రదీప్, కసర్ల సమ్మయ్య, కొలుగురి వెంకటస్వామి, బడే రమేష, వెంకటేశ్వర్లు, రాజేశ్వరరావు, రాజశేఖర్, రామారావు, మిత్రులు, శ్రేయోభిలాషులు రుద్రంపూర్, గౌతమ్ పూర్,ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## చైతన్యం డ్రగ్స్ పై ‘ యుద్ధం’ పై పోలీసుల 2కె రన్

### ఉత్సాహంగా పాల్గొన్న పోలీసులు, యువత, ప్రజలు

### డ్రగ్స్ నిర్మూలనకు యుద్ధం చేద్దాం: డిఎస్పి

ఇల్లెందు, నవంబర్ 7, ప్రజాజ్యోతి:
డ్రగ్స్ నిర్మూలనకు జిల్లాలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చైతన్యం డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 2కే రన్ నిర్వహించారు. పట్టణంలోని జెకె నుంచి కొత్త బస్టాండ్ వరకు ఈ 2కే రన్ లో ఇల్లందు సబ్ డివిజన్



పోలీసులు, యువత, ప్రజలు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి చంద్రభాను మాట్లాడుతూ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు చేపడుతున్న డ్రగ్స్ నిర్మూలనలో భాగంగా చేపట్టిన చైతన్యం డ్రగ్స్ పై యుద్ధం కార్యక్రమాల్లో భాగంగా యువత ప్రజలు విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. డ్రగ్స్ సేవించడంతోపాటు విక్రయించడం సరఫరా చేయడం చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత విద్యార్థులు డ్రగ్స్ కు బానిసలై జీవితాలను అంధకారంలోకి నెట్టుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు, టేకులపల్లి, గుండాల సిఐలు తాటిపాముల సురేష్, బత్తుల సత్యనారాయణ, టి రవీందర్, ఎస్సైలు సూర్య, శ్రీనివాస్ రెడ్డి, హసీనా, నాగుల్ మీరా, పోలీస్ సిబ్బంది, వివిధ వర్గాల ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాదాలు జరుగుతున్న.. పట్టించుకోరే..?

### గెలిపిస్తే.. గాలికి వదిలేశారు

### పంచుకోవడం, దాచుకోవడం తప్ప అభివృద్ధి పట్టదా..?

### ప్రజా సమస్యలు పరిష్కరించకపోతే పోరాటం తప్పదు

### బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే మెచ్చా

అశ్వారావుపేట, నవంబర్ 07, ప్రజాజ్యోతి :
ప్రజలు నమ్మకం పెట్టుకుని ఓట్లు వేసి గెలిపిస్తే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, వారిని గాలికి వదిలేసారని పంచుకుందాం...దాచుకుందాం అనే ఆలోచన తప్ప అభివృద్ధి చేయాలన్న తలంపే లేదని అశ్వారావుపేట మాజీ శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మెచ్చా నాగేశ్వరరావు మండిపడ్డారు. పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రాగా కాంతారావు పిలుపుమేరకు మాజీ ఎమ్మెల్యే మెచ్చా ఆధ్వర్యంలో నియోజకవర్గంలోనే 5 మండలాల నాయకులు అశ్వారావుపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడించారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మెచ్చా మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలో అభివృద్ధి పేరుతో అరాచకంగా వ్యవహరిస్తున్నారని రూ.23 కోట్లతో సెంట్రల్ లైటింగ్ పనులకు





అప్పటి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే రెండు సంవత్సరాలు దాటిన ఆ పనులు పూర్తి చేయలేకపోయారన్నారు. పట్టణంలోని నివసించే ప్రజలు, వ్యాపారస్తులు చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చే వారు నిత్య నరకం చూస్తున్నారన్నారు. భారీ వాహనాల రాకపోకలతో ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోకపోవడం ఈ ప్రభుత్వ ప్రజాప్రతినిధులకే చెల్లిందన్నారు. గిరిజన గ్రామాలలో చెత్త సేకరించే ట్రాక్టర్ల ను కూడా నడప లేకపోవడం, కనీస అవసరాలు అయినా మంచినీరు, వీధిలైట్లు వంటి వాటిని కూడా అందించే పరిస్థితిలో ప్రభుత్వం లేకపోవడం సిగ్గుచేటన్నారు. మణుగూరులో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, భయానక వాతావరణం సృష్టించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ ప్రజలలో విశ్వాసనీయతను కోల్పోతుందని వారే బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. గత ప్రభుత్వంలో మంజూరై మొదలైన పనులను వెంటనే పూర్తి చేయాలని మీరు కొత్త పనులను ప్రారంభించకపోయినా అప్పటి పనులు పూర్తి చేయకపోతే పోరాటం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలానగర్ పోలీస్ స్టేషన్ లో 'వందే మాతరం' 150 ఏళ్ల సంస్మరణోత్సవం

**నేటికీ దేశ కీర్తిని, ఐక్యతను పెంపొందిస్తున్న మన జాతీయ గేయం వందేమాతరం**

**జాతీయ గేయాన్ని దేశభక్తికి శాశ్వత చిన్నంగా నిల్చలా చేసింది బంకించంద్ర ఛటర్జీ**

**బాలానగర్ సిఐ నర్సింహా రాజు**

బాలానగర్, నవంబర్ 07 (ప్రజా జ్యోతి) : జాతీయ గేయం 'వందేమాతరం' 150వ సంస్మరణ కార్యక్రమాన్ని బాలానగర్ పోలీస్ స్టేషన్ లో సీఐ నర్సింహా రాజు నేతృత్వంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్



ఆవరణలో సిబ్బందితో కలిసి సీఐ 'వందే మాతరం' పూర్తి గేయాన్ని సామూహికంగా ఆలపించారు. అనంతరం బంకించంద్ర ఛటర్జీ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు సరితా రెడ్డి, హాజీ మియా, వినోద్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు. బాలానగర్ సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ 2025తో వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తయ్యాయని, స్వాతంత్ర్యోద్యమానికి స్ఫూర్తినిచ్చి.. నేటికీ దేశ కీర్తిని, ఐక్యతను పెంపొందిస్తున్న చిరతరమైన ఈ గేయానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంస్మరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు. మన జాతీయ గేయం 'వందే మాతరా'న్ని 1875 నవంబరు 7న అక్షయ నవమి శుభ వేళ బంకించంద్ర ఛటర్జీ రచించారని.. బలానికి, శ్రేయస్సుకు, దైవత్వానికి స్వరూపంగా మాతృభూమిని కీర్తించే ఈ గేయం.. దేశ ఐక్యత, ఆత్మగౌరవ స్ఫూర్తికి కవితాత్మక వ్యక్తీకరణ అనతికాలంలోనే ఇది దేశభక్తికి శాశ్వత చిహ్నంగా నిలిచిందన్నారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో భాగంగా మున్నూరు కాపు కాపు ఆత్మీయ సమావేశం

కూకట్ పల్లి, నవంబర్ 07 (ప్రజా జ్యోతి) : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ అధ్యక్షుడు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ అన్నారు. గురువారం మోతినగర్ కమ్యూనిటీ హాల్ జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో భాగంగా మోతి నగర్ కమ్యూనిటీ హాల్లో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి లంకల



దీపక్ రెడ్డి ని గెలిపించటానికి బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో మున్నూరు కాపు, కాపు ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్, విశిష్ట అతిధి గా జనసేన పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గం ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమకుమార్ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ జనసేన పార్టీ బీజేపీతో కలసి జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో విజయం సాధించేందుకు అన్ని స్థాయిల్లో కృషి చేస్తోంది. ఈసారి ఉమ్మడి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ని నవంబర్ 11న జరిగే ఉప ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన కో ఆర్డినేటర్లు, ప్రెసిడెంట్లు, జనసేన నాయకులు, కార్యకర్తలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

**చట్టబద్ధమైన దంపతులకు మాత్రమే గదులు ఇవ్వాలి**

**కూకట్ పల్లి లాడ్జి మేనేజర్ల కు కూకట్ పల్లి సిఐ సుబ్బారావు సూచనలు**

కూకట్ పల్లి, నవంబర్ 07 (ప్రజా జ్యోతి) : కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని లాడ్జ్ ఓనర్స్ కి మేనేజర్లు కు కూకట్ పల్లి సీఐ సుబ్బారావు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. సందర్భంగా సిఐ సుబ్బారావు మాట్లాడుతూ



అసాంఘిక కార్యకలపాలకు పాల్పడే వారికి, వారికి సహరించిన వారికి శిక్ష తప్పదని తెలిపారు. లాడ్జీలకు వచ్చే కస్టమర్ల పూర్తి వివరాలు, వారి ఐడి ప్రూఫ్ తీసుకోవాలని తెలియపరిచారు. అసాంఘిక కార్య కలపాలకు ఇవ్వమని ఎవరైనా ఇబ్బంది పెడితే తమ దృష్టికి తేవాలని తెలిపారు. పలు లాడ్జీలపై పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, లాడ్జి మేనేజర్లకు హెచ్చరికలు జారీ చేశారు. నిజమైన దంపతులు, చట్టబద్ధ కస్టమర్ల వివరాలు పరిశీలించి మాత్రమే గదులు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, లాడ్జి ఓనర్లు, మేనేజర్లు పాల్గొన్నారు.



## ఐకేపీ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు ప్రారంభం

**కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబించిన ఎపిడి జోజప్ప**

**రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు**

**ప్రభుత్వం అందించే మద్దతు ధరకు వరి ధాన్యం అమ్ముకోవాలి**

తలకొండపల్లి నవంబర్ 07 (ప్రజాజ్యోతి): రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం అందించే మద్దతు ధరకు ధాన్యాన్ని



అమ్ముకోవాలని ఎపిడి జోజప్ప అన్నారు. తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామంలో శుక్రవారం ఐకేపీ (ఇందిర క్రాంతి పథకం) ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ముఖ్య అతిథులుగా ఎపిడి జోజప్ప,డిపిఎం నర్సింహ్మా,ఎపిఎం రామస్వామి లు హాజరై వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం వడ్ల తేమ శాతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా



ఎపిడి జోజప్ప మాట్లాడుతూ...ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వ మద్దతు ధరను అందించడమే లక్ష్యంగా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. వడ్ల తేమశాతం 14%నుండి 17% ఉండేలా రైతులు చూసుకోవాలని సూచించారు.

దళారుల మోస పూరిత మాటలు నమ్మి అగం కావొద్దని రైతును కోరారు. వడ్ల ఏ గ్రేడ్ రకానికి రూ. 2389, కామన్ రకానికి రూ. 2369 ప్రభుత్వ మద్దతు ధర కల్పిస్తుందన్నారు. ధాన్యం కొనుగోలు రైతులకు ఇబ్బంది లేకుండా సీరియల్ పద్ధతిలో జరుగుతుందని ఒక్క బ్యాగ్ 41కెజి లెక్కన కొనుగోలు జరుగుతుందని ఆయన తెలిపారు. దీనితో పాటు రైతులకు బోనస్ రూ. 500 అందిస్తుందని పేర్కొన్నారు. ఎఈఓ సర్టిఫైడ్ చేసిన ధాన్యం మాత్రమే కొనుగోలు చేయాలని ఐకేపీ వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎపిడి జోజప్ప,డిపిఎం నర్సింహ్మా,ఎపిఎం రామస్వామి సిసిలు దీప,శ్రీశైలం, రాములు,విజయలక్ష్మి, ఎమ్ఎమ్ఎస్ అధ్యక్షులు మల్లమ్మ, గ్రామ మహిళ సంఘం అధ్యక్షులు శిరీష, శివజ్యోతి విఓఎలు స్వప్న, విజయ, నరసింహ తదితరులు ఉన్నారు.

## జూబ్లీహిల్స్‌లో అధికార దుర్వినియోగం

మొదటిపేజీ తరువాయి..

ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ.. అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. అధికార పార్టీకి అనుకూలంగా పోలీసులు వ్యవహరిస్తున్నారని.. ఈ నేపథ్యంలో కేంద్ర బలగాల ఆధ్వర్యంలో ఈ ఉపఎన్నికను నిర్వహించాలని ఈసీని కోరినట్లు ఆయన తెలిపారు. శుక్రవారం న్యూఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘం ఉన్నతాధికారులతో బీఆర్ఎస్ ఎంపీలు కె.ఆర్.సురేష్ రెడ్డి, దామోదర్ రావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఈ ఉప ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు వ్యవహరిస్తున్న తీరును వారికి వివరించి.. ఫిర్యాదు చేశారు. అనంతరం విలేకర్లతో ఎంపీ కె.ఆర్.సురేష్ రెడ్డి మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారని.. దాంతో అక్కడ మహిళా అధికారులను నియమించాలని సీఈసీని కోరినట్లు తెలిపారు. అలా కాకుంటే దొంగ ఓట్లు వేసే అవకాశం ఉందని ఈ సందర్భంగా ఆందోళన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత మాగంటి గోపినాథ్ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అనివార్యమైంది. నవంబర్ 11వ తేదీన ఈ ఉప ఎన్నిక జరగనుంది. బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు.. తమ తమ అభ్యర్థులను రంగంలోకి దింపాయి. ఈ ఉప ఎన్నికల్లో గెలుపు కోసం ఆయా పార్టీలు పక్కా వ్యూహాత్మకంగా ముందుకు వెళ్తున్నాయి. ఆ క్రమంలో అధికార పార్టీ హామీల వర్షం కురిపిస్తోంది. ఇక ప్రతిపక్షలు బీఆర్ఎస్, బీజేపీలు.. అధికార పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయలేదంటూ విమర్శలు గుప్పిస్తున్నాయి. దీంతో ఈ మూడు పార్టీలు ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకుంటున్నాయి. అయితే అధికార కాంగ్రెస్ పార్టీ ఈ ఉపఎన్నికల్లో గెలుపును ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అందుకోసం మంత్రులు, అగ్రనేతలను ఈ నియోజకవర్గంలోని డివిజన్లకు ఇన్‌ఛార్జ్‌లుగా నియమించి.. గెలుపు కోసం కృషి చేయాలని పార్టీ అధిష్ఠానం ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది.

## వందేమాతరంతో ఆత్మవిశ్వాసం

మొదటిపేజీ తరువాయి..

150వ స్మారకోత్సవంలో పాల్గొన్న ప్రధాని మోదీ మాట్లాడారు. స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్ల మంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి శుక్రవారంతో 150 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ఏడాది పొడవునా కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం




నిర్ణయించింది. ఈ గేయాన్ని నవంబరు 7, 1875న బంకించంద్ర ఛటర్జీ రచించారు. ఈ గేయం.. తొలిసారి ఛటర్జీ రాసిన 'ఆనంద్ మఠ్' నవలలో ప్రచురితమైంది. వందేమాతరం గేయం ఒక స్వప్నం, ఒక సంకల్పం, ఒక మంత్రం అని ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. అది దేశమాత ఆరాధన, సాధన అని పేర్కొన్నారు. ఈ గేయం మనందరినీ పురాణ ఇతిహాసాల్లోకి తీసుకెళ్తుందని చెప్పారు. ఈ సామూహిక గేయాలాపన అద్భుత అనుభవం. ఒకే లయ, స్వరం, భావంతో గేయాలాపన హృదయాన్ని స్పందింపజేస్తుందని ప్రధాని అన్నారు. వందేమాతరం 150 ఏళ్ల స్మారకోత్సవాలు నిర్వహించుకుంటున్నామని, ఇవి దేశ ప్రజలకు ప్రేరణనిస్తాయని మోదీ అన్నారు. వందేమాతరం స్మారక స్టాంపు, నాణెం విడుదల చేశాం. ప్రతి గీతానికి ఒక మూలభావం, సందేశం ఉంటుంది. మన వందేమాతరం మూలభావం భారత్, మా భారతి అని పేర్కొన్నారు. ఇది దేశానికి ఒక ప్రార్థన లాంటిదన్నారు.. ఇది మనల్ని చరిత్రలోకి తీసుకెళుతుంది. ఇది మన భవిష్యత్తుకు ధైర్యాన్ని ఇస్తుంది. భారతీయులు సాధించలేని సంకల్పం లేదు. సాధించలేని లక్ష్యం లేదని మోడీ పేర్కొన్నారు. నవంబర్ 7 అనేది ఒక చారిత్రాత్మక రోజు అని.. వందేమాతరం ఆవిర్భవించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఘనంగా వేడుకలు జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం కోట్లాది మంది భారతీయుల్లో కొత్త శక్తిని ఉత్పత్తి చేస్తుందని చెప్పారు. వందేమాతరం 150వ వార్షికోత్సవం సందర్భంగా ప్రతి పౌరుడికి శుభాకాంక్షలు తెలిపారు. ఇక 1950లో భారతదేశం గణతంత్ర దేశంగా ఆవిర్భవించిన సందర్భంగా ఈ వందేమాతరం గేయాన్ని జాతీయ గేయంగా గుర్తించారు. ఇదిలా ఉంటే కేంద్ర ప్రభుత్వం ఈ 2025 సంవత్సరాన్ని 150 ఏళ్ల 'వందే మాతరం'గా పరిగణించింది. ఈ రోజు నుంచి వచ్చే ఏడాది 2026, నవంబర్ 7 వరకు దేశవ్యాప్తంగా వందేమాతరం జాతీయ గేయం సంస్మరణోత్సవాలను జరపాలని నిర్ణయించింది.

## నేటినుంచి తెరుచుకోనున్న కాలేజీలు

మొదటిపేజీ తరువాయి..

ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్కతో ప్రైవేట్ ఉన్నత విద్యాసంస్థల యాజమాన్యాలు శుక్రవారం జరిపిన చర్చలు విజయవంతమయ్యాయి. ప్రభుత్వ హామీతో సంతృప్తి చెందిన యాజమాన్యాలు తమ సమ్మెను



విరమించుకునేందుకు అంగీకరించాయి. దీంతో వేలాది మంది విద్యార్థులకు ఊరట లభించింది. అంగీకారం కుదరడంతో రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్ విద్యా సంస్థలు శనివారం తిరిగి తెరుచుకోనున్నాయి. శుక్రవారం సాయంత్రం కళాశాలల యాజమాన్యాల ప్రతినిధులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సమావేశమై, తమకు ప్రభుత్వం నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ రూపంలో సుమారు రూ. 1500 కోట్ల బకాయిలు రావాల్సి ఉందని ప్రస్తావించారు. వారి విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకున్న భట్టి విక్రమార్క, ప్రభుత్వం తరఫున కీలక హామీలతో సమస్యను సత్వరం పరిష్కరించారు. తమ ప్రభుత్వం ఇప్పటికే రూ. 600 కోట్లు విడుదల చేసిందని తెలియజేశారు. అంతేకాకుండా, తక్షణమే మరో రూ. 600 కోట్లు విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. మిగిలిన రూ. 300 కోట్లను కూడా త్వరలోనే విడుదల చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ విధంగా, యాజమాన్యాలు కోరిన పూర్తి బకాయిలను చెల్లించ దానికి ప్రభుత్వం మార్గం సుగమం చేసింది. ఈ క÷-రమంలో ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలతో ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలమయ్యాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో చర్చల అనంతరం బంద్ విరమిస్తున్నట్లు ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య ప్రకటించింది. రాష్ట్రవ్యాప్తంగా ఇంజినీరింగ్, ఫార్మసీ తదితర వృత్తి విద్యా కళాశాలలతో పాటు డిగ్రీ, పీజీ కళాశాలలను ఈనెల 3వ తేదీ నుంచి బంద్ కారణంగా మూతబడ్డాయి. ప్రభుత్వంతో కాలేజీల యాజమాన్యాలు జరిపిన చర్చలు సఫలం కావడంతో కళాశాలలు యథావిధిగా తెరుచుకోనున్నాయి. ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య ఛైర్మన్ రమేష్ బాబు, పలువురు ఉన్నతాధికారులు చర్చల్లో పాల్గొన్నారు. బకాయిల చెల్లింపుతో ప్రస్తుత సమస్య పరిష్కారమైనప్పటికీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపుల విషయంలో భవిష్యత్తులో ఇలాంటి ఆటంకాలు తలెత్తకుండా ఉండేందుకు ప్రభుత్వం దీర్ఘకాలిక ప్రణాళికను సిద్ధం చేస్తోంది. దీనిలో భాగంగా, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానంపై సమగ్రంగా అధ్యయనం చేసి, సకాలంలో పారదర్శకంగా చెల్లింపులు జరిగేలా కొత్త మార్గదర్శకాలను సూచించడానికి త్వరలోనే ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా ప్రభుత్వం శాశ్వత పరిష్కారాన్ని అమలు చేయనుంది.

## ఆదర్శ పాఠశాల అతిథి ఉపాధ్యాయ భర్తీకి ఆహ్వానం

-పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి వెల్లడి

తాండూరు నవంబర్ 7 ప్రజా జ్యోతి: వికారాబాద్ జిల్లా తాండూరు మండలం జిన్గుర్తి గ్రామ శివారులోని ఆదర్శ పాఠశాల, కళాశాలలో తాత్కాలిక పద్ధతిన అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి ఒక ప్రకటనలో వెల్లడించారు. అభ్యర్థులు యం కామ్, బిఈడి పూర్తిచేసిన అభ్యర్థులు పూర్తి వివరాలతో పాఠశాల సమయంలో ఈనెల 10 నాటికీ దరఖాస్తును పూర్తిచేసి సమర్పించేందుకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సంప్రదించాలని కోరారు. ఎంపికైనా అభ్యర్థులు తరగతి గదిలో స్వయంగా ప్రిన్సిపల్ ముందు డెమో తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు.

## పామాయిల్ లోడ్‌తో వెళ్తున్న డీసీఎం బోల్తా

గరిడేపల్లి,నవంబర్ 07(ప్రజా జ్యోతి): అతి వేగంతో వెళ్తున్న పామాయిల్ లోడ్ పల్టీ కొట్టిన సంఘటన శుక్రవారం రాత్రి సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని అప్పన్నపేట గ్రామ శివారులో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ కు చెందిన షేక్ అస్గర్ (40) హాలియా నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కృష్ణాజిల్లా హనుమాన్ జంక్షన్



సమీపంలోని అంపాపురం పామాయిల్ ఫ్యాక్టరీకి పామాయిల్ పంట లోడ్ ను డీసీఎం లో తరలిస్తుండగా అప్పన్నపేట గ్రామ శివారులో పల్టీ కొట్టింది. ఇటీవల పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను తప్పించే క్రమంలో ఆ వాహనం అదుపు తప్పి పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ అస్గర్ కు తలకు స్వల్ప గాయాలు కాగా 108 లో హుజూర్నగర్ లోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## మినిట్‌మ్యాన్-3 క్షిపణి ప్రయోగం

మొదటిపేజీ తరువాయి..

అనే ఖండాంతర బాలిస్టిక్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించింది. ఇది కేవలం ఆయుధ వ్యవస్థల విశ్వసనీయతను అంచనా వేయడానికి చేపట్టిన రొటీన్ పరీక్ష అని అధికారులు ప్రకటించినప్పటికీ, దీని వెనుక బలమైన వ్యూహాత్మక కారణాలు ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. యూఎస్ ఎయిర్ ఫోర్స్ గ్లోబల్ స్ట్రైక్ కమాండ్ ఈ ప్రయోగాన్ని ధ్రువీకరించింది. ఈ క్షిపణి సుమారు 7,500 కిలోమీటర్లు ప్రయాణించి, పసిఫిక్ మహాసముద్రంలోని మార్షల్ దీవుల సమీపంలో ఉన్న రోనాల్డ్ రీగన్ బాలిస్టిక్ మిస్సైల్ డిఫెన్స్ టెస్ట్ సైట్‌లోని లక్ష్యాన్ని కచ్చితత్వంతో ఛేదించిందని అధికారులు తెలిపారు. ఇది కేవలం వ్యవస్థల పనితీరు, వేగం, కచ్చితత్వాన్ని అంచనా వేయడానికి చేపట్టిన రొటీన్ పరీక్ష అని, ఇందులో ఎలాంటి అణు వార్‌హెడ్‌లు ఉపయోగించలేదని పెంటగాన్ స్పష్టం చేసింది. రష్యా, చైనా, పాకిస్థాన్ వంటి దేశాలు అణు పరీక్షలు నిర్వహిస్తున్నాయని, ఈ పోటీలో అమెరికా వెనుకబడకూడదన్న ఉద్దేశంతో అధ్యక్షుడు ట్రంప్ ఈ పరీక్షలకు ఆదేశించినట్లు తెలుస్తోంది. ఎలాంటి పేలుడు పదార్థాలతో కూడిన అణు పరీక్షలు నిర్వహించబోమని అమెరికా ఇంధన శాఖ స్పష్టం చేసినప్పటికీ, ఈ ప్రయోగం ప్రచ్ఛన్నయుద్ధ కాలం నాటి అణు పోటీని గుర్తుచేస్తోందని నిపుణులు



అంటున్నారు. మినిట్‌మ్యాన్-3 అమెరికా అమ్ములపొదిలో అత్యంత పురాతనమైన, భూమి నుంచి ప్రయోగించే ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి. 1970ల నుంచి ఇది సేవలో ఉంది. నిమిషం వ్యవధిలోనే ప్రయోగించగలదు కాబట్టే దీనికి ఆ పేరు వచ్చింది. ఇది సుమారు 13,000 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను కూడా ఛేదించగలదు. ప్రస్తుతం అమెరికా వద్ద ఇలాంటివి 400 క్షిపణులు ఉన్నాయి. 2030 నాటికి వీటి స్థానంలో కొత్త క్షిపణులను ప్రవేశపెట్టాలని అమెరికా యోచిస్తోంది. ఈ ప్రయోగం అణ్వాయుధాల భయానక విధ్వంసాన్ని మరోసారి గుర్తుచేస్తోంది. ప్రస్తుతం అమెరికా వద్ద ఉన్న అత్యంత శక్తిమంతమైన %దీ%83 అణు బాంబు సామర్థ్యం 1.2 మెగాటన్నులు. అంటే హిరోషిమా బాంబు కంటే 80 రెట్లు ఎక్కువ. ఇది ఒక నగరంపై పడితే 10-15 కిలోమీటర్ల పరిధిలోని ప్రతిదీ బూడిదైపోతుంది. ఇటీవల, ప్రపంచాన్ని 150 సార్లు నాశనం చేయగల అణ్వాయుధాలు తమ వద్ద ఉన్నాయని అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయి. నిపుణుల అంచనా ప్రకారం, నాగరికతను నాశనం చేయడానికి 100-400 అణు వార్‌హెడ్‌లు చాలు. ఈ నేపథ్యంలో, మినిట్‌మ్యాన్-3 వంటి పరీక్షలు ఒకవైపు అమెరికా సైనిక సన్నద్ధతను చాటుకోవడానికే కాకుండా, ప్రత్యర్థి దేశాలకు ఒక హెచ్చరికగా కూడా ఉపయోగపడతాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967